Regd. No. H. 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 19-11-71

అన్ని సైజుల పాలిథిలిన్ సంచులు, ట్యూబులు, పీట్లు, డైమన్ స్పాట్ క్వాలిటీ ప్లాస్టిక్ కేను, సరసమైన ధరలకు దొరుకును.

తయారుచేయువారు :

V. S. ప్లాస్టిక్స్,

ఫోన్స్ : 335, 788, 1015.

సంతపేట - నెల్లూరు.

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 46

20-11-71 శనివారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

"HOUSE OF CARDS"

(హౌస్ ఆఫ్ కార్డ్స్)

జార్జి పెప్పర్డ్ నటించిన చిత్రం.

కలర్.

జనరల్ ఎన్నికలకు మొదటిగంట మ్రోగింది!

రాష్ట్రంలో పరిస్థితి ఎట్లా వుండబోతుంది?

(మా రాజకీయ పరిశీలకుడు)

1972 సాధారణ ఎన్నికలకు మొదటి గంట మ్రోగింది. ఎలక్షన్ కమిషన్ ఎన్నికలకు తేదులు నిర్ణయించి ప్రకటించడమంటే, ఫస్ట్‌బెల్ కొట్టడమేగదా! ఈసారి ఎలక్షన్ కమిషన్‌కంటే, రాజకీయపార్టీలే వెనుకబడ్డాయి. అధికారంలోవున్న కొత్త కాంగ్రెస్‌కూడా వెనుకబడింది, ఇంకా కమిటీల నిర్మాణమే పూర్తికాలేదు.

మనకు ఎప్పుడూ ఫిబ్రవరిలోనే ఎన్నికలు; ఈసారీ అంతే. ఫిబ్రవరి 15 నుండి 20 తేది వరకు జరుగుతాయి. అన్ని రాష్ట్రాల్లో పోలింగు పూర్తికాదే, కాంగ్రెసు ప్రారంభంకాదు. 22 తేది సాయంత్రానికల్లా ఫలితాల్ని ప్రకటింపబడతాయట. ఆంధ్రప్రదేశ్‌లో పోలింగు రెండురోజులపాటు జరుగుతుంది –17, 20 తేదులలో. ఇవి తాత్కాలికపు వీర్పాట్లు. పోలింగు తేదులలో కొద్దిపాటి సర్దుబాట్లు వుండినా వుండవచ్చు. పాకిస్తాన్ యుద్ధం దృష్ట్యా ఎన్నికలు వాయిదా పడతాయేమోననే అనుమానముందికాని; యుద్ధం అనివార్యంగా కనబడడంలేదు. వుసుములు మెరుపులమధ్యనే ఎన్నికలు జరిగిపోవచ్చు.

దేశవ్యాప్తంగా బలంగలపార్టీ కొత్త కాంగ్రెసు. జనసంఘము, కమ్యూనిస్టు పార్టీలుకూడా వున్నాయి. సంయుక్తసోషలిస్టుపార్టీ దక్షిణాదినలేదు. పి. ఎస్. పి. పేరు మాత్రం మిగిలినట్లుంది. పాత కాంగ్రెస్– పార్లమెంటు మధ్యంతర ఎన్నికలనాటి స్థితిలోకూడాలేదు. అ పా ర్టీకి చెందినవారు ఒకరొకరు గెల్చే గుర్రాన్ని ఎక్కుతున్నారు.కాంగ్రెసన్నా,కాంగ్రెస్‌వాదులన్నా అవకాశవాదానికి మారుపేర్లుగదా! అయినా మైసూరు, గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఈపార్టీ ప్రధాన ప్రతిపక్షంగా పోటీ చేయగలిగిన స్థితిలో వుంటుంది. మద్రాసు, ఉత్తరప్రదేశ్‌లలోకూడా ఈపార్టీ బలంగానే వుందికాని, ఆ రాష్ట్రాల్లో ఎన్నికలులేవు. ఆంధ్రకు సంబంధించినంతవరకు పాత కాంగ్రెస్ 'జీరో' అయింది. అందరూ కొత్త కాంగ్రెస్ కాళ్ళు పట్టుకొని, తంతున్నా కదలకుండా, చేర్చుకోమని ప్రాధేయపడుతున్నారు. కొత్తకాంగ్రెస్‌లో చేరకుండా, చేరడానికి మనస్కరించకుండా మిగిలేవారెవరైనావుంటే, వారు స్వతంత్రులుగా పోటీ చేయవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తకాంగ్రెస్ అడ్‌హక్ కమిటీని కూడా ఇంకా పూర్తికాలేదు. నేడో రేపో ప్రకటన జరగవచ్చు.



శుభాకాంక్షలు

ఈరోజు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 54 వ జన్మదినం

ఆమెకు మా శుభాకాంక్షలు.

దీంట్లోనే గుంజాలాడుకుంటున్నారు. ఇక్కడ ప్రారంభమైన గుంజాలాట, అభ్యర్థుల నిర్ణయం మొదలు అంతవరకు వుండితీరుతుంది. 1967 లో పాత కాంగ్రెస్ లేదు. పేరుకు కాంగ్రెస్ ఒకటిగానే వుణ్ణింది. కాని రెండుగాచీలి వెన్నుపోట్లు పొడుచుకున్నారు; ఒకరి గొంతు ఒకరు పిసుక్కున్నారు. ఈసారీ పాతకాంగ్రెస్ వుండబోదు. కొత్తకాంగ్రెసే రెండై, పరస్పర విద్రోహకాండకు పూనుకోవచ్చు.

సాధారణంగా ముఖ్యమంత్రి బలవంతుడుగా వుంటాడు. అభ్యర్థుల నిర్ణయంలో అయనమాటే చెల్లుబడి అవుతుంది; అయన అభ్యర్థులే గెలుపొందుతుంటారు. 1962

—కొరవ 7 వ పేజీలో

కావలి అవిశ్వాసం

అపహృతుడైన మూడవ కౌన్సిలర్ తప్పించుకొచ్చాడు

(మా కావలి విలేఖరి)

కావలిమున్సిపల్ ఛైర్మెను శ్రీరామమూర్తి మీద అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించటకు నోటీసిచ్చిన 15 మందిలో 4 గురు కౌన్సిలర్లను 2 వేది రాత్రి మద్రాసులో ఛైర్మెను వర్గీయులు అపహరించుకొని పోవడం, 6 వేది అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకేర్పడిన కౌన్సిలుమీటింగు అంధ్ర హైకోర్టురిట్‌ను అనుసరించినిలిచిపోవడం, అపహరింపబడిన నల్గురు కౌన్సిలర్లలో సమాధినారాయణ, మస్తానుబేగు నానాపల్లి పట్టణ సందర్శనంచేసి కావలికి చేరిన విషయం పాఠకులకు తెలిసేవుంది.

13 వేది ఆటీఏ అను మూడవ కౌన్సిలరుకూడ ఛైర్మెను వర్గీయుల అజ్ఞాత వాసమునుండి తప్పించుకొనివచ్చి కావలి పౌరులకు సంభ్రమాశ్చర్యాలు కల్గించాడు. అయన్ను విడాదించగా తాను, కే. పి. వెంకయ్య అనేవారు తాడిపత్రి సమీపంలో తక్కిన కౌన్సిలర్లనుండి వేరు చెయ్యబడి ఒంగోలు మీదుగా కారంచేడువద్దనుండు కుంకాలమ్మ అనేకు గ్రామం చేర్చబడి, నిర్బంధంలో వుంచబడినట్లు చెప్పాడు. ఆటీఏ సమయం కనిపెట్టి వారి కండ్లలో దుమ్ముకొట్టి చేలల్లో వంకల్లోపడి నడిచి కట్టుబట్టలతో చీరాలకువచ్చిచేరాడు. ఛైర్మెను వర్గీయులు కార్డు, తీవులు వేసుకొని చీరాల కావలి పట్టణాలు శోధించారట. కాని

—కొరవ 7 వ పేజీలో

ఇప్పుడు స్టాకు రెడీగావున్నది

ఎంటోరిక్ 25-ఎండ్రిక్ 25% E. C.

ఎంటోమ గెమాక్సిన్ 10%–

(B. H. C. 10%)

వరితెగుళ్ళకు అద్భుతంగా పనిజేస్తుంది!

అధికశక్తికలిగిన ఎంటోమావారి ఎండ్రిక్ 25% వరికివచ్చు

మోమునిప్పి, తెల్లతెగులు, పచ్చపురుగు, ఆకు ముడత

మున్నగు తెగుళ్లను శీఘ్రముగా నివారించుటయేకాక, మందు చల్లిన తర్వాత వర్షమువచ్చినను మందుకొట్టుకొనిపోకుండా మందులోనే సమకూర్చబడిన జిగురుపదార్థము ఆకులపై అంటిపెట్టుకొనివుండి పురుగులను చంపుటకూడ దీని ప్రత్యేకత

గ్రేడ్ మార్కు

ENTOMA

ఇన్‌సెక్టిసైడ్స్ అండ్ అలైడ్ కెమికల్స్

మద్రాసు-45.

25% ఎండ్రిక్ వాడిన రైతులు ఎంతోమంది ఇది బాగవనిజేసినట్లు, తెగుళ్లను అనతికాలంలో అరికట్టినట్లువ్రాస్తూ తమ సంతోషాన్ని తెలిపారు. మీరూ వాడండి!

—: దొరకుటోటు :—

రైతుడిపో - బారకాసు, నెల్లూరు.

ఫోన్: 556.

గోల్డ్ ఫ్లాకో వారి అభినందనలతో పత్రికా ప్రకటన

40 కోట్ల పనామా సిగరెట్లు



రష్యాకు ఎగుమతి

రష్యావారితో గోల్డ్ ఫ్లాకో కంపెనీవారు 40 కోట్ల పనామా సిగరెట్లు ఎగుమతిచేయుటకు కుదుర్చుకొన్న ఒక బ్రహ్మాండమైన ఒడంబడిక ఇటీవలే పూర్తిఅయినది. పరిమాణం విషయంలోనైతేనేమి, ధనరూపేణా అయితేనేమి ఒకేబ్రాండుగల కంపెనీకి చాలాపెద్దదైన ఎగుమతి ఒడంబడిక యిది. ఈ ఒడంబడిక ఏడు మాసములలో మార్చి నుండి సెప్టెంబరు 71 లోపల పూర్తిచేయబడినది. ఇండియా సిగరెట్ పరిశ్రమ చరిత్రలోనే యిది ఒక గొప్ప విషయమని ఆ కంపెనీ ప్రతినిధి ఒకరు అన్నారు.

పనామా గోల్డ్ ఫ్లాకో కంపెనీవారి ఆధిపత్యంలో, నిర్వహణ, యాజమాన్యం మొత్తం అంతా దేశీయమైనది కావడం ప్రత్యేకించి శ్లాఘనీయం. ఎగుమతుల విషయంలో తాము సాధించిన ప్రగతికి కంపెనీ గర్వపడుతున్నది. ఇండియాలోని అన్ని బ్రాండ్‌లలో ఎక్కువ అమ్మకాలు కలిగినవాటిలో పనామా చాల పెద్దది. ఈ పరిస్థితులలో పేరు ప్రఖ్యాతిగాంచిన పనామా సిగరెట్లు యితర దేశాలకు ఎగుమతి కావడంవల్ల మన దేశమునకు ఖ్యాతిని, విలువయిన విదేశీమారకమును సంపాదించగలుగుతున్నది.

నెల్లూరు మునిసిపల్

టెండరు నోటీసు

నెల్లూరు మునిసిపల్ పబ్లిక్ హెల్తులారీ A. P. N. 432 కి అవసరమైన క్రొత్త పార్టులువేసి, కావలసిన రిపేర్లు అన్ని చేసి లారీకి క్రొత్తబాడికట్టి నాయిన కండిషన్‌లోనికి తెచ్చుటకుగాను సీలువేయబడిన టెండర్లు 6-12-71 తేది సాయంత్రము 4 గంటలకు కమిషనరుగారిచే స్వీకరించబడును. గర్హితపారములో వచ్చినటెండర్లు అదేరోజు సాయంత్రము 4-30 గంటలకు హాజరులోనున్న టెండరార్లు సమక్షములో తెరువబడును. టెండరు పెట్టదలచువారు రూ. 200 లు ధరావతు చెల్లించి రసీదును టెండరుతో జతపర్చవలయును. 6-12-71 గాని అంతకుముందుగాని రూ. 2 చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును. ఆఫీసు పనిచేయుకాలములో లారీని తనిఖీ చేయుటకు అనుమతింపబడును.

షరా: లారీకి 1 సం॥ గ్యారంటీ ఇవ్వవలెను. 1 సం॥ లోపువచ్చు రిపేర్లన్నియు ఉచితంగా సామానులతోసహా చేయవలెను. మునిసిపాలిటీవారు పీమాత్రం చెల్లించరు.

— కె. వి. సుబ్రహ్మణ్యం,
కమిషనరు.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

Sc. 673 of 67 E. P. 431 of 70

అరవపల్లి బ్రహ్మానందం —డి. హో.
కొమిరిశెట్టి పుణ్యోత్తం —జె. డి.

ఈ దిగువ షెడ్యూలుదాఖలా జె. డి. తాలూకు స్థిరాస్తిని ప్రైకోర్టువారిమెమట 22-11-71 తేది పగలు 10 గంటలనుండి వేలంచేయబడును. కావలసినవారు వచ్చి పాటలుపాడుకొనవచ్చును.

— షెడ్యూలు —

గుంటూరు తాలూకా, దినపలకలూరు గ్రామంలోని జె. డి. తాలూకు వేలంకావలసిన అస్తి దివరం: డి॥ నె 72/2 రు య 2-29 ట్టు బింజుమరె ్య 1-79 ట్టు నరియైన 7284-34 చ. మీ. [తూ] పగడాల వెంకటస్వామ్య [ద] కొమిరిశెట్టి సత్యనారాయణ [వ] డొంక [ఉ] కొమిశెట్టి పోలయ్య 28-10-68 తేది రూ. 300 కు మేడా వెంకటసుబ్బయ్య పేర నెల 1-కి నూటికి 0-50 పై వడ్డితో యిచ్చేలాగున వ్రాసిన అస్వాధీనపుతనఖాకులోఁది వాది కిమ్మతు రూ. 400 లు.

అసల భూమి వాదికిమ్మతు రూ. 2000
అసలుభూమి అమీనాకిమ్మతు రూ. 2500
వేలం వాయిదా 22-11 71.

—పాటిబండ వెంకటప్పయ్య,
డి. హో. అడ్వకేటు.



జనవార్త

శ్రీ విరోధికృతు మార్గశిర శుద్ధ పాడ్యమి శుక్రవారం 19-11-1971

సిగ్గుమాలిన పని

ఇంత పెద్ద దేశాన్ని అంత పెద్ద మెజారిటీతో పరిపాలిస్తున్న పార్టీ కార్యదర్శులు కొడీ మూకను నెంటపెట్టుకొనిపోయి, అఖిల భారతకాంగ్రెస్ భవనాన్ని బౌర్జన్యంగా ఆక్రమించుకొని, పాతకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్ అలివంటి దేశభక్తుల పట్ల, త్యాగులపట్ల నీచంగా ప్రవర్తించడాన్ని విన్నప్పుడు, ఇంత బాధ్యతగల వారు, ఇంత వున్నత స్థితిలో వున్నవారు ఇంత సిగ్గుమాలినతనంగా వ్యవహరిస్తారా అనిపించింది! అప్పుడు బలం లేక పోయిందికాని, విశృంఖలమైన అధికారం లేకపోయిందికాని, విలులేక పోయింది కాని, లేకుంటే పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో కాడెద్దుల గుర్తును దబాయించి తమ సొత్తు చేసుకొని వుండేవారని పిస్తుంది! కాంగ్రెస్ భవనపు దురాక్రమణవార్త తర్వాత, కొత్త కాంగ్రెస్ దుందుడుకుతనాన్నిగూర్చి విజ్ఞులైనవారు నిర్హేతుకంగా భయపడలేదనిపిస్తుంది!

ఎన్నికగుర్తుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు కొత్తకాంగ్రెస్‌కు అనుకూలంగా వచ్చింది. దానిబలంకూడా అందులో వ్యక్తమైంది. అటునంటప్పుడు భవనము, తదితర ఆస్తిపాస్తులకు సంబంధించి కోర్టుకు పోతే, అదికూడా వారికి అనుకూలం కావచ్చునని, ఎన్నికగుర్తు తీర్పునుబట్టి ఊహించవచ్చు. చట్టబద్ధంగావున్న ఆ అవకాశాన్నివదలి, చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని బౌర్జన్యంగా వ్యవహరించవలసిన దుర్బుద్ధి వీరికెందుకు వుట్టిందో దురూహ్యం. ఎన్నికగుర్తు తీర్పులో సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది- ఈతీర్పు ఎన్నికగుర్తువరకే పరిమితమని, తక్కిన విషయాలు వేరుగా న్యాయరీత్యా పరిష్కరించుకోవాలని ఖచ్చితంగా చెప్పింది. అతిర్పు తర్వాతనే వీరు ఈ అకృత్యానికి పాల్పడ్డారంటే, చట్టం మీదనేకాదు, కోర్టుల మీదకూడా వీరికి విశ్వాసంలేదనేది మరొకసారి రుజువైంది. కోర్టులు, వ్యాజ్యాలద్వారా భవనం తదితర ఆస్తులు తమ స్వాధీనమయ్యే వరకు ఓర్చుకోలేకుంటే; ఇంకో మంచిభవనాన్ని, రాజ ప్రాసాదంవంటి భవనాన్ని కొనుక్కొనివుండవచ్చు, లేక నిర్మించుకొని వుండవచ్చు. పాతకాంగ్రెస్‌వలె కొత్త కాంగ్రెస్ దరిద్రం కొట్టుకుఁటూలేదు; అధికారం వుంది, అవకాశాలున్నాయి. వీరు ఈ మార్గాన్ని అనుసరించివుంటే ఎంతో హుందాగా వుండేది; ఎంతో పెద్దమనిషితనంగా వుండేది; ఎంతో గౌరవప్రదంగా వుండేది; ఎంతో ప్రజారంజకంగా వుండేది. యోగ్యమైన ఈ మార్గాన్ని అనుసరిస్తే తమ బలప్రదర్శనానికి అవకాశమిండదనుకున్నారో ఏమో, ఈ దుష్టత్వాన్నే ఎన్నుకున్నారు!

భవనాన్ని ఆక్రమించుకోవడంకంటే; ఆ ఆక్రమణకు వారు చెప్తున్నసాకు చూస్తే, ఎంతో ఉద్ధారంగావుంది. పి.ఐ.సి సి. ఆఫీసులో పనిచేస్తున్న 52 మంది వుద్యోగులోనట, 48 మంది వచ్చి భవనాన్ని ఆక్రమించుకోవలసిందిగా అభ్యర్థించారట. ఆ అభ్యర్థనాన్ని చేతపట్టుకొని, తాము పోయి ఆక్రమించుకున్నారట! ఎంత పిల్లతనంగా, అల్లరిపిల్లరితనంగా వుందో చూడండి ఈ సంజాయిషీ! వీ ఇంట్లో నైనా వుండేవగవాళ్ళు ఎవరినైనా వచ్చి ఆ యింటిని ఆక్రమించుకోమంటే ఆక్రమించుకోవడం చెల్లుతుందా? అది న్యాయమవుతుందా? కమ్యూనిస్టుల భూ ఆక్రమణ వుద్యమానికి, కొత్తకాంగ్రెస్ వారి ఈ భవన దురాక్రమణకు శేషా విముంది? తాము తలచుకుంటే తిరువేంద్రంలోని కమ్యూనిస్టు కార్యాలయ భవనాన్ని బలవంతంగా ఆక్రమించుకో గలిగినబలం తమకున్నదని, కాని తామా పని చేయదలచడంలేదని హర్కిస్టను నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ కొత్త కాంగ్రెస్‌వారికి బుద్ధిచెప్పవలసి వచ్చిందంటే, వీరుచేసినపని ఎంత అయోగ్యమైందో, అప్రతిష్ఠాకరమైందో బోధపడుతుంది. చట్టాన్ని కాపాడవలసిన తాము ఈనాడు ఈపనిచేసి, రేపు ఇంకొకరిని వీరు అక్షేపించగలరా? అక్షేపిస్తే దాని విలువెంత?

ఎ. ఐ. సి. సి. భవన దురాక్రమణలో మనసు దివుక్కుమనిపించింది- పాత కాంగ్రెస్ నాయకులపట్ల వారవలంబించిన అసహ్య ప్రవర్తన. శ్రీ సాదిక్‌అలిని ఎత్తుకొనిపోయి బయట పారేశారు; అయన్ను చూడడానికి అయన భార్య వస్తే ఆమెను నిరోధించారు. మిత్రా, గురుపాదస్వామి, త్యాగి, శ్రీమతి సుచేత కృపలాని వంటి నాయకులను కొట్టారు, క్రింద తోశారు. శ్రీ కామరాజ్ చెప్పినట్లు వారి అంతరాత్మలనే గాయపరచారు. కొత్త కాంగ్రెస్‌వాళ్లు ఆ నాయకులను అవమానించామనుకున్నారు కాగా, వాళ్లు అవమానించింది ప్రజలను. ప్రతి ఒక్కరూ ఈ సంఘటనకు ఎంతో బాధపడ్డారు. పార్టీరహితంగా ఖండించారు. ఈ దురాక్రమణను కొత్త కాంగ్రెస్‌వాళ్లు తప్ప, తక్కిన అందరూ గర్హించారు. కొత్త కాంగ్రెస్ వారూ బాధపడ్డారు కాగా; వారు నోటికి తాళం విగించుకోక తప్పదుగదా!

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రపంచ పర్యటన జరిపి విజయవంతంగా తిరిగి వచ్చింది. ఆమె పర్యటన ఫలితాలపట్ల అందరూసంతోషిస్తుండినారు.అమెరిల్లిలో అడుగుపెట్టినరోజే, ఈ దుస్సంఘటన జరగడంవల్ల, ఆమె సంపాదించుకున్న సద్భావనమంతా పిల్లెత్తుకొని పోయింది. ఈ చెడ్డ పనిని ఆమె బహిరంగంగా నిరసించక పోవడంవల్ల, ఆమెకూ ఎరుక వున్నదనే అనుమానం కలగడంజరుగుతుంది, ఆమెపట్ల మధ్యంతర ఎన్నికల ముందున్న వ్యతిరేకతపోయి, క్రమంగా పెరుగుతున్న గౌరవాభిమానాలు ఒక్కసారి పటాపంచలయ్యాయి. ఈ సంఘటనను ఆమె గర్హించివుంటే, ఆమెకు పార్లమెంటులోనేకాదు, ప్రజాహృదయాలలోకూడా- ఆమెపట్ల వ్యతిరేకులుగా వుంటున్నవారి హృదయాలలోకూడా - విశ్వాసపూర్వకమైన స్థానం వీర్పడివుండేది. ఆ మహదావకాశాన్ని ఆమె జారవిడుచుకుంది.

ప్రస్తుతం దేశం యుద్ధముఖంలోవుంది. కాంక్షీకుల భారంతో నతమతమై పోతున్నది. యాభైకోట్లమంది ప్రజలు చేయిచేయి కలిపి, ఒక్కటిగా నడది వ్యక్తుత్వంవెనుక నిలువకుంటే ఈ సంక్లిష్టపరిస్థితినుంది దేశం బయటపడలేదు. ప్రజలందరూ ప్రభుత్వానికి అండగా నిలవాలంటే, వ్యక్తుత్వంపట్ల ప్రతి ఒక్కరికీ అచంచిత విశ్వాసం వుండాలి. మొన్నటి ఢిల్లీ సంఘటన ఈవిశ్వాసాన్ని సడలింప చేసేసింది. అత్యవసర పరిస్థితి వేరుతో

జనవాణి

కంట్రోలు అమలు జరపాలె

విజయవాడ బియ్యం వర్తకులు మేలు రకం బియ్యం కిలో 95 పైసలకు, కొత్త బియ్యం 85 పైసలకు అమ్ముటకు నమ్మతించడం మన నెల్లూరు రైసుమిల్లు యజమానులు, దిల్లరవర్తకులు నేర్చుకొని, అను సరించవలసిన ధర్మం. వండినా వండకున్నా, కృత్రిమమైన కరువు నేర్పరచడం, ఎక్కువ ధరల కోసం అర్రులుదాచడం, బియ్యం కల్తీలు విపరీతంగా చేయడం, నామమాత్రపు చెక్‌పోస్టులను దాటింది దొంగ రవాణా చేయడం మొదలైన అకార్యాలు, అక్రమాలు పలుకుల దిబ్బలో కూర్చొని షడ్రసోపేత భోజనం అరగింది నట్టుంది. వ్యాజ్యంకూడా యిట్టి దొంగరవాణాలను నిలిపి, ఉన్నతోద్యోగులకు పట్టివ్వడం అవసరం. చట్టాలను చేయటంతో మాత్రమే తృప్తిపడి, వాటిని అమలు జరుపడానికి అట్టాయిస్తుండే పరిపాలకులున్నంత వరకు, ఈ అరాచకాన్ని అణచివేయడానికి ప్రజలే పూనుకోవాలె. అదివారి చట్ట సమ్మతమైన హక్కు.

దౌర్జన్యాలు, ఆర్భగింపులు న్యాయం కావు. కాని ప్రభుత్వోద్యోగులు మంద కొడిగా కాలం గడుపుకొంటుంటే ప్రజలు తిండిలేక మాడవల్సిందేనా? ఈ కెల్లవీనుగుపుడ్ కార్పొరేషన్ దుకాణాల ఖర్చులను ప్రజలమీద రుద్దకుంటే, కొన్నాళ్ళపాటు వ్యక్తుత్వమే భరించవలదా? పూర్తికంట్రోళ్ళను యుద్ధ కాలంలో వలెనే తక్షణం అమలు జరిపి, సర్వత్ర-కళ్ళాం మొదలు దిల్లర దుకాణం వరకు ధరలను నిర్ణయించి, నేరస్థులను దారుణంగా శిక్షించాలె. కాకులను చంపి గ్రద్దలకు వేసే పద్ధతులను వ్యక్తుత్వం మానుకోవాలె.

నెల్లూరు —వెన్నెలకంటి రాఘవయ్య.

ప్రభుత్వోద్యోగుల కేనా యీ బాధలు?

వీరరుశర్మ మరణించి కొద్ది రోజుల ముందే నేనాయన్ను కలుసుకొన్నాను. వ్యక్తుత్వం తనకు చేసిన అన్యాయం, తక్షణంగా తన బాధలు, వీతాల కోసం హైదరాబాదులో చేసిన విఫల వ్యయత్నాలు - అన్నీ వివరించారు. వివరి సారిగా యింకో ప్రయత్నం చేయబూనుకొని, ఫలితం కళ్ళారా చూడకనే వెళ్ళి పోయారు.

శర్మలాగానే యింకొక లేటీవీరరుకూడా గత 10 నెలలుగా వీతం లేకుండా ఉమన్ ట్రైనింగ్ స్కూల్లో పనిచేస్తున్నారు. తెలంగాణానుండి బదలీ చేయబడిన వీరర్ల అగచాట్లు నివారించడానికి వ్యక్తుత్వం వెంటనే చర్య తీసుకోవాలి.

తెలంగాణానుండి బదిలీ అయి నెల్లూరు జిల్లాకు వచ్చిన జి. వ. వీరర్లకు జీ. వ. వారు క్రమంగా వీతాలు యిస్తున్నారట. వ్యక్తుత్వోద్యోగు లైనందుకా ఈ బాధలు?

నెల్లూరు —బి. జి. క్రిస్టోస్టం.

▲

వ్యాజ్యాలను క్రమశిక్షణతో మెలగవలసిందని, త్యాగాలు చేయవలసిందని, దేశభక్తిని ప్రదర్శించవలసిందని ప్రబోధించే నైతిక హక్కును వీరు కోల్పోయారు. శ్రీ వాజ్‌పాయ్ వెలిబుచ్చినట్లు యాత్యాచారాలతో పోరాడవలసినవారు, సాదిక్ అలిమీద పోరునలపడం దురదృష్టకరం. వీమైనా ఈ అత్యవసర పరిస్థితిలో దేశంలో వీర్పడిన సమైక్య వాతావరణాన్ని ఈ సంఘటన కలుషితంచేసింది.

మాటకచేరి— మంచి జాలిగీతం

'మాటకచేరి' చాల బాగుంది. ఎంత బాగుంది-అంటే, అది మాటకచేరి అనేటంత బాగుంది. కదిలిన ప్రతి వొక్కరూ రచయితను శ్లాఘిస్తూ 'ఓహో' అని తలూపడమేకాదు, "వీ వీ: యింత చేవదిన్న, సిగ్గుమాలిన, శవప్రాయమైన సమాజంలోనా మనం జీవిస్తున్నది!" అనుకొని తల వంచుకొనేటంత బాగుంది.

"అరటికి అహంకారం నిర్మూలనకి వొక శేఖ"– శేఖా అవి? కాదు; కరుణరసాన్ని కడవలతో ముంచిపోసిన కవితాఖండిక. మనిషిలో దాగివున్న అసుర ప్రవృత్తిని Red - handed గా పట్టుకొని చూపించే కరదీపిక. సమాజంలోని దుర్లక్షణాలను చూచి, ఆ అకార్యాన్ని మరడాన్ని తలపోసి, ఎంతో ఆవేదనతో, ఆవేశంతో రాసినట్లు స్పష్టమవుతుంది. మంచిశైలి, పదునైన పదజాలం, చక్కని కావ్యత రచనకు పుష్టినిచ్చాయి.

వ్యక్తుత్వపు అసమర్థతను, అలజ్యాన్ని, క్రౌర్యాన్ని నవమాసాలు మోసి, శర్మ ప్రసవించిన ఈ లోకపు 'కుళ్ళుకూన'ను అశోకచక్రం తగడగా, మువ్వన్నెజెండా డోలగా, జాతీయ గీతం జోలగా పెంచిపోషిస్తామనడం ఎంత తీవ్రమైన భావం. పాఠకుల గుండెలకు సూటిగా ఈటెలా తాకుతుంది. రచన యావత్తూ శుద్ధ వచనంలోనే సాగినా, కవిత్వానికి గరిష్ఠాలం- ఉద్విగ్నమైన భావసంపదేకదా! అందుకే దీన్ని వెచ్చగకన్నీళ్ళను కాల్వలకు వల్లించే ఒక మంచి జాలిగీతం అంటాను.

బాలిరెడ్డిపాళెం– పా.వెం. కృష్ణయ్య

ప్రభుత్వం గమనిస్తుందా?

గతవారం జిల్లాకైతు సంపాదకీయం 'హెచ్చరిక' సమయోచితంగా, చక్కగా వుంది. నేను చాలా రోజులనుండి అనుకొంటున్నాను– ఇటువంటి పరిస్థితులు సంభవిస్తాయని; మీరన్నట్లు మితిమీరిన ఆశలు రేకెత్తించినవారికి, వర్గద్వేషాలు రెచ్చగొట్టినవారికి ఇదొక హెచ్చరికే! కాని ప్రభుత్వం ఈ హెచ్చరికను గమనించి వ్యవహరిస్తుందా అనేదే నా అనుమానం.

వీరరు శర్మ మరణాన్నిగూర్చి ఆవేదనతో, ఆవేశంతో గోపిచేసిన 'మాటకచేరి' జరిగిన తర్వాత నాలో తెలియని ఉద్వేగం వచ్చింది. వివరి పేరాలో వ్రాసిన మాటలు మిత్రులుకూడా, సమాజాన్ని నిద్రలేపడానికి వద్దేళించి వ్రాసిన గోపికి అభినందనలు తెలియజేస్తున్నారు.

వాల్టేరు —ఎం. వెంకయ్యనాయుడు

పౌరహక్కులలో దురాక్రమణ!

నెల్లూరు పౌరహక్కుల సభలో మెదడుకు మేతదొరికేటంతాలు కొన్నివున్నాయి. పౌరులకు చిక్కులేగాని, హక్కులెక్కడున్నాయి అనేవాదం నిర్వివాదమైనది. అదే అనాదిసభ తొరణి అయితే ఎవరికీ ఆర్యంతరంవుండదు. నేను వగ్గరైయికవిని- అని చెప్పుకొన్న శ్రీశ్రీగారు "ఉగరా ఉగరా ఉరికొయ్యను అందుకొఁఉగరా" అనే మకుటంగంగేయాన్ని ఉద్వేగంతో గానం చేసినవ్యక్తు, తను నమ్మిన విలువలకోసం-లేదా సిద్ధాంతాలకోసం పాఁడా

—కొరవ 12 వ పేజీలో

మావో విశిష్టత ఏమిటి?

రష్యా భారత దేశాన్ని బలపరిస్తే, చైనాను పాకిస్థాన్ సాయానికి తరమడమేనా?

చైనా వల్కిన రెండే వాక్యాలు ముఖ్యమైనవి. వాటి ప్రభావం, సారాంశం ఈ పంక్తులందే లోవుగా తెలియవచ్చును. ఒక వాక్యం: "మిత్రమైన పాక్ సీమపై విదేశ దండయాత్ర జరిగితే, మేము తప్పక వచ్చి సాయపడుతాం". ఇంకొకవాక్యం: "తూర్పు బెంగాల్ సమస్యపాక్ సీమకు అంతరంగిక మైనది. దానిని అ విధంగానే పరిష్కరించుకోవలెను."

మొదటివాక్యమే యాహ్యాఖాన్ కోరింది. దానికై భుట్టోను తన స్వంత వ్యతిరిక్తంగా పంపవలసి వచ్చింది. ఇందువల్ల పాక్ సీమ పొందిన లాభం ఏమంటా రా? రష్యా మనతో స్పెషల్ ఒప్పందం చేసుకున్న ప్పుడు మనం పొందిన లాభాన్నే ఈనాడు పాక్ వ్యక్తులు పొందినారు. సరికి సరి పడ్డన సరిపోయింది.

ఇక రెండవ వాక్యం సంగతి. పాక్ అంతరంగిక సమస్యలో గల రెండు పక్షాలలో దేనికైవు తన మొగ్గు అనే విషయం చైనా వ్యక్తపరచలేదు. అది దూహగానానికి విడిది పెట్టబడినది.

బాంగ్లాదేశ్ విమోచనోద్యమం, ఆధునిక యుగంలో వచ్చిన అటువంటి ఉద్యమంతో దేనితో పోల్చినా, అది సాటిలేనిది. అటువంటి వుద్యమాన్ని కాదని చైనా పాపు కునే దేమున్నది. తన కిష్టవరూపం నాశనమై పోయిన తర్వాత చైనా బ్రతకలేదు. మావో చైనా జీవనమే ప్ర పం చం లో విప్లవం, విమోచన సమరం. అట్టి అపూర్వ మైన విమోచన సమరం సాగే మహావిప్లవ క్షేత్రంలో మావో తత్వానికి కావే లేక పోతే, ఇక దాని విలువ ఏమున్నది?

మావో విశిష్టత ఏ మి టి? రష్యా భారతదేశాన్ని బలపరిస్తే తనసీమను పాక్ సాయానికి తరమడమేనా?



ఇదేనా మీ యిజం, మావో!

న్యాయానికి అమెరికా, రష్యా, చైనాలు మూడూ బాంగ్లాదేశ్ వుద్యమాన్ని మనతో పాటు బలపరచవలసినవి. రష్యా బాల అలస్యంగా మేల్కొన్నది; అందుకు చైనా-అమెరికా భేటీ వృత్తాంతం ముఖ్య కారణం. అ విధంగా అ రాత్యాలకు మనం కృతజ్ఞులం! అమెరికా ఇప్పటికీ అధికార పూర్వకంగా బాంగ్లాదేశ్ వుద్యమాన్ని హర్షించ లేదుగాని, మనలో స్నేహం కోసం పాక్ సీమకింక ఆయుధాలు పంపనన్నది. చైనా బాంగ్లాసితి దూహగానంలో పడింది.

చైనా బాంగ్లాదేశ్ ఉద్యమానికి విరుద్ధంగా వర్తించదని లోకం విశ్వసించింది. అ విశ్వాసం వమ్ముగాకపోతే, చైనా అంతర్యంలో యాహ్యాసాహెబుకు చెప్పి వంపి వుంటుంది. 'నీవు దిగిపోయి, మరొకరి చేత ముజీబును విడుదల చేయింది, సమస్యను పరిష్కరించుకో.'

అమెరికా అమాట ఇదివరకే దాటిన పాక్ ప్రభువులకు చెప్పివుంటుంది.

అటువంటి పరిష్కారం జరిగితే రష్యా కాదనదు. మనం మైదానంలోకి దుముకు దామంటే అడ్డురాదు. దుమికిన తర్వాత దాని సాయం వస్తుంది. కాని అంతవర దాకా రాకుండా తూర్పు బెంగాల్ ప్రజలు అభీష్టానుసారం పరిష్కారం జరిగితే సంతోషిస్తుంది.

మనం కూడా పరిష్కారానికి అనుకూలమేగాని అది పరిపూర్ణంగా బాంగ్లాదేశ్ ప్రజల స్వాతంత్ర్యాన్ని కాపాడవలెను.

యుద్ధంవల్ల గెల్వడం కాదనుకుంటే, యాహ్యా బేరానికిస్తాడు. బేరం అని అతడు

—కొరవ 8 వ పేజీలో



ఇది విన్నారా?

విజయవాడ సోషలిస్టు ఘోరం సభలు

● విజయవాడ సోషలిస్టు ఘోరం సభలో నక్సలైటు పాక్షాయక్ మరణదండన రద్దుకావాలనికొందరు, వద్దనికొందరు పెద్ద రభస చేసారు. దేనికైనా రభస కావలసిందేనా?

● ఆ సభలోనే ఒక కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆస్తికంటే ఎక్కువ వుండకూడదన్నారు. అవసరంగావున్నది ప్రభుత్వవశం కావాలన్నారు. భూములు వ్యాపార వాణిజ్యాలు, బ్యాంకు ఖాతాలు, భవనాలు, నగదు, బంగారం అన్ని కలిసి రెండు లక్షలకంటె మించరాదు. ఇందులో అమ్మశక్య మేమిలేదుగదా! అస్తిసీలింగ్ ఈ విధంగావుంటే సంపన్నులేగాక మధ్యతరగతి వాళ్ళంతా ఎదురు దిరగుకారు, ఈరకం సోషలిజానికి! తమంతతామే ఘోరంసభ్యులు తమఆస్తులను, రెండులక్షలు మించిన వాటిని ప్రభుక్యానికి వశపరచమని కూడా ఉద్బోధించారు. శెభాష్! ఈ వరస బాగావుంది. అజరుకు మూర్తి రాజుగారి మంత్రం పాపించే! అయన వేళాకోళానికి సోషలిస్టులైనవారు తమ ఆస్తులియ్యవలెనన్నారని అన్నారు.అది నిజమైకూర్చున్నదే! కాని సీలింగ్ రెండు లక్షలుగాక పదిలక్షలు పెడితే బాగా వుంటుంది. అందుకు లోబడిఉన్నవారు కూడా వచ్చి అవసరం నిమిత్తం పరిహారం లేకుండా కొంత ఆస్తి యిస్తే యివ్వవచ్చును. ఇంకొక షరతు కూడా వున్నది. ఇప్పుడు మనలను పాలించే ప్రభువులలో మాడ్చురావలెను. ఇంకా దాలా రాడికల్ తత్వంగలవారు రాకపోతే, సోషలిస్టుఘోరం నైతికవిజ్ఞప్తి జనాన్ని అందుకోలేదు. హృదయాన్ని హత్తుకొనవలెగదా! ఏ మైనప్పటికి సీలింగ్ పైన వుండే అస్తిగి ఘోరం సమ్మిలిద్దివేయాలనేదే ప్రశంసనీయం. ఈ ప్రస్తావనకై వారికి మా తోహద్దు! వినోబాభావేకు పోపంపల్లిలోవునర్జన్మ వచ్చిందన్నారు. విజయవాడలో మూడవ జన్మ!

● నెలకు 1500రూ పాయలకు మించి కుటుంబానికి ఆదాయం వుండరాదనే ఘోరం ప్రతిపాదనకూడా ఆచరణ సాధ్యం కాదు. అది5000 రూపాయలు కావలెను. ఈ సూచన కే. శే. రామమనోహరలోహియాను ప్రతికించింది.

● వ్యక్తిగాక కుటుంబం లెక్కలోకి తీసుకొని భూములు సీలింగ్ ఆంధ్రలో అమలు జరుపవలెనికూడా ఘోరం అన్నది. నగరాలలో ఆస్తిసీలింగును అర్డినెన్సు ద్వారా ఆంధ్రలో కాసించ

—కొరవ 8 వ పేజీలో

మన భాషాసమస్య

దేశభాషలలోన తెలుగు లెస్స. ఇదే విధంగా అన్ని భాషావారీప్రాంతాలు తమ భాష గొప్పనని భావించారు. ఇది జాతి యైక్యమ ప్ర భా వం. భారతమాతతో పాటుగా ఆంధ్రమాత,కన్నడమాత మొదలైన భాషావారీ మాతృ మందిరాలు వర్ధిల్లినవి. స్వరాజ్యోద్యమానికి సంబంధించిన సూక్తాలలో భారతమాతృస్తవంతో పాటు ఆంధ్రమాత శ్రీసమేత అనువమ ప్రభుత చరిత మంగళం అనే పాటను పాడేవారు. భారత స్వరాజ్యం ఆంధ్రరాష్ట్రం రెండూ ఒకేసారి వస్తవని అనుకొన్నారు.

వారం వారఫలం

మన స్వరాజ్యం ప్రజారాజ్యం గనక మాతృభాషలో అధ్యయనం, పరిపాలన జరగుతుందనే, దేశభాషగా హిందీ నేర్చి, భారతీయ సమగ్ర స్వరూపాన్ని కాపాడుదామని అనుకొన్నాం.

మనం రాజ్యాన్ని వశపరచుకునివుంటే విభజన వుండేదికాదు. అందువలన బాధలు చాలవరకు తగ్గి, మన పరిపాలన, అధ్యయనం వగైరా భాషా సమస్యలను తేల్చుకునేవారము. అధికారం, ముక్కలైన దేశంలో ఒక భాగానికి అప్పగింతలు కావడంతో, ఘోరమైన పరిణామాలను మనం అనుభవించవలసివచ్చింది. ఇప్పటిప్పుడే కాస్త తెరపన జరుగుతున్నాము. ఇకనైనా, పూర్వం అనుకున్నట్లుగా చేసుకుందాం అని కొందరు భావుకులలో, ప్రభుత్వ సారథులలో కలిగింది.


కాని దేశం మారిపోయింది. అదర్శం మచ్చుకైనా కన్పించదు. ప్రతిదీ స్వవయో జనాన్ని బట్టి సాగిపోతున్నది. ఇప్పుడు ఎవరికీ దేనిమీదా ప్రేమలేదు. ప్రత్యేకంగా అభిమానంలేదు. ఇటువంటి వాతావరణంలో ఎటువంటి మార్పుతెచ్చినా, ఇది 'నాకేం ప్రయోజనం' అని ప్రశ్నించుకుని, సరియైన సమాధానం లోపలినుంచివస్తే, ఆ మార్పును జనం హర్షిస్తారు.

అటువంటప్పుడు, మళ్ళీ ఒక విధమైన దేశభక్తి, సంఘసేవ అనే అదర్శాలు వచ్చేవరకు ముఖ్యమైన ఉత్పత్తి – కొలువు – పంపిణీలపై ధ్యానం లగ్నంచేసి, సంపద బాగా పెరిగి– పనులు చేతనిండా అందరికీ దొరికి- న్యాయమైన పంపిణీద్వారా సౌఖ్యం అందరికీ చెందేవరకూ మిగిలిన మార్పులను వ్యవేశపెట్టకుండా వుంచే మంచిదని కొందరు హితైషులు సూచించారు. కాని, ఆ మార్గం మన ప్రభువులకు రుచించలేదు. అది రుచించివుంటే, అధ్యయన మాధ్యంలో ఇంత హడావిడిగా మార్పువచ్చేదిగాదు.

అర్థికంగా ప్లానింగ్ జరుగుతున్నట్లే భాషావారీ ప్లానింగ్ జరిపోవలెనని మన ప్రభువులు నిర్ణయించారు. ఢిల్లీ పాదుషాలే గదా మన ప్రభువులు! ఎన్నిరాజ్యాలు మారినా ఈ విధానం మారదు. రాజ్యాంగంలో ఎన్నిమార్పులు వచ్చినా ఈ ఢిల్లీ పాదుషాగిరీ దాంకాలంవరకు చెక్కు చెదరదు. వారి సంకల్పానుసారం హిందీని ప్రవేశపెడితే, తమిళనాడులో రాజకీయంగా సమాధియగుబాటుచేసి, పెద్ద గందరగోళం జరిగి కొన్ని ప్రాణాలను అది బలిగొన్నది. కొందరు అత్మాహుతికి సిద్ధమైనారు.

—కొరవ 8 వ పేజీలో

దిట్టమైన కట్టడాలు: గ్రామ ప్రాంతం-I



రైతు లోకం

నిమ్మచెట్ల పెంపకం

శ్రీ కె. ముక్తేశ్వరరావు
బి. ఎస్‌సి. (అగ్రి)

నిమ్మతోటస్థల ఎన్నిక, చెట్టు చేమ, తొలగించుట, నారుమొక్కలు ఎన్నిక, నీటి వసరులు, ఎరువులు వాడకము, మేలు రకపు వ్యవసాయపద్ధతులు, మరియూ సస్యరక్షణ, ఇవి అన్ని నిమ్మతోటలు విజయవంతముగా పెంచుటలో యున్న ముఖ్యాంశములు. పైవాటిలో శ్రద్ధచూపి పేర్కొని పద్ధతులను అవలంబించినచో నిమ్మతోటలు లాభసాటి పంట అగును.

పెక్కుతోటలు చూచిన అనుభవమును బట్టి, రైతు సకాలములో సరియైన పద్ధతులు అవలంబించని పోవుటయే, నిమ్మచెట్లు పెరిగి అకస్మాతుగా చనిపోవుట మరియూ క్రమేపి క్షీణించిపోవుటకు కారణభూతములగు చున్నవి. ఈ విధముగా సంభవించుటకు పెక్కు సమస్యలు, ఏకముగాగానీ, లేక వుమ్మడిగాకాని వుండవచ్చును. వానిలో ముఖ్యమైనవి ఈక్రిందనుదహరింపబడినవి.

1. నిమ్మతోటలకు సరియైన స్థలము ఎన్నిక చేయకపోవుట.

2. మొక్కల ఎన్నిక సరిలేకపోవుట, మరియూ సరియైన పద్ధతిలో నాటక పోవుట.

3. సరియైన సాగుపద్ధతులు అవలంబించక పోవుట.

4. సరిపడ ఎరువులు వాడకుండుట.

5. సస్యరక్షణ సకాలంలో అవలంబించక పోవుట. నిమ్మతోటలు పెంచే రైతులకు పై విషయములలో సరియైన పరిజ్ఞానము యున్నపుడే తోటలను చక్కగా పెంచ గలరు.

భూమి ఎన్నిక

నిమ్మతోటలు దీర్ఘ కాలము జీవించ వలయునన్న సరియైన స్థలఎన్నిక, వాతావరణము చాలా ముఖ్యములు. వల్లపు భూములు, చిత్తడినేలలు, బంకభూములు, మరియూ లోతుతక్కువకలిగి అడుగుబండ, చట్టుయున్నభూములు, చవుడుభూములు, తోటలకు పనికిరావు. నీరు జారిపోవు (well drained), లోతుమట్టిగల (deep soils) ఒండ్రైన గరపభూములు, ఎర్ర చెక్కనేలలు, సూక్ష్మముగా ఆమ్లగుణము కలిగిన భూములు (పి. హెచ్. విలువ 6 నుండి 6.5) దీర్ఘ కాలిక నిమ్మతోటలు పెంచుటకు అనువైనభూములు. ఎన్నిక చేయుముందు ఆయాభూముల యొక్క మట్టి నమూనాలు, మరియూ నీటియొక్క రసాయనిక విలువలను తెలుసుకోవలెను. మట్టిమచ్చులు 6 అ. ల నుండి 10 అ. ల లోతువరకూ తీయించి పరిశీలించుటమేలు.

మొక్కల ఎన్నిక

విత్తుకొద్ది పంట అన్నట్లు తోటయొక్క భవిష్యత్తు దానిలోనాటే మొక్కలు ఎన్నిక పైకూడా ఆధారపడియుండును. మొక్కలు ఎన్నిక చేయునప్పుడు వాటి పూర్వాపరాలు తెలుసుకోవడము ఎంతైన అవసరము. (progeny) మంచికాపు నిచ్చు, ఆరోగ్యముగానున్న తెగుళ్ళులేని చెట్లనుండి సేకరించిన విత్తనములతో పెంచిననారును ఎన్నిక చేయవలెను. వ్యవసాయ డిపార్టుమెంటువారి ఫారములలో గానీ, బాగా అభివృద్ధిచెందిన తోటలలోగానీ పెంచిననారును ఎన్నిక చేయవచ్చును. దృఢమైన, ఆరోగ్యమైన నారుమొక్కలను మంచి భూమిలో నాటినయెడల అధికకాపు నిచ్చుటలో సందేహములేదు.

మొక్కలు నాటుట - సాగుపద్ధతులు

చెట్టుచేమ, మోడు వగైరా తొలగించి, భూమిని చదునుచేసి 4, 5 సార్లు దుక్కి

— తరువాత 10 వ పేజీలో

వరి తెగుళ్లను
మా నాగలిమార్కు
బి. హెచ్. సి. 10%
ఎండ్రిన్ 20%, 25%
మలాథియాన్ 50%
అద్భుతంగా నివారిస్తవి
పైమందులన్నీ భారతీయ ప్రామాణికసంస్థ (ISI) ప్రమాణాలకు తగినట్లు, శాస్త్రీయంగా తయారుచేయబడి, తెగుళ్ల నివారణకు అద్భుతంగా పనిచేస్తున్నట్లు రాష్ట్రమంతటా రుజువైంది.
— ఉత్పత్తిదారులు —
ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రాడక్ట్స్
(ప్ర) లిమిటెడ్ - నెల్లూరు
ఫోన్. 67 PP

మన పరిశోధనలు, మన డాక్టరేట్లు

రిసర్చికి మన యూనివర్సిటీలో గతిలేకపోవడం అన్యాయం!

పురుషోత్తం రీసర్చిపైనా, అతని డాక్టరేట్ థిసిస్‌పైనా నేను మొన్న వారంలో వ్రాసిన వ్యాసాన్ని వ్రాతప్రతిలో వుండగా వొక మిత్రుడు చదివి ఇట్లా అన్నారు: "ఏందయ్యా మరీ విచిత్రంగావుంది, ఏదో కొన్‌కిస్కా వెంకటగిరి సంస్థానంపై అ సాహిత్యంపై వొకాయనెవరో రీసర్చిచేసి 300 పేజీలు థీసిస్ గ్రంథం వుత్పత్తిచేస్తే, దానిపై మనఘనత వహించిన యూనివర్సిటీవారు పిహెచ్.డి. డిగ్రీ అంటగడ్తే, అదేదో వొక పెద్ద విషయమైనట్లు నీవు డబ్బావాయిస్తూ వ్యాసం రాయడం ఎంత హాస్యాస్పదంగావుంది?" అన్నాడు.

అప్పుడు నేనన్నాను- "ఏం వెంకటగిరి అంత చిన్నవిషయమనుకొన్నావా? ఈ దేశంలో ఏ వొక్క విషయాన్నయినా, అదెంత చిన్నవిషయమైనాసరే, తీసుకుని రీసర్చి చేయతగ్గంత 'స్కోప్' లేదంటావా అసలే?" అన్నాను.

"లేకపోతే ఫ్రైకెన్‌బర్గ్ అనే విదేశీ యువకుడు గుంటూరుకొచ్చి ఆ ప్రాంతాలంతా తిరిగి ప్రపంచ లైబ్రరీలు గాలించి- 'గుంటూరుజిల్లా: 1768 – 1848 మధ్య కాలంనాటి పరిపాలనా వ్యవహారాలు'- అనే అతి చిన్న విషయంపై పరిశోధన చేసినందుకు సాక్షాత్తు లండన్ యూనివర్సిటీవాళ్లు ఆయనకు ఐదేళ్ళక్రితం పిహెచ్. డి. డిగ్రీ ఇవ్వలేదా? మన తెలుగు వీరేశలింగంపై పరిశోధనచేసి, 80-90 ఏళ్ళనాటి రాజమండ్రి మునిసిపల్ రికార్డులన్నీ పెళ్ళగించి, ఆంధ్రదేశం లైబ్రరీలు, ఇంగ్లండు, అమెరికన్ క్రిస్టియన్ మిషనరీ లైబ్రరీ-ఆర్కివ్సులూ గాలించి, మన తెలుగు మహాపురుషునిపై మనకు కొత్త విషయాలు తెలియజెప్తూ థీసిస్ వ్రాసినందుకు అమెరికా విస్‌కాన్సిన్ విశ్వవిద్యాలయంవారు గత సంవత్సరమే లెనర్డ్‌కు డాక్టరేట్ పట్టా ఇవ్వలేదా? తెలుగు నాటకరంగంపై 80 పేజీల థీసిస్ వ్యాసంవ్రాసినందుకు ప్రెంచి మెల్‌బోర్న్ యూనివర్సిటీ మన స్వర్గీయ పి. వి. వరికి పిహెచ్. డి. ఇవ్వలేదా?

"ఇవన్నీ ఏమంత పెద్ద విషయాలు? పిహెచ్. డి. చేయతగ్గంత పెద్ద విషయాలా ఇవన్నీ? అయినా అంత పెద్ద యూనివర్సిటీలు అంత చిన్న విషయాలపై డాక్టరేట్లను తయారు చేయడమేమిటి? అందుకే ఎంతచిన్న విషయమైనా శ్రమపడేవాడుంటే 'అకడమిక్ ఇన్‌స్టిట్యూట్'లో పనిచేస్తే ఎన్నో కొత్త విషయాలు, గొప్ప విషయాలు చెప్పవచ్చు. కానీ ఆ దృష్టి మనకు లేకుండా పోతున్నది. విదేశాల వారైనా మన విషయాలపట్ల శ్రద్ధ కనపరుస్తున్నారు, అందుకు మనం సిగ్గుపడాలి! మన విషయాలపట్ల మన ప్రొఫెసర్లకు శ్రద్ధలేకుండా పోతున్న ఈదశలో ఒక పురుషోత్తం మన ఒక విషయాన్ని ఎన్నుకుని పరిశోధించి, విజయుడుకావడం నేను నిజంగా వొక ముఖ్య విషయంగా భావిస్తున్నాను"- అన్నాను.

అలనాడు గిరీశం ఏమన్నాడు? 'శ్రియేషన్' అనే వక్కమాటపైన్నే వక్కగంట లెక్చరివ్వవచ్చును- అన్నాడు. అంతేనా, పూనాదక్కన్ కాలేజీలో నేను చదువుతున్నప్పుడు 'ది ఇంపెన్ కాజెస్ ఫర్ ది డీజనరేషన్ ఆఫ్ ఇండియా' విషయమై మూడుగంటలు వికవికని లెక్చరిస్తే శ్రోతలసర్గంతా దంగైపోయ్యారు-అన్నాడు. అంతేనా, కన్యాశుల్కం ఒక్క విషయం మీదే ఒకనాడు నాలుగ్గంటలు లెక్చరిచ్చాను- అన్నాడు. అతని దొక్కశుద్ధి అట్లాంటిది మరి. వీటినంతా వొట్టి గిరీశం బుకాయింపులక్రింద కొట్టిపారేస్తున్నాంగానీ, ఏ విషయాన్ని గూర్చయినా నిగ్గుదేల్చి చెప్పవలసింది, చెప్పుకోవలసిందీ ఎప్పుడూ చాలా వుంటుందనే విషయాన్ని మనం పట్టించుకోవడంలేదు. Application of academics అనేదివుంటే ఏ విషయంపైనైనా మనం రీసర్చి చేయాల్సింది చాలా వుంటుందనేది మనం గుర్తించడంలేదు.

ఉదాహరణకు నేను ఇటీవల మన వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ దీనదయాళ్ గారి దగ్గర్నుండి ఒక పుస్తకం తెచ్చాను. మూడేళ్ళక్రితం ఢిల్లీలో జాగ్రఫీ అంతర్జాతీయ సదస్సు జరిగినప్పుడు "డెన్మార్కు సెలెక్టెడ్ పేపర్స్" అనే పేర కోపెన్‌హాగెన్ జాగ్రఫీ వేత్తలు తయారుచేసిన వ్యాససంపుటి అది. అందులో స్టీన్‌ఫోక్ (Steen folke) అనే జాగ్రఫీ విద్యార్థి (అడామో లేక మొగాయనో తెలియదుగాని) తన ఎం. ఎస్‌సి డిగ్రీ కోసంగా మన దక్షిణ భారతంలోని "నీలగిరి, కూర్గ్ జిల్లాల కాఫీ టీ తోటల పరిశ్రమ–కొన్ని జాగ్రఫీ విషయాలు" గూర్చి మూడు విభాగాలక్రింద దాదాపు 70 పేజీల్లో ఎన్ని విషయాలు ఎంత సాధికారంగా చర్చించారు తన థీసిస్‌లో! ఈ కాఫీ - టీ తోటల పెంపకం పుట్టుక చరిత్ర, దీనివల్ల అక్కడి ఆర్థిక వ్యవస్థ పొందిన పరిణామాలు, ఇందుకు కావల్సివచ్చిన కార్మికులు ఏయే ప్రాంతాలనుండి వలసవచ్చారు, ఆ వలస వచ్చినందువల్ల అక్కడి ప్రజాజీవితంలో కలిగిన మార్పులు, అందులో ఎంతమంది తెలుగు వారున్నారు – అనే దానితో సహా అనేకానేకమైన జాగ్రఫీ విషయాలపై ఎంత కూలంకషంగా చర్చించి, ఎంత విషయ పూర్ణంగా వ్రాసారు!

ఎక్కడ కోపెన్‌హాగెన్, ఎక్కడ కూర్గు జిల్లా. అంతదూరంనుంచివచ్చి ఎందుకీ విషయసేకరణ చేయవలసి వచ్చింది? తను క్లాసులో చదువుకున్న జాగ్రఫీ సిద్ధాంతాలను ఆచరణ పూర్వకంగా ఈ ప్రాంత జీవితానికి అన్వయించి చర్చించి ఆ సత్యాన్వేషణచేసినతీరు నన్ను ముగ్ధుణ్ణి చేసింది. ఈ అధ్యయనం ఆ విద్యార్థికి ఎంత పుత్తేజాన్ని ఇచ్చి వుంటుంది? అది జాగ్రఫీకానీ, గ్రీగ్రఫీకానీ, కెమిస్ట్రీకానీ, చరిత్రకానీ, ఎకనమిక్స్‌కానీ కేవలం దిక్కుమాలిన క్లాసు రూము అధ్యయనానికే పరిమితంగాకుండా, బాహ్య ప్రపంచంతో మన నిత్య సామాజిక జీవితంతో అసూఠాస్త్రాలకున్న సజీవ సంబంధాన్ని మనంఎందుకు ఈ విధంగాఅధ్యయనం చేయడంలేదో అర్థంకావడంలేదు. Application of academics అంటే ఇదేగదా, ఇట్లాంటిదేగదా.

ఈ సందర్భంలో వొక విషయం జ్ఞాపకం వస్తున్నది- ఆరేళ్లక్రితం, వి. ఆర్. కాలేజి చరిత్ర గూర్చి వ్రాద్దామనుకుని, చరిత్రశాఖలో పనిచేస్తున్న వొక ఆచార్యవర్యుని దగ్గర కెళ్లి- అయ్యా, ఈ కాలేజీకి పిఠాపడి నూరేళ్లు పూర్తి కావస్తున్నదిగదా (ఈ సంవత్సరంతో 101 వ ఏడు వచ్చిందనుకోండి) దీని చరిత్రగూర్చి మీలోటి వారు వొక చిన్నవ్యాసం వ్రాసిస్తే బాగుంటుంది, నెలరోజులు టైము తీసుకోండి-అని అర్థిస్తే, "అ, ఇదంతా ఎవరికిపనికివు తుందండీ, అయినా అంత వ్రాయదగ్గంత చరిత్ర ఏముందని దీ!" అని పెదవి విరిచాడు. ఎక్కడో తన కళ్ళ ఎదుటలేని మొహంజొదారో-హరప్పా, పల్లవులు, రాజ్యాలు, అమెరికన్ హిస్టరీ, యూరప్ హిస్టరీలని పాతచింతకాయ పచ్చడి ముక్కలతో అరిగిపోయిన గ్రామఫోన్ ప్లేట్‌లాగా దింకపలుకులువల్లిస్తుంటాయుగానీ తన కళ్ళ ముందు సజీవంగా నిల్చివున్న వొకసంస్థ చరిత్రను సేకరించే సిద్ధాంతాలు అతని దగ్గర కరువయ్యాయి! ఎందుకతని చరిత్ర విజ్ఞానం గంగలో కలవనా? ఆ తర్వాత నేను ఎట్లనో కిందమీదపడి ఎక్కడెక్కడో లోడి ఈ కాలేజి చరిత్రను పైకితీసి, చాలా అసమగ్రరూపంలోనే అనుకోండి, వొక వ్యాసం వ్రాసి అతని దగ్గరకు తీసుకెళ్తే, అది చదివి పైగా ఇట్లన్నాడు– అబ్బా ఇదంతా ఎక్కడ గ్యాదర్ చేశారండీ, దీని వెనుక ఇంత రసవంతమైన చరిత్రవుందని నామటుకు నాకు తెలియదే, అసాధ్యుల్లా వున్నారే- అన్నాడు!

క్లాసులో చదువుచెప్పే చరిత్ర పాఠాలు వేరు, ఆ పాఠాలను నిత్యసామాజిక జీవితంలోకి అన్వయించుకునే అధ్యయనవిధానం వేరు. అందుకనే మనంనేడుకాలేజీల్లోచదువు కునే చరిత్రేకాదు, ఏ సబ్జక్టయినాసరే, మన నిత్య జీవితానికి ఏ కోశానా సంబంధంలేని వొక Abstract Subject గా పరిమితం చేసేస్తున్నాం.

ఇట్లనే ఏ సబ్జక్టునైనా తీసుకోవచ్చు. ఒక ఎకనమిక్స్ లెక్చరరు, అతను క్లాసులో ఉపరికార్డులాగా చెప్పే textual ఎకనామిక్స్ పాఠాలుతప్ప, తనదగ్గర్లో కంటికి కనపడుతున్న నెల్లూరు రెండు స్టార్బోర్డు ఫ్యాక్టరీల ఎకనమిక్స్ సమస్యల అధ్యయనంపై దృష్టిచూపలేడు- నెల్లూరు ఎనామిల్స్ పరిశ్రమగూర్చిన ఎకనమిక్స్ సమస్యలు తెల్సుకోడు, నెల్లూరు తమలపాకుపరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు బొత్తిగా అర్థంకావు. కుక్కగొడుగుల్లా నెల్లూర్లో పుట్టుకొచ్చిన దేవతా స్టెయిన్‌లెస్ స్టీల్ ఫ్యాక్టరీల ఎకనమిక్ సమస్యలు పట్టించుకోడు. కనీసం వీటిపై దృష్టి మరల్చి అప్పుడప్పుడూ పరిశీలిద్దామనీ పరిశ్రమిద్దామనీ వుత్సాహమూ దృష్టీ కూడా వుండవు.

అందుకనే మనం చదువుకునే చదువులకూ పాఠాలకూ నిత్యజీవితంలో తారసిల్లే దృశ్యాలకూ పొంతన లేకుండా చదివిన చదువులకు application లేకుండా మన విద్యాపరిశ్రమ సాగిపోతున్నది. అందుకే మన చదువులు నిష్ప్రయోజనమనిపించు కొంటున్నాయి. మన యూనివర్సిటీల్లో సాగుతున్న చదువులు, పరిశోధనలు మన సామాజిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఏరీతిగానూ తోడ్పడకుండా దోహదకారిగాకుండా పోతున్నాయి. ఇది చాలా దారుణమైన విషయం.

ఉదాహరణకు బాటనీఆచార్యుడుంటాడు- ఏవేవో దాటనీ పేర్లను, వృక్షాల పేర్లను చిలకపలుకుల్లాabstracగావల్లిస్తాడుకానీ దగ్గర్లోవున్న వుదయగిరికొండల్లో, పెంచలకోన అడవుల్లో దొరికే వృక్షాలు, లతలు, మూలికలు – వీటి వివరం పట్టించుకొందామనే వుత్సాహమూ జిజ్ఞాస అతనిలో కనపడవు. మనం నేర్చుకున్న శాస్త్రజ్ఞానంతో

— తరువాత 10 వ పేజీలో

బం. గో. రె.

జి. ప. ప్రభువులూ, సమితిరాజులూ ఆలోచించాలి!

జి.ప.-సమితులమధ్య అనాథలైపోయిన టీచర్లు!

ఈ 36 మంది ఏమి కావాలి? ఏమిచేయాలి?

ఈ రోజుల్లో వుద్యోగమనేది గాలిలో దీ వం గా తయారైంది. ఎవ్వడొస్తుందో, ఎవ్వడూడుతుందో తెలియని అయోమయా వస్థగావుంది. మరీ టీచర్లది, అందులోను జి. ప. లో, సమితుల్లో పనిచేసే టీచర్ల వు ద్యో గా లు, జీవితాలు అగమ్యగోచరమై పోయాయి. పంచాయితీ రాజ్యం వచ్చిన తర్వాతనే ఈ శోచనీయస్థితి, దిక్కుమా లిన తనము. కేవలం కొద్దిమంది వ్యక్తుల ఇష్టా ఇష్టాలమీద, అభిమాన దురభిమానాలమీద వందలు వేల జీవితాలు ఆధారపడడమనేది ఘోరమైన విషయం. రాజకీయ స్వార్థాల మధ్య, పోటాపోటీల మధ్య పిల్లు నలిగిపో వలసి రావడమనేది దారుణమైన విషయం. అసలు విషయానికి పోయేముందు ఒక్క మాట: పంచాయితీరాజ్య వ్య వ స్థ ను ండి స్కూళ్లు, టీచర్లు బయటపడండే వా రి కి, వారికి గౌరవమూ లేదు; పిల్లలకు చదువూ లేదు. ఈ సత్యాన్ని ఎంత త్వరగా గుర్తింది చర్యలు తీసుకోగలిగితే అంతమేలు.

రెండ్నెల్లు జీతం రాక, అర్ధాకలితో మనోవేదనతో తుష్కించి ఒకప్రభుత్వ స్కూలులోని టీచరు ఆసుపత్రి పాలైతే; జి. ప. లో ఇరవై పిల్లపాటు చాకిరీ చేసి, ఎముకలరిగిన ముప్పయిఆరు మంది టీచర్లు ఈనాడు రోడ్డ వెంబడి నికార్లా తిరగవలసిన దుర్గతి పట్టింది. ఈ అబందరలకు, అన్యాయాలకు పరిష్కారమేమిటో; ఈ వ్యవస్థలో అసలు పరిష్కారమంటూ వుందో లేదో అనే అందోళన కలుగుతుంది.

మా విలేఖరి

గతవారం కోట సమితి ప్రెసిడెంటు శ్రీ నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి-తమ సమితి నెత్తిన 15మంది టీచర్లను వేశాడని, జి.ప. ఛైర్మెన్‌మీద విరుచుకపడ్డాడు. ఇదంతా రాజకీయ స్వార్థంతో అయన చేస్తున్న ట్టు ఆ రో పిం చా డు. ఆ రాజకీయాలు, అ విమర్శలతో మనకు సంబంధం లేదుకాని, కోట శినయ్య లేవనెత్తిన సమస్య మాత్రం తీవ్రమైనది. రాజకీయాలతో నిమిత్తం లేకుండా, సానుభూతి హృదయంతో జి.ప. సమితుల పరస్పర అవగాహన, సమాలోచన, చర్చలతో పరిష్కరించ తగింది

పాత జిల్లాబోర్డులో సెకండరీ గ్రేడు ట్రెయినింగు చదువుకున్న కొందరు, సెకండరీ పోస్టులు లేనందువల్ల, హయ్యర్ పోస్టులలో నియమింపబడి పనిచేస్తున్నారు. తర్వాత- సెకండరీగ్రేడు టీచర్లను కొత్తగా నియమిస్తుంటే, హయ్యర్‌గ్రేడ్ కాలువలో వున్న ఈ పాత సెకండరీగ్రేడ్లు జి.ప. కు మొరపెట్టుకోగా, దయతలచి 1965-70 మధ్యలో వీరిని హైస్కూళ్ళలో నియమించడంజరిగింది. అప్పటినుండి వీరుహైస్కూళ్ళలోనే పనిచేస్తున్నారు, ఇప్పుడు సెక్షన్లు లేవని, పిల్లలు లేరనే కారణంగా వీరందరిని, అంటే 36 మందిని, స మి తు ల కు సరండర్ చేస్తూ జి. ప. వృత్తరువు చేసింది. ఈ టీచర్లు ఈ వృత్తరువు పట్టుకొని అయా సమితులకుపోయి అ రాజులను ఆశ్రయిస్తే, ఇక్కడ ఖాళీలులేవు పొమ్మని తిరుగుటపా. ఇటు జి. ప. తీసేసి, అటు సమితులు నిరాకరించిన కారణంగా, ఈ 36 మంది అనాథలై దిక్కుమొఖాలేసుకొని, సంచులు చేత

—కొరవ 11 వ పేజీలో

పురావస్తుశాఖ పరిశోధించాలి!

జిన్నవాడ భూగర్భ రాతిసమాధి

ఎవరో సాధువు సజీవంగా సమాధైన చిహ్నాలు

'రణరంగంకాని దోటు భూస్థలమంతా వెదకిన దొరకదు' అనైతే శ్రీశ్రీ అన్నాడు కాని, మాకేమని పిస్తుందంటే-సన్యాసులు, సమాధుల్లోదోటు యీ దేశమంతా వెదకిన దొరకదు – అని. పరిశోధకులకు ఓపికే వుండే, యెన్ని సమాధులు, యెందరి సన్యాసుల గాథలను వివరిస్తాయో! అట్టాంటి వొక సన్యాసి సమాధి 11 లేది జిన్నవాడలో బయల్పడింది.

జిన్నవాడ ఒకనాడు సన్యాసుల కు, శక్త ఐనకోటికి ప్రసిద్ధి చెందిందట. ఎందరో

మా విలేఖరి

స్వాములు అక్కడ తిష్టవేసి, పామరులకు వేదాంత తత్వబోధనలు చేసేవారట. తవస్సులు చేసేవారట. బహుశ ఆప్రశాంత వాతావరణం, నదీతీరం స్వాములను యెక్కువ ఆకర్షించేవేమో!

అసలు సంగతేమిటంటే – జిన్నవాడ యిటి మొదట్లో కొందరు వడ్డెవాళ్లు రాళ్ళ త్రవ్వి తీస్తుంటే, 11 లేది కూటా ఆకారంలోవున్న వొక రాతి సమాధి బయల్పడింది. పారతో కొద్దిపాటి మట్టి తియగానే వొకరాయి తగిలింది. ఏదో మామూలు రాయేనని, దాన్నిలాగింది లోతుకు త్రవ్వబోయేవ్యక్తికి లోపల సొరంగంలాగా కనిపించింది. అ రా యి దానికి కప్పుగా వుండింది. ఆ సొరంగంచూడి వాళ్లు భయపడి వూళ్ళోకి పరుగులెత్తారు. వూరంతా గగ్గోలయింది; ఆసం చేశారు; రకరకాల వూహాగానాలు చేశారు. ఆ ప్రాంతంలో పూర్వమొక తోపు వుండేదనీ, ఆతోపులో సిద్ధులు వుండేవారని, వారిలో యెవరో అక్కడ సమాధి అయి వుండవచ్చునని కొందరన్నారు. ఇంకొందరు సమాధి గిమాధి కాంతాకై, ఇది యెక్కడనుండో సొరంగమార్గం అని దడ కా యిం చా రు. మొత్తానికి పెద్ద సంచలనం కలిగింది.

ఆ సమాధిలోకి మనిషిని దింపారు. అరడుగులలోతుంది. లోపల వెడల్పునాలుగడుగులవుంది. కూటా ఆకారంగా పైకి వచ్చేప్పటికి సన్ననిద్వారమేవుంది. ఆ ద్వారంగుండా మనిషి బయారుగా దిగివెళ్ళవచ్చు. లోపల కాళ్ళు కాస్త ముడుచుకొని పడుకొనేందుకు వసతివుంది. మగ్గురు, నల్గురు కూచొని చక్కగా కబుర్లాడుకోవచ్చు; దిలుముకూడా పీల్చవచ్చు. (ఆ రోజుల్లో సన్యాసును ఒకదోట చేర్చేది దిలుముపార్టీలేగదా!)అడుగునమాత్రం ఒక అరడుగులోతున మట్టిపూడివుంది. సమాధిలోపల మట్టితోచేసిన మందిసిటి తొట్టె, ముంత, పుర్రె, ఎముకలు, దిలుంగొట్టం, వుండేంటి మట్టిపిడత, అట్టాంటివి తుప్పుపట్టిన యినుప కా డ దొరికాయి. వాటినిబట్టిచూస్తే అది యెవరో ప్రసిద్ధుడైన సన్యాసి యీ సమాధిలోలిన భూగృహాన్ని రాతిలో చెక్కించుకొని అక్కడే జీవసమాధై వుండవచ్చుననిపిస్తూంది.

ఇంకొక మాట కూడా అనుకోవచ్చు. పురాతన కాలంలో చేశాలను భూస్థాపితం చేయడం వుండేదని వింటుంటాము. అ చేశాల నాన్సెన్సును కొట్టిపారేసినా, మట్టితో చేసిన కుండలు భూస్థాపితం చేయబడడం, అనేకతావుల్లో అంట్టాటివి దొరకడం-జరిగిందిగదా! ఈ సమాధి కూడా

—కొరవ 11 వ పేజీలో

మాట కచేరి

** గోపి **

- పౌర హక్కుల సభలో శ్రీశ్రీ స్వవచో వ్యాఘాతాలు–
- జనాన్ని మూపేసిన కాకా జనార్దనరావు వుద్రేక వచనాలు–
- ఫాల్కే అవార్డు పొందిన పతాభి కన్నడ చిత్రం "సంస్కార్"

"నక్సల్‌బెట్టు మేమే నిజమైన మార్క్సిస్టులమని చెప్పకొంటున్నారు. వాళ్ళది Infantile adventurism మాత్రమే. సాయుధ విప్లవం రావటానికి అనువైన పరిస్థితులు ఈ దేశంలో ఇంకా పీర్వుడ లేవు. Out of sheer disgust and frustration నక్సల్‌బెట్టు సాయుధ విప్లవానికి దిగారు. ఎన్నో విశ్లేషించాల్సిన జీవితాలు వేస్టు అయిపోతున్నాయన్న బాధ కలుగుతుంది నాకు".

—1969లో 'సృజన' యింటర్‌వ్యూలో శ్రీశ్రీ చెలికిన చలుకలిది. నక్సల్‌బెట్టును బాలా మాటుగా విమర్శించాడు; వాళ్ళ జీవితాలు వృధాఅయిపోతున్నాయే అని సానుభూతి చూపాడు; వాళ్లు నిజమైన మార్క్సిస్టులు కానేకాదు పొమ్మన్నాడు.

అది రెండేళ్ళక్రితం. మొన్న వారం నెల్లూరులో కో అపరేటివ్ బ్యాంకు అవరణంలో కుది – యిరమ కమ్యూనిస్టుల యాజమాన్యాన జరిగిన 'పౌరహక్కుల మహాసభ'లో, సా జా త్రా అ శ్రీశ్రీ యే నక్సల్‌బెట్టు వకాల్తాతీసికొని గంటసేపు గుక్క తిప్పకోకుండావాదించేశాడు. అన్యవదోవ్యాఘాతాలను తిలకించండి–

నిజమైన మార్క్సిస్టులు యీ భూప్రపంచం మీద యెవరయ్యా అంటే, వారు నక్సల్‌బెడ్డేనట! వాళ్ళను విమర్శించే వారందరూ అభివృద్ధి నిరోధకులని ముద్రవేశాడు. నక్సల్‌బెట్టు సాయుధ విప్లవమే యీదేశానికి మోక్షమార్గమని, అమాంతాన్నే యీ వ్యవస్థ సమూలంగా మారిపోగలదని, ముఖ్యంగా ఆ విప్లవం పల్లెటూళ్ళలో ప్రజ్వరిల్లి, పట్టణాలకు పరివ్యాప్తం కావాలని శ్రీశ్రీ ఉద్ఘాటించాడు. ఎంతోకాలం పీఠికలను, కాడితులను దోపిడిచేసి, సమాజంలో పెద్ద పీట వేసికొని కూర్చొనివున్న బూర్జువాలను చంపి, నక్సల్‌బెట్టు సంఘానికి న్యాయం చేకూర్చుతున్నారని, అన్యాయానికి వ్యతిరేకత్వం, కోర్టులు విధించలేనిశిక్ష నక్సల్‌బెట్టు విధిస్తున్నారని, అది హింసాప్రవృత్తి కాదు, హింసకు ప్రతిహింస మాత్రమేనని శ్రీశ్రీ సమర్థించాడు. ఇవేమాటలుకాకున్నా, మొత్తంమీద భావంయిదే!

"మాండాలను కొలుస్తారు,
మల్లమ్మను తలుస్తారు,
రూస్సీ ఓ మ్మాయికి
బావుధార విడుస్తారు,

—కొరవ 11 వ పేజీలో

ఇందిరమ్మ సోషలిజం- దమయంతీ స్వయంవరం!


"ఇంద్రాది దేవతలు నలుని రూపంధరించి, దమయంతి స్వయంవరంలో తిష్టవేసికొనేవ్యక్తికి, దమయంతి విక్ష మొ వం వేసింది; అసలు నలుడెవ్వరా అని తత్తర పడింది.

"అట్లానే యిప్పుడు అందరితో పాటు ఇందిరమ్మకూడా సోషలిజం వేషం వేసికొని కూచున్నది. ఇందులో అసలు సోషలిజం యేదా, నకిలీవేషం యేదా అని సామాన్యుడు తికమక పడ్తున్నాడు!"

-నెల్లూరునగరలో కాకాజనార్దనరావు

లూకాస్ బ్యాటరీసే వాడండి

దినమైతవంశ



చాలాకాలంమన్నికగలది

STOCKISTS:—

PHONE: 78.

SAINATHAN & CO., NELLORE.

నెల్లూరు వచ్చిపోతూ

విమర్శకుడు

గోపాలరెడ్డిగారికి గండం తప్పింది!

గవర్నరు డాక్టరు గోపాలరెడ్డిగారు ఉత్తరప్రదేశ్‌లోని అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా, జీపు వది అడుగుల గోతిలో పడిపోయిందట. గోపాలరెడ్డిగారి చేతి మణికట్టు విరిగిందనీ; ఆయన సతీమణి శ్రీమతి ఈశ్వరీకాంతమ్మ, కుమార్తె అనూరాధలకు స్వల్పగాయాలని తెలుస్తున్నది. ముగ్గురూ నైనిటాల్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. స్వల్పగాయాలని, ఆందోళనలేదని, బాగున్నామని బుల్లికి వచ్చిన వెలిగాం తెల్పుతూంది.

గోపాలరెడ్డిగారి కుటుంబానికి గండం గడచినందుకు సంతోషపడుతున్నాము. వారు త్వరగా స్వస్థత పొందాలని దేవుని ప్రార్థిస్తున్నాము.

అడ్‌హక్ సభ్యత్వం

మంత్రిత్వం సంగతి అందరూ మరచిపోయారు; అభ్యర్థులలోకూడా అకారణంగా మాసిపోయివుంటుంది. ఇప్పుడు ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హక్ సభ్యత్వాలకు ప్రయత్నం జరుగుతున్నట్లుంది.

సంజీవరెడ్డి, కొండయ్య ఇద్దరూ ఢిల్లీ మకాం. ఢిల్లీద్వారకి సభ్యత్వం రావచ్చునని ఒకవార్త. కొండయ్య, వెంకటగిరిరాజాలకు వస్తుందని ఇంకొక మాట. ఈ వివాదం అనవసరం; రేపటికి ఎవరికి వచ్చేది, ఎవరికి రాంది తెలిసిపోతుంది!

జి. సి. కొండయ్యను కొత్తకాంగ్రెస్‌లో చేర్చుకోవాలనే ప్రతిపాదన ఎ. ఐ. సి. సి. నుండివస్తే; రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నరసారెడ్డి దాన్ని వ్యతిరేకిస్తు వ్రాశాడట. పాతకాంగ్రెస్ వాదిగా ఇందిరమ్మకు వ్యతిరేకంగా కొండయ్య చేసిన వుపన్యాసాలు, వ్రాసిన వ్యాసాలను సేకరింది పంపాడట. వచ్చేది సంజీవయ్య కొండయ్య వాడైన వుడు, వ్యతిరేకతలు ఆత్మసంతృప్తికి ఉపయోగపడవనిండేగదా! కొండయ్య రాష్ట్ర పాతకాంగ్రెస్ కార్యదర్శిగా వుండినాడనేది, వ్యధానిమిద జోరుగా పాయ్యాడనేది కాంగ్రెస్ అధ్యక్షుడికి తెలియని విషయాలు కాదుగదా!

ఏమైనా కొండయ్య కొత్తకాంగ్రెస్‌లో చేరుతున్నాడంటే, మామటుకుమాకు అస్యాంగా అనిసికిగా తోస్తుంది. కొండయ్య అంత వ్యక్తిత్వం కలవాడని, ఆత్మవిశ్వాసం కలవాడని, ధైర్యం కలవాడని ఈ మధ్య వ్రాజల్లో గాఢమైన అభిప్రాయం వచ్చింది. అందువల్లనే ఆశ్చర్యంగం. దీనికి కొండయ్యను నిందించడంకంటే; నేటి రాజకీయ వ్యవస్థను,దాన్నిప్రోత్సహిస్తున్న ప్రజల్ను (ప్రజలంటే మీరు, మేముకూడా) దూషించడం భావ్యమేమో ననిపిస్తుంది. కాదంటారా?

నాయుడుగారు

కొత్తగా మంత్రి అయిన తర్వాత చెంచు రామానాయుడుగారు మొదటిసారిగా మొన్న నెల్లూరు వచ్చారు. వసతిమీవున్నట్టు లేదు; పలకరింపురాకగా వున్నట్టుంది. 17 వ తేది మధ్యాహ్నం ఎం. ఎల్. సి. శ్రీ డేగా రామగోపాలరెడ్డి నాయుడుగారి గౌరవార్థం తన బావలకూరు 'సాహాగ్య'లో విందు చేశాడు. ఇది లాంఛనప్రాయమైన విందు కాదు; ప్రేమగౌరవాలతో కూడినది. అందువల్లే అకాలమైనా కమ్మగావచ్చింది!

మళ్ళీ మంత్రి అయిన తర్వాత నాయుడుగారిలో మార్పేమైనా వుందేమో ననిఎంతో ఆశతో కళ్ళు విప్పిచూదాను. పాత నాయుడుగారే!

నగ్జలైట్ల అరెస్టు

తాళ్లపాళెం వగైరా హత్యల్లో, నేరాల్లో ముద్దాయిలుగా పేర్కొనబడి, పరారీలో వుండిన నగ్జలైట్లు పల్లంరెడ్డినారాయణరెడ్డి, సంకా సత్యం, పోలిశెట్టి వెంకటరామయ్యగారలు అరెస్టు గావింపబడ్డారు. వాళ్లవద్ద వీడు నాటుకాంబులుకూడా దొరికాయట.

ఒక సంవత్సరంపాటు వ్యగ్యమై పోయిన పోలిస్ పాలనలో కాస్త కదలిక కనబడతుంది. నగ్జలైట్లను అరెస్టు జేయగలిగారనే కాదు; ఇతర విషయాలలోకూడా చలనంవుంది. అభినందనంతోపిస్తున్నాము.

రెండు హత్యలు

కోవూరు తాలూకా మద్రిపాడులో ఒక కమ్మ యువకుణ్ణి, ఒక గొల్లకుర్రవాడు పట్ట పగలు వీధిలో ఒక్క కత్తిపోటుతో నిలువునా దంపాడట. పాపం! ఆ యువకుడికి నాలుగునూపాల క్రితమే వివాహమైందట.

కావలితాలూకా ముంగమూరులో అన్న తమ్ముణ్ణి కత్తితో పొడిచి చంపాడట.

రెండూ ఉన్మాదపు వైపరీత్యాలుగా వుంటాయంటారు.

"సఫైర్"

నెల్లూరులో షోరూములెక్కువయ్యాయి. అందులో ఏదోఆకర్షణ,మాధుర్యంలేకుండే ఎందుకు ప్రారంభిస్తారు? మఫత్‌లాల్, బాంబేడయింగ్, బొంబాయి వంటివి బాగా వ్యాపారం చేసుకొంటున్నవి.

ఇప్పుడు పాతవస్త్రవ్యాపారులు గుడ్‌లాట్ షాండ్ సన్స్ వారు దిన్నెబజారులో బెస్ట్ షో రూమును నిర్మించి, దానికి'సఫైర్' అని నామకరణంచేసి,విప్పి సేల్స్ మేనేజరు శ్రీ డి. హెచ్. రెడ్డి చేత 15వ తేది ప్రారంభోత్సవము జరిపించారు. విప్పి ఛీఫ్‌సేల్స్‌మెన్ శ్రీ ఎం. పి. బాలకృష్ణ ఐ. సి. మిల్స్ గ్యారంటర్ శ్రీ సులేమాన్ సేట్ గారలు కూడా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

"సఫైర్"కుమంచిభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

మరణాలు

అల్లూరువాసి, చేవగలిగిన వ్యక్తి, బద్దర ధాసు, సత్యాగ్రహాల్లో పాల్గొన్న దేశభక్తుడు, దిన్నెరైతైకూడా పెద్దరెడ్డగుర్తింపును పొందగలిగిన అసాధ్యుడు– శ్రీ మేడా చిన్నారెడ్డి తన 74వ ఏట గత 28వ తేది కాలధర్మం చెందారు.

నెల్లూరు ప్రింటర్స్‌అసోసియేషన్ మేనేజరు శ్రీ ఎన్. రామచంద్ర మొదలియార్ 15తేది గుండెపోటుతో మరణించాడు 72 ఏళ్ళవయస్సు. స్పెషల్ పి సి బి. ఓ శ్రీ వల్లికార్జునం, నెల్లూరు ఆర్. ఐ. శ్రీ జయ గోపాల్ ఈయన కుమారులు.

డాక్టర్ షరీఫ్

సర్వీస్ అబౌ సెల్ఫ్ – వర్క్‌ఈజ్ వర్‌షిప్ అనే కాగితంమీద వుండే నినాదాలకు క్రియలో జీవం పోసేవాళ్ళు ఈ రోజుల్లో వెతికినా దొరకరు. సేవను పరమధర్మంగా ఎంది పనిచేసిన వుద్యోగుల్లో ఒకరు – నెల్లూరు వెటరినరి డాక్టరు షరీఫ్. దిరునవ్వులో, అంతస్తులు పాటించకుండా పనిజేసిన వ్యక్తి శ్రీ షరీఫ్. ఆయనకు జిల్లా పశువైద్య శాఖాధికారిగా ప్రమోషన్ వచ్చింది; కరీంనగర్‌కు బదలీ వచ్చింది;



గూడూరు మున్సిపాలిటీ మొదటి అల్డర్‌మెన్, రోటరీక్లబ్ ప్రెసిడెంటు స్వర్గీయ డాక్టరు సుంకర రామచంద్రరావు చిత్రపటాన్ని, రోటరీ గవర్నరు శ్రీ ఎ. డి. వకేల్–మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఆవిష్కరించారు.

అయన బదులు నెల్లూరు పశువుల ఆస్పత్రి డాక్టరుగా ఇ. వి. కృష్ణారెడ్డి నియమింప బడినారు.

ప్రమోషన్‌పొందిన షెరీఫ్‌కు మా అభినందనలు. ఇటువంటివాళ్లు మన మధ్య అస్పత్రులలోవుంటే ఎంత బాగుంటుంది!

ఇద్దరు బిడ్డల్ను చంపింది-తాను చావలేకపోయింది!

నాయుడుపేట సమీపం తోస్మల వారి ఖండ్రికకు చెందిన దుప్పల గంగమ్మనే ఒక స్త్రీ, ఇట్టే దెబ్బలాడి, తన ఇద్దరు బిడ్డలను చేతలారా చంపుకున్నదట. 15వతేది బిడ్డల్ను స్వర్ణముఖిలో వేసి తాను దూకిందట రెండేళ్ల బిడ్డ కొట్టుకొనిపోగా, తానూ నాలుగేళ్ళ రెండవబిడ్డ సజీవంగా పట్టుకు కొట్టుకొచ్చారట. మళ్ళీ సమీపంగా గల ఒక బావిలో ఆ బిడ్డను వేసి తానూ దూకిందట. బిడ్డేమో చనిపోయింది; తాను బావిలో దింపివుండిన గొట్టాలు పట్టుకొని అరుస్తుంటే,విన్నవారు తీసిబయటవేశారట.

బిడ్డల ప్రాణం కంటే తన ప్రాణమే తీపైంది ఈతల్లికి! నాయుడుపేట పోలీస్ అగంగమ్మను అరెస్టుచేసిజైల్లో పెట్టిందట.

ధరలు తగ్గలేదు

జిల్లానుంచి బియ్యం బయటకు పోకూడదనే నిర్బంధం విధించబడి, అమలు జరుగుతున్నా ధాన్యం, బియ్యం ధరలు పైపైకూడా తగ్గలేదు. ఈ నిర్బంధాలు పెట్టడం బయటనుండి అమలు జరపబడివుంటే, ఈనాడు ఈస్థితికి వుండేదికాదు.

చౌకడిపోలు దాలవని అందోళనగా వుంది. అందులో ఇప్పే బియ్యమూ దాలవని గోలగావుంది. కలెక్టరుగారు ఈ అలజడి గమనించే వుంటారనుకుంటాము!

నెల్లూరు బజారు

మిలగొలకులు	రూ 830-00
దొంగనంబర్లు	700-00

ఇండియా సర్వేయింగ్, మెన్సురేషన్ అప్లయిడ్ మెకానిక్ ట్రైనింగ్ యూనిట్

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రిజర్వేషన్లు ఇండియా సర్వేయింగ్ మెన్సురేషన్, ఎప్లయిడ్ మెకానిక్ ట్రయినింగు 9 మాసములు పొందుటకు S. S. L. C., S. S. C., H. S. C., Intermediate, P. U. C. Seventh Form ప్యాసయిన అభ్యర్థిని, అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. సెలక్షన్‌కమిటీచే సైన్సు, లెక్కలలో హెచ్చుమార్కులు వచ్చిన అభ్యర్థులు ఎన్నుకొనబడుదురు. వివిధమైన సిపార్సులు చేయరాదు. మెరిట్ స్కాలర్‌షిప్‌లుగలవు. ట్రయినింగు ప్యాసయినవారు, అసిస్టెంట్ డిస్ట్రిక్టు ఇంస్పెక్టర్సు, ఎస్టిమేటింగ్ అసిస్టెంట్సు, ఇరిగేషన్ సబ్ అసిస్టెంట్సు, ఎర్త్‌వర్క్ టెక్నీషియన్స్, సర్వేయింగ్, లెవిలింగ్ జూనియర్ అసిస్టెంట్సు లెవలింగ్ సూపర్‌వైజర్స్, మెకానికల్ జూనియర్ టెక్నీషియన్స్, సబ్ మెరీన్ టెక్నీషియన్స్‌గను నెల 1-కి రూ. 210 లు జీతముపై యుద్యోగములు పొందెదరు. అప్లికేషన్, ప్రాస్పెక్టస్ రూ. 1-50 పైసలు ఎం. ఓ చేసి పొందవచ్చును.

1. సూపరింటెండెంట్,
ఇండియన్ సర్వేయింగ్, మెన్సురేషన్,
ఎప్లయిడ్ మెకానిక్ ట్రయినింగ్ యూనిట్,
డోర్ నెం. 28/46 పేట,
కర్నూలు-1.

2. సూపరింటెండెంట్,
ఇండియన్ సర్వేయింగ్, మెన్సురేషన్,
ఎప్లయిడ్ మెకానిక్ ట్రయినింగ్ యూనిట్,
డోర్ నెం. 5/185 (మిద్దెమీద), నెల్లూరుబజారు,
మదనపల్లి.

3. సూపరింటెండెంట్,
ఇండియన్ సర్వేయింగ్, మెన్సురేషన్,
ఎప్లయిడ్ మెకానిక్ ట్రయినింగ్ యూనిట్,
డోర్ నెం. 1-575 రైల్వేస్టేషన్‌రోడ్డు,
కదిరి,
అనంతపూర్‌జిల్లా.

ఎల్లాయపాలెం గ్రామపంచాయతి

టెండరు నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడమేమనగా ఈక్రింది కనుపరచిన పనులు చేయుటకు సీలుచేయబడిన టెండర్లు 29-11-71 తేది ఉదయం 12 గంటలకువరకు పంచాయతి కార్యనిర్వాహక అధికారిచేగాని వారి అనుమతిపొందిన వారిచేగాని స్వీకరింపబడును. అదేరోజు 12-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. మిగిలినవివరములు ఆఫీసు పనిచేయుకాలమునవచ్చి తెలిసికొనవచ్చును.

పనివివరము	ఎస్టిమేటుమొత్తం	ధరావత్తు
1. బయిపరెడ్డి రమణారెడ్డివారివీధిలో మురికికాల్వ నిర్మాణము.	రూ 1050/-	రూ 52-50 లు
2. మిక్కిలింపేటలో కనుపర్తి రామమూర్తి యింటినుండి పంటకాలువ వరకు మురికికాలువ కట్టుట.	రూ 1200/-	రూ 60-00 లు
3. మిక్కిలింపేటలో దేవాలయంవద్ద గల బావినుండి మురికికాలువకట్టుట.	రూ 2270/-	రూ 115-00 లు

మరియు

జిల్లా కలెక్టరు (పంచాయతి శాఖాగము) నెల్లూరువారి Roc, No 3144/71-A2 Dated 4-11-1971 మేరకు ఈ పంచాయితికి సంబంధించిన డొంకలో పేద వీధులకాను వాక్కు వేలము 29-11-71 తేది సాయంకాలము 4 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వేలముపాటలో పాల్గొనదలచినవారు రూ 10-00 లు ధరావత్తు క్రింద చెల్లించవలయును. మిగిలిన వివరములు పనిచేయు దినమున కార్యాలయములో తెలిసికొనవచ్చును.

--పి. రామయ్య,
కార్యనిర్వాహక అధికారి గ్రామపంచాయతి, ఎల్లాయపాలెం.

ఆంధ్రప్రదేశ్

శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి

నిమము త్యాగముం దనము
నిర్మల దీగలవాడు పొట్టి శ్రీ
రాములు అమహాయుడె
రాష్ట్రము దెచ్చినమేటి వారి ని
ష్కామత యాంధ్రనాయకుల
స్వాంతములం బుసికొల్పి సజ్జన
స్తోమము సంతసింపగ వ
సుంధర నేగ జేయుగావుతన్.

సహజము మానవావళికి
స్వార్థపరత్వము, కాని, రాష్ట్రని
ర్వహణకు నిల్చువారు తమ
బాధ్యత గణ్యుని లోక లాభని
ర్దహనము చేయగానగను
దారత ధీరత బూనగావలెన
గహనము కష్టమూల మది
కారము స్వార్థ నిమగ్న జీవికిన్.

(నవంబరు 1 తేది నెల్లూరు రవి సమ్మేళనంలో చదివిన పద్యాలనుండి)

ఒంగోలు

కరువు సంచారమా? ఎలక్షన్ ప్రచారమా?

నెల రోజులక్రితం జరగవలసిన మంత్రి సిద్ధారెడ్డిగారి కరువువర్యటన ఎట్టకేలకు 15 తేది జరిగింది. దాన్ని కరువు పర్యటనడానికి లేదు. ఐ. ప. స. మా వేశం, గుండ్లకమ్మ ఆక్విడెక్టుకు శంకుస్థాపన, ఒకరోజా కార్యక్రమం రద్దు, ఒకటి రెండు విందులు కరువువర్యటన ఎట్లాఅవుతుంది?

గుండ్లకమ్మపై సాగర్‌కాల్వ ఆక్విడెక్టు శంకుస్థాపన వరకు ఎం. ఎల్. ఎ. ల వంటివారికే కొందరికి ఆహ్వానాలు లేకపోవడమటుంది, ప్రయాణసౌకర్యంలేక చాల మంది అగచాట్లుపడ్డారు. తిండికి తిప్పలు ఏర్పడ్డారట. పెద్దకార్లలో ప్రయాణించిన మంత్రులను చుట్టుకున్నారు. పొదిలిసభలో- శ్రీ సానికొమ్ము మాలకొండారెడ్డిగారిని ప్రజలకు పరిచయంచేస్తూ, "మాలకొండారెడ్డిగారికి మీరు, ఏ శ్రేయముతప్ప మరో ధ్యానంలేదు" అని సిద్ధారెడ్డిగారనడం అసందర్భంగా, ఎబ్బెట్టుగా తోచింది. ఇది కరువు సందారంకాదు; ఎలక్షన్ ప్రచారం అనిపించింది. సిద్ధారెడ్డి, నారపరెడ్డి- వారి వర్గీయులు ఈకార్యక్రమంలో ప్రాముఖ్యత వహించారు.

పిలువని పేరంటంగా నాయుడుగారు రావడం వారి అనుయాయులకు బాధ కల్గించింది.

బేస్తవారపేట అవిశ్వాసం

బేస్తవారపేట సమితిరాజుకు 'బేస్తు' పెట్టడానికి ప్రయత్నాలటు; మమ్మరంగా సాగుతున్నాయట. ఇంక ఒక్క సభ్యుడి విశ్వాసం అవిశ్వాసంగా మారిపోతే చాలు నట- సమితిరాజు కేశవరెడ్డి పదవికి మువ్వ తప్పదట!

మేనమామ, మేనల్లుడు రాజకీయ కక్ష లకు ఇది ప్రత్యక్ష నిదర్శనం కాబోతుంది. పిడతల రంగారెడ్డికి, అయిన మేనల్లుడు ది. పాండురంగారెడ్డికి మధ్యంతర ఎన్ని కల తర్వాత ఉప్పు, నిప్పుగావుంది. బేస్త వారపేట సమితిరాజు కేశవరెడ్డి వొక వ్యక్తు పాండురంగారెడ్డికి నేస్తుడు. ఇప్పుడు పిడతలవారి గుడారానికి ట్రాన్సఫరు అయ్యాడు. పాండురంగారెడ్డి, చప్పిడి మొగయ్యలతో కందుల ఓబులరెడ్డి సందు కొన్నాడు. మాగ్గురు కలిసి కేశవరెడ్డి అధ్యక్ష పీఠానికి కాళ్ళువిరగ్గొట్టే ప్రయత్నంలో తలమునకలుగా వున్నారు. మూడింట రెండువంతులకు ఒక్కటి తక్కువగా వుందట. పిడతలవారి వర్గంలో కలవరం పుట్టినట్టుంది; చెట్టుకొకరు అయ్యే సూచనలు కానవస్తున్నాయి! అదే జరిగితే యిక క్యాంపుల కాపురాలు వెలుస్తాయి. రాజకీయాలు రంజుగా వుండబోతాయి!

ఉరిశిక్ష

గిద్దలూరు తాలూకా కందులాపురంలో గత సంవత్సరం నవంబరు 14న పట్ట పగలు 10 గంటలకు తమ్మిశెట్టివెంకటేశ్వర్లు ఓగసుబ్బాలయ్యను కత్తితో పొడిచి చంపాడన్న నేరం జిల్లా సెషన్సు జడ్జి శ్రీ సయ్యద్ రజాహుస్సేన్ విచారించి, ముద్దాయికి ఉరిశిక్ష విధించారు. హతుడికి, ముద్దాయికి మధ్య కుటుంబకలహాలు, క్రిమి నల్ శేసులుండేవని, అకస్మాత్తుగా ముద్దాయి హత్యజరిగిందని, యింతకు ముద్దాయి తల్లి వెంగమ్మ ప్రోత్సాహముందని ప్రాసి క్యూషన్ కథనం. వెంగమ్మమీద కేసు త్రోసేశారు. ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ యస్. రంగసుబ్బారెడ్డి, ముద్దాయిల తరపున మార్కాపురం లాయరు శ్రీ యం. యస్. శాస్త్రి వాదించారు.

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్,

(ఇండస్ట్రియల్ ఎస్టేటు ఎదురుగా)

నెల్లూరు.

ప్ర క ట న

ప్రత్తి ఉత్పత్తిదారులకు (రైతులకు) సదవకాశము.

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్‌వారు నెల్లూరుజిల్లా రైతులకు సీ ఐలెండు, సుజాత, MCU 5 ప్రత్తి పండించుటకు విత్తనములు ఉచితముగా సరఫరాచేయుచున్నారు. విత్తనములు కావలసిన వారు తమ ప్రాంతమునకు సంబంధించిన వ్యవసాయ విస్తరణాధికారినుండిగాని, జిల్లా వ్యవసాయశాఖాధికారినుండిగాని సర్టిఫికేటుపొంది, మిల్లునుండి విత్తనములు పొందవచ్చును.

(సం.) పై. కృష్ణమూర్తి, మేనేజింగు డైరెక్టరు.

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్ లిమిటెడ్.,

నెల్లూరు.

(ఇండస్ట్రియల్ ఎస్టేటు ఎదురుగా)

ప్ర క ట న

బర్మా కాండిశీకులకు ఉద్యోగావకాశాలు

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో బర్మా కాండిశీకులకు ఉద్యోగావకాశములు కల్పించుటకు ఏర్పాటుచేయడమైనది. 20 సం॥ పైబడిన 40 సం॥ లోపు వయస్కులగి దృఢకాయశక్తిగల బర్మాకాండిశీకులు గుర్తింపు కార్డులు, పాసుపోర్టులతో మిల్లు మేనేజింగు డైరెక్టరువారిని కలుసుకొనవలసినదిగా కోరడమైనది.

పై. కృష్ణమూర్తి,
మేనేజింగ్ డైరెక్టరు.

జనరల్ ఎన్నికలు

(మొదటిపేజీ కొరవ)

వరకు అదీ పరిస్థితి. ఈసారి భిన్నంగా వుండబోతుంది. పి. వి. ముఖ్యమంత్రి అయితే అయ్యాడుకాని, అయనకు ప్రత్యేకంగా గుంటూలేదు, బలమూలేదు. గ్రూపు కట్టడానికి, బలం పుంజుకోడానికి ప్రైమూలేదు. అయన బలమంతా ఢిల్లీ నాయకులే. అందువల్ల ఎన్నికల్లో అయనపాత్ర చాల సంకటంగా వుండబోతుంది. రెండు వర్గాలు పోటాపోటుంటుంటే, మాజప్రేక్షకుడుగాచూస్తూ వుండవలసివస్తుంది.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా సంజీవయ్య వున్నాడు. అభ్యర్థుల నిర్ణయంలో అయన వ్యవహారం వుంటుంది; అయనకు మంచి కోటా వచ్చితీరుతుంది. బ్రహ్మానందరెడ్డిగారు కేంద్రఎన్నికల సంఘంలో వున్నాడు; ఇప్పటివరకు ఇందిరమ్మకు విధేయుడుగానే నటిస్తున్నాడు; అందువల్ల సెలక్షన్‌లో అయన వలుకుడీ వుంటుంది; అయనకూ భాగముంటుంది. ఇక తెలంగాణాది గందరగోళపుస్థితి. ఒక్కపార్టీకాదు, ఒక్కగ్రూపూ కాదు, ఒక్క వ్యవహారమూకాదు. సెలక్షన్‌లో ఎవరెవరిది మెజారిటీ అవుతుందో, ఎలక్షన్‌లో ఎవరిది అధిక్యత అవుతుందో చెప్పలేము. ఆంధ్రలో సంజీవయ్య-బ్రహ్మానందరెడ్డి వర్గాలమధ్య తీవ్రమైన పోరాటముండబోతుంది. బ్రహ్మానందరెడ్డి వర్గం చెక్కుచెదరకుండావుంది; వారికి చావలసినన్ని నిధులూ వున్నాయి. సంజీవయ్య కొత్తగా రంగంలోదిగాలి; స్తోమత చేకూర్చుకోవాలి. అడ్‌హాక్‌కమిటీ కన్వీనర్ ఎవరా అనేదానిమీద ఎవరిదైనా తొలి విజయం ఆధారపడి వుంటుంది. నన్నపనేని వెంకటరావుగారైతే, సంజీవయ్య నగం బలం పుంజుకున్నట్లే. కాకాణివెంకటరత్నంగారైతే, బ్రహ్మానందరెడ్డిగారు నిరర్థకాహపడవనిలేదు. ముఖ్యమంత్రి నరసింహారావుగారు మధ్యలో 'రెఫరీ' పాత్రను నిర్వహించవలసివస్తుంది!

★ ★ ★

ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు మొన్న 15 తేది ఢిల్లీకి పోయినప్పుడు, హిందూ పత్రిక హైదరాబాదు విలేఖరి ఆసక్తికరమైన అంశాలవార్త ఇచ్చాడు. నరసింహారావుగారు ముఖ్యమంత్రి అయిదు వారాలైతే, ఢిల్లీకిపోవడం ఇది అరవసారట. అధికారంస్వీకరించి 51 రోజులైతే, అందులో 33 రోజులు పర్యటనల్లో గడచిపోయిందట. ఆయనచేతిలో ఇప్పుడు 25 శాఖలున్నాయట; అర్ధరాత్రివరకు విజిటర్స్‌కు దర్శనమిస్తున్నారట. ఇవన్నీ చెప్పి, అయనింకా పరిపాలనా కార్యక్రమాల్లో నిమగ్నుడైనట్టులేదు అంటాడు ఆ విలేఖరి. పరిపాలన స్తంభించిపోయిందని నేరుగా చెప్పకుండా, ఈ విధంగా ధ్వనింపచేస్తాడు ఆ విలేఖరి.

రాజకీయాలకు పరిపాలనను మన కాంగ్రెస్‌వాళ్లు ఏ విధంగా బలిచేస్తున్నారో చెప్పడానికి ఇంకేమి కావాలి?

కావలి అవిశ్వాసం

(మొదటిపేజీ కొరవ)

అతడు తన బంధువులయింటిలో నుండుట చేత వారికంటబడలేదు. ఆ జీపు దీపాల నుండి 10, 15 మంది బంధువుల సహాయంతో రహస్యంగా సురక్షితంగా కావలి చేరాడు 'కే. పి. వెంకయ్య' అనే కొన్నెల రింతవరకు కావలి చేరనేలేదు.

ఈ రధ ఇబ్బాలుండగా ముందుగా విడుదలై కావలిచేరిన కొన్నెల రు నారాయణ మద్రాసు హైకోర్టులో అపహృతులైన తక్కినవారిని హాజరు పరచవలసిందని కోరుతూ పిటీషన్ దాఖలుచేసాడు. అంతేకాకుండా ఆజీజు, మస్తానువేసు, నాగభూషణం (కొన్నెలరు కాదు) సమష్టిగా తమ్ము మద్రాసు నుండి బలాత్కారముగా తీసుకపోయి జీవచ్ఛవాలు చేసి కష్టనష్టాలు పాలుచేశారని మద్రాసు పోలీసు కమీషనర్ ద్వారా తెలియజేసారు. ఇవన్నీ శేలేదెవ్వడో తెలియదు.

ప్రస్తుతం కావల్లో విశ్వనాథసాహిత్య తీర్మానంపైద సంతకము చేసినవారిలో 13 మంది వున్నారు. తీర్మానం నెగ్గుటకు కావసిన సంఖ్యాబలం ఇంతేనట కాబట్టి తీర్మానం ఓటింపుపై సదరహమాపిరి నెగ్గుతుందని స్థానికనాయకులు కాపిస్తున్నారు. కావలి అర్. డి. ఓ. హైకోర్టు ఉత్తర్వు ననుసరించి ఎప్పుడు పిలిచిగు పెడతారో తెలియదు.

ఈ తీర్మాన ప్రహసనం కావలి రాజకీయాల్లో క్రొత్తమలుపును తెచ్చిందనడానికి సందేహంలేదు. ఎడమొగం పెడమొగంగా వున్న స్థానిక నాయకులు తీరి విషయంలో చాలవరకు పికమైట్టున్నది. దీని పరిణామం ఎట్లా వుంటుందో చూడవలసి వుంది. ఈ కుమ్ములాటలో మునిసిపల్ పరిపాలన స్తంభించింది. చేర్మెను పీఠికి ఇప్పుడురూడా పోలీసుకావలా వుండనే వుంది.

* * *

కావలి అవిశ్వాసం విషయం వీడో విధంగా పరిష్కరించుటకు మంత్రి శ్రీ చెంచురామానాయుడు 17 తేది నెల్లూరులో ప్రయత్నించినట్టుంది. కాని మారు తెలిసిన దాన్నిబట్టి; నాయుడుగారి పట్ల గౌరవాభిమానాలుండే వారుకూడా శ్రీ రామమూర్తికి వ్యతిరేకంగా గట్టివడిపోయినట్టున్నారు. ఇక తాము మారే ప్రశ్నే లేదని ఒక ముఖ్యుడు మాతో అన్నారు. ఈ ప్రయత్నం, కౌన్సిలర్ల అనహరణకు ముందు జరిగివుంటే, ఫలితం వుండేది. ఇప్పుడు టూలేట్!

రామమూర్తిలో లౌకికము, మెళకువలు తక్కువయ్యాయికాని; లేకుంటే దించతగిన వ్యక్తికాదు. అయనకు స్వతంత్రం ఎక్కువ. పదిమందితో కూడిన విషయంలో అది సాగదు. రామమూర్తిలోని ప్రధానలోపం అదేనని మా అభిప్రాయం. ఇప్పుడైనా గౌరవ ప్రదమైన రాజీ సిద్ధైనా జరగడం అభిలషణీయం.

— —

సూర్యాపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో

E. P. 20/71. S C. 312/70 of Vijayawada.

అవుల యల్లయ్య —D. H R.

బండగొర్ల కొమరయ్య, బండగొర్ల సోమయ్య —J. D. Rs.

ఈ నెంబరులో జడ్జిమెంటు Debtors తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి 10-12-1971 తేది ఉ. 11 గంలకు లగాయతు పై కోర్టువారిచేత వాయిదా వేయబడును.

షెడ్యూలు

నల్లగొండజిల్లా, సూర్యాపేటతాలూకా, సూర్యాపేట సబ్‌రిజిస్ట్రారు ఇలాకా వస్తాలి గ్రామశివారులోని ఖుష్కిభూమి (వ్రస్తు తము కరీ) స. నెం. 283, ఆ. నెం. 719 యకర 5-00 మింబుమలె. దక్షిణముపైపు య. 3-20 గలది దీని పారకవుబావిమీద ½ వంతు హక్కుతోసహా క్రింది హద్దులలో గలది. [ఉ] యిదే స. నెం.లో J.D.Rs మిగతాభూమి [తూ] బండగొర్ల అఖిలయ్య భూమి [ప] డొంక. [వ] బండగొర్ల దిన కొమరయ్యభూమి.

అమినావిలువ రూ. 1000 లు.

డి. హెచ్. ఆర్. విలువ రూ. 800 లు.

—కర్నాటి శౌరయ్య
అడ్వకేటు.

జమీందారైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

విజయవాడ ప్రి॥ సబ్‌కోర్టులో

(P) O. S. 155 of 71

బంక సన్నయ్యమ్మ —వాది.

సూర్యదేవర వేగం W/O సయ్యద్ మజీద్ పాషా, పడుగుపాడు, నెల్లూరుజిల్లా —6-వ ప్రతివాది.

ఈ నెంబరు దావాలో 6వ ప్రతివాది సూర్యదేవర వేగంకు దావాపత్రమును నిమిత్తం 13-12-71 తేదికి వాయిదా వేసినారు. సదరు వాయిదారోజు వరకు 10-30 గంలకు హాజరై అభ్యంతరములు తెలుపుకోగలరు. లేనిచో యెక్‌పార్టీ అగుదురు.

—సయ్యద్ హుస్సేన్, అడ్వకేటు.

నూజివీడు ది॥ ము॥ కోర్టులో

గుడివాడ ది. యం. సి.

Sc. 372 of 68 E. P. 111 of 70

The Deputy chief accountant Represented by A. P. State Electricity Board —D. Hr.

కాటా దినశ్రీరాములు —జె. డి. అర్.

ఈనెంబరు డిక్రీకాక్రింద జె. డి. అర్. తాలూకు షెడ్యూలు దాఖలా అస్తిని 6-12-71 తేదిన వేలంవేయబడును. కావల సినవారు పాడుకోగలరు.

కృష్ణాజిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా వేంపాడు అగ్రహారం గ్రామంలో జె డి. అర్. స్వాధీన పర్చు భూమలులోవుండి వేలంకాబడే అస్తి వివరం: సర్వే నెం. 35, య 30-00 లు మామిడితోటకు హద్దులు: [తూ] పొట్లూరి లక్ష్మణస్వామిగారి భూమి [ద] కాటా సుబ్బారావుగారి భూమి [వ] గొల్లదాగోతుల భూమి [ఉ] రస్తా యీ హద్దులమధ్య య 30-00 లు మామిడితోట, దానిలోగల ఫలవృక్షములతోసహా డి. హో. తీరిమురూ. 3000, అమినా అరిమురూ. 45000 స్థిస్తాతో 1-కి రూ. 2-00 లు.

—గొల్లపూడి కేశవరావు, అడ్వకేటు.

In the Court of the Principal District Munsiff of Chittoor.

O. E. P. 207/71 O. S. 292/70

Gangaparasa Salamma —Petitioner (D. Hr.)

M. Raja Rao-Respondent J.D. To. Sri M. Raja Rao, Son of Medichetti Govindappa chetty, Land Lord, residing at Ragimanipenta Village, Bangarupalayam Sub-Taluk, Chittoor District, A. P.

Please take notice that the Decree Holder has filed the above said execution petition for recovery of a sum of Rs. 1397-15 p. with further interest and costs. The same is posted to 4-12-71 at 11 a. m. for Settling the terms of sale proclamation in the above said court. If you do not appear on that date the terms of sale proclamation will be settled exparte.

—C. P. VASANTHARAJAN, D. Hr. Advocate.

ఒంగోలు ది॥ ము॥ కోర్టులో

Sc. 309 of 68 E. P. 260 of 70

గుంటూరు వెంకటేశ్వర్లు —ది. హో.

పారా వెంకటేశ్వర్లు —జె. డి. అర్.

జె. డి. తాలూకు వేలం కావలసిన స్థిరాస్తి వివరం: సంతమాగలూరు సబ్ రిజిస్ట్రారయిలాకా, యెండ్లూరు గ్రామములోని సర్వే నెం. 245/1A 0-25 ట్టు లేక 0-101 హెక్టారు మాగాణిభూమి. పూరా నెంబరు యీ భూమికి పాయవలయ్యే నీటి కాలువ, బెరువు నీటిపారుదల హక్కులతో సహా. ఇందుకు సంబంధించిన సమస్త హక్కులతోనూ. వేలంవాయిదా 29-11-71 ది. హో. కిమ్మతు రూ. 100, అమినా గారి కిమ్మతు రూ. 1000 లు.

బలిందర శివసాంబమూర్తి, అడ్వకేటు.

వారం...వారం...

(3వ పేజీకొరవ)

పాదుషాలు మేల్కొన్నారు. మాతృ భాషను పెంచకపోతే దేశభాషగా హిందీ స్థైకిరాదని తెలుసుకుని అధ్యయనంలో, పరిపాలనలో రాష్ట్రాలన్నింటా మాతృ భాషే మాధ్యం అనే ఉద్యమానికి కారకులైనారు. కేంద్రాన్ని, రాష్ట్రాన్ని పాలించే వారు ఒకే పక్షంవారుగనక తమ కార్య సాధనకు అడ్డమేమీ లేదనుకున్నారు.

కాని, తీరా రంగంలోకి దిగేసరికి తలిదండ్రులకూ, చదువుకునే పిల్లలకు భయం కలిగింది. ఇదివరకే ప్రతిపక్షంవాడు బదివంతులన్నారు; ఇకమీద ఇంగ్లీషు రానివాడు ఎందుకూ కొరగాడంటారు అనే భావన వారిలో కలిగింది. దీనికి బదులు ఇంగ్లీష్ మాధ్యం కావలసినవారికి దానిని యిస్తాము అని చెప్పడంకాదు. తెలుగులో డిగ్రీలు పొందినవారికే రాష్ట్రంలో ఉద్యోగాలిస్తా మనడంకూడా బాగుకాదు.

ఈ రెండు బదులువల్ల భీతి ఎక్కువైనది. ధైర్యంవుంది, స్థైర్యతవుంది, రాష్ట్రం దాటిపోదలచినవాడికి ఆంగ్ల మాధ్యం ఇస్తారా?- పిరికిపందలకు, రాష్ట్రబహిష్కృత మండూకాలకు తెలుగు మాధ్యమా?- అనే భావం కలిగింది. తెలుగు డిగ్రీ అంత మంచి దైతే రాష్ట్ర వ్యతిరిక్తం అంతగా పోటీ యివ్వడానికి? - రాష్ట్రం దాటితే తెలుగు డిగ్రీవాడు పనికిరాడనేగా అర్థం? - అనే భావనకూడా కలిగింది.

ఇప్పుడు ఇంగ్లీష్ మాధ్యం కావాలనేవారు కొన్ని తగాదాలు అందుతో నడిపేట్టుంటే చల్లబడిపోతాయి. కాని తెలుగు మాధ్యం అవలంబించేవారిలో Inferiority Complex తక్కువతనం-మానసికంగా-పోదు. దీనివల్ల చాలాదిక్కులు వస్తవి.

మంత్రులు - ఆఫీసర్ల విద్యను పొరబాటునకూడా తెలుగుమాధ్యంలో చదివించరే, వీరి కారణం? -అని తలిదండ్రులు, పిల్లలు ప్రశ్నించుకుని సమాధానం లభించక, 'మా స్థితి అంతేకాబోలు!' అనే వేదనకు వారు గురియవుతున్నారు.

తమిళనాడులో తమిళంమీద విపరీతమైన ప్రేమవున్నది. దీనికనేక నిదర్శనాలున్నవి. అక్కడకూడా అధ్యయనంలో ఆంగ్లమాధ్యపు తరగతులు అతి స్వల్పంగా వుండేనెరికి హిందీకి విరుద్ధంగా జరిగిన ఉద్యమంకంటె మిందిన వ్యామం వచ్చే పరిస్థితి కలిగింది. తక్షణం ఆంగ్లమాధ్యం తరగతులు ఎక్కువైనవి. బలా అనలు సమస్య పరిష్కారం కాలేదు.

మన రాష్ట్రంలోనూ అంతే కాబోతుంది.

ఒక్కచెనచేస్తే మనరాష్ట్రం అవర్ణ ప్రాయంగా వుంటుంది. తలిదండ్రులను, పిల్లలను పిలిచి తెలుగుమాధ్యం అధ్యయనం వల్ల వచ్చే లాభాలను వారికి నచ్చజెప్పి వారిచేతనే తెలుగుమాధ్యం కావాలనిపిస్తే మనం ధన్యులం.

విదేశీక తెలుగుమాధ్యంలో చదువుతున్నాం అనేబాధ చదువుకునేవారికి వుండ కూడదు. మాతృభాషలో బోధిస్తే మహదానందాన్ని వెలిబుచ్చనలసినవారు వల్లగాదని కేకలువేయుశమా? విదేశీ వైపరీత్యం?

ఈ వైపరీత్యానికి కారకులు సంవన్నులు, ఆఫీసర్లు, మంత్రులు వీరి వేష భాషలు, సంచారాలు, విలాసాలు చూస్తూ వుంటే జనానికి అసహ్యం కలుగుతున్నది. అగ్రహంకూడా వస్తున్నది. దేశాన్ని ఈవేళ ఎదుర్కొన్న సంకట సమయంలోనైనా వీరి అడంబరాలు తగ్గినవా? వీరు తమ విద్వత్తను బుద్ధిపూర్వకంగా తెలుగు మాధ్యంలో పదివించనంతవరకు వ్యాజలకు అధ్యయన భాషలో వచ్చిన మార్పు పై విశ్వాసం కలగదు.

ఈ బోధనామాధ్యం గొడవను మన మంత్రిమండలి చర్చించి, ఈపాటికి విదో ఒకటి చేసివుంటుంది. పాఠకులకు తెలిసే వుంటుంది. మేము చర్చించిన అంశాలను బట్టి దానిని వరిశీలించండి.

* * *

ధిల్లీ పాదుషాలు మన రాష్ట్రంలో ఇంకొక సమస్యను పరిష్కారం జేస్తా మన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలనే వుద్యమానికి బలం కలిగిందని ఎన్నికలు రుజువుచేసినా, దండవ్యయోగం చేత దానిని పూర్తిగా అణచివేయడం జరిగింది. అంతట కేంద్రానికి ప్రత్యేకవాదుల అవసరం కలిగింది. దాని పరిపూర్తికొరకై రాష్ట్రం అనేపేరే వుండదుగాని మిగిలిందంతా తెలంగాణా వారికి సిద్ధాన్నంవలె లభిస్తుందని చెప్పడానే ప్రత్యేకవాదుల పెద్దముఖా కరిగిపోయింది. పర్యవసానం పాఠకులెరుగుదురు.

ఐతే ఇప్పుడు తెలంగాణా ఉద్యోగుల ముల్కీకూల్పును అమలుపరచి తమకు సంపూర్ణంగా న్యాయం జరిగిందాలన్నారు. ఆంధ్ర ఉద్యోగులు "రాజధానిలో మా బ్రతుకు దుర్భరమైనది. కొలువులో అన్యాయం జరుగుతున్నది. మా మొరవినే వారులేరా! ప్రజలు, ప్రజాప్రతినిధులైన శాసనసభ్యులు కల్పించుకుని పెద్దయెత్తున రక్షణోన్యమం తీస్తేగాని మేము నిల్వలేము"అని అంటున్నారు.

అసలీ సర్వీసెస్‌లో అన్యాయం అనేది ఎవరికి జరిగింది, ఏ విధంగా జరిగింది, దానికి నిజమైన కారకులెవరు అని మాడవ పార్టీద్వారా (ఉభయులు విశ్వసించేపార్టీ వుంటే శ్రేష్ఠం) పరిశీలన జరగడం అవసరమని తోస్తుంది. అప్పుడుగాని మనకు నిజం బోధపడదు.

ఇప్పుడు ఎవరిగోడవ వారు చెప్పకుంటున్నారు-ఎవరి మొత్తుకోళ్ళు వారివి-అన్నట్లుగా జనం బాధించి, ఏమీ తోచకుండా వున్నారు. తెలిసీ తెలియరీ ఈ స్థితిలో చటుక్కున ఉద్రేకాలు పెరిగితే ప్రశంచావు.

అందుచ్చల్ల, ప్రజలందరికీ తెలిసేటట్లు ఈ సర్వీసుల సమస్య పరిశీలనగావడం చాల అవసరం.

* * *

ధిల్లీ పాదుషాలు తమ పార్టీని నేరుగా బాగుపరచలేక, అందులో ఒక భాగాన్ని ప్రోత్సహించి, సోషలిజంధృష్ట్యా చూస్తులు తీవ్రమైనవి కావాలెనని కేకలువేయిస్తున్నారు. ఆ కేకలు వింటూవుంటే ప్రతిపక్షంవారు అధికార పక్షాన్ని దుయ్యబట్టినట్లున్నవి. దుయ్యబట్టడంలో తెల్సిన కాబోలు!

లోగడ ఈ దేశంలో త్యాగభూమిపై, అదర్శస్థాయిలో మార్పులకై ఉద్యమాలు నడిచినవి; ఇప్పుడట్లా జరగడంలేదు; ఆశనుచూపి, కేకలుపేసి, అసంతృప్తిని రేకెత్తించి, పేదరికంతో పోరు సాగుతున్న చనే భావాన్ని కల్పించి మార్పును కోరే వారు ప్రజల సహాయాన్ని, బలాన్ని అర్థిస్తున్నారు.

మార్పు రావడం మాకు సంతోషమే. కడకు అది రాకుండా మరొకరకమైన వశందప్పిన - విషమస్థితి వచ్చినా, ఫ్రాన్స్‌లో డిగాల్ ప్రత్యక్షమైనట్లు మనకూ ఒక నియంత, ప్రజాస్వామికాన్ని రద్దు చేయక-దానిని వెంటతీసుకునిపోయే నియంతరాదని అనలేము.

ధిల్లీ పాదుషాగిరీ చలాయించే వీర నారీమణికి శక్తియుక్తుల లోపమేమీలేదు. కాని ప్రజలకు ఆశచూపుతున్నదేగాని, దేశానికంతకూ ఆకర్షణీయమైన ఒకగొప్ప నైతికశక్తి-అదేశం ఆమెలో వున్నవనే నమ్మకం ఎక్కువగాలేదు - అది కావలెను. భావుకునికి, విద్యాధికునికి, అదేశవరునికి, నిష్కళంక దేశభక్తుడికి, పదవీరణాల దేశాభిమానికి ఈమె ప్రేరణనిస్తుందా? ఇవ్వగలగవలెనని మా ఆకాంక్ష!

——

లోకవృత్తం

(3వ పేజీకొరవ)

అసీ అనకముందే మూడు పెద్ద రాజ్యాలు సంతోషిస్తవి. మూడూ మనపై ఒత్తిడిజేసి బాంగ్లావిరులను కాస్త మెత్తబడేట్లు చేయ మంటవి. శతవిధాల గందరగోళంజేసి, భారత-పాక్ యుద్ధాన్ని నివారించి, బాంగ్లాదేశ్ ప్రజల విమోచనాన్ని గ్యారంటీ జేసే పథకాన్ని ఈ రాజ్యాలహారు తయారు జేసి, పాక్ రాజ్యానికి ఉపశమనం-బాంగ్లా ప్రజకు విముక్తి రెండూ ఒక విధంగా కలిసే కలగా పులగం అందులో వేస్తారు.

కారణం మనమంటే రాజ్యాలన్నకి భయం. మన పెరుగుదలను బుద్ధి పూర్వకంగా అవికోరుకోవు. పైగా పాకిస్తాన్‌తో అవి కావలెనని వేదికి దిగవు. మనలను అదుపులో వుంచడానికి అరబ్యాలకు పాక్ ఉనికి అవసరం.

ఐతే, పరిస్థితుల ప్రభావం చేత-ముఖ్యంగా తాష్కెంట్ యత్నం గోవింద కొట్టినందువల్ల-రష్యా ఈ మూడు రాజ్యాలకీ ఎక్కువగా మన వైపునే వుంటుంది. అటంతో మనం పోరి యుద్ధరంగాన నెగ్గుక రావలెను.

ఈ వ్యవహారం చిత్రమైనది. అందరి బ్రతుకులు బడబాలనము లవుతున్నవి. శాంతో, శాంతో అని పెద్ద రాజ్యాలుకూడా అల్లాడిపోవలసి వచ్చింది. ఆ శాంతి కోసం అందరి బ్రతుకులు పరాధీనములైనవి.

ఒక్క రాజ్యంకూడా మరొక రాజ్యపు వైఖరితో నిమిత్తం లేకుండా సంచరించలేదు. పరస్పరం ఈ విధంగా అధారపడి జీవించక తప్పడంలేదు.

ఈ ప్రపంచం ఈహావంతో ప్రత్యక్షమైనది. మందికి చెడ్డకూ అన్ని టికీ ఈ వైరుధ్యాలు, విహితాలు లెక్కలోకి రావలసిందే, తప్పదు.

ఇంతకూ చెప్పవచ్చిందేమంటే పాక్-భారత యుద్ధం రాకుండానే బాంగ్లాదేశ్ గొడవ సర్దుబాటు కావచ్చును. కాకుంటే యుద్ధం అతి శీఘ్రంగా ముగిసిపోతుంది. మధ్యవర్తిత్వానికి ప్రపంచ సంస్థను వంపి పెద్ద రాజ్యాలవారు నాటకానికి సూత్రధారులవుతారు.

చైనా, ఆందువలన, ఈ రంగంలోకి యాహ్యా భుట్టోమాలంగా ప్రవేశించడం. బాంగ్లాదేశ్ సమస్య, మన పక్కలో బల్లెపు సమస్య వీలంగా సత్వరం పరిష్కారం కావడానికి తోడ్పడవచ్చును.

* * *

ఆ చైనా మూలాన అమెరికా పెద్ద చిక్కుల్లో పడింది. రెండుసార్లు దూతను పంపింది అమెరికా అధ్యక్షుడు తన చైనా ప్రయాణానికి తయారీలు చేయించాడు. చివరకు పర్యవసానం ఎట్లా తయారవుతుందో? విశాలమైన చైనా మార్కెట్ పోగొట్టుకోరాదని అమెరికా యోచన. అమెరికాలో శాశ్వతంగా పేదిపెట్టుకొని రష్యాను బలవరచరాదని చైనా యోచన. పిత్నాం వగైరా సమస్యలు చైనాతో సరసంగా వుంటే తెగిపోతాయనికూడా అమెరికా అలోచించి వుండవచ్చును. తనతో సఖ్యంగా వుంటూనే రష్యా విపరీతంగా బలపడిపోవడం అమెరికాకు గిట్టలేదు. ఈ కారణాలన్నింటివల్ల అమెరికా చైనాతో జేరానికి దిగింది.

మొట్టమొదట ఐక్యరాజ్య సమితిలోకి చైనాకు ప్రవేశం కలిగించడానికి అమెరికా పూనుకున్నది ఇదే సమయమని అల్బేనియా, ఆఫ్రీనియా రాజ్యాలు, ఇండియా (మనదేశం), రష్యా తదితర ఎర్రటి సీమలు, ఫ్రాన్స్, కెనడా, స్వెంటి సీమలు, తమ తమ వ్యాపారాల కోసం లేక ఒక సాధారణమైన కార్యాన్ని సవ్యంగా జరిగిస్తే పోతుందనే భావం చేత, ఆ పూనికను బలపరచి, తాయ్‌వాన్ సీమకు న్యాయం చెప్పినవి. దానినికూడా వుండమని అంతే ఎవ్వరూ వినలేదు. అంతట అమెరికాకు నిజంగానే కోపం వచ్చింది.

ఈవ్యవహారంలో అమెరికన్లసాయంపై అధారపడిన వారుకూడా కనీసం మౌనంగా లేరే? అమెరికాకే ఎదురు తిరిగినారే? అటువంటి రాజ్యాలకు సాయం చేయకూడదు అని ఒక అభిప్రాయం బయలుదేరింది. కెన్నెడీ, గాల్‌బ్రైత్, వుల్‌ఫైట్ ఇత్యాదయ ఉదారశీలురు గనక వారి వేలాం వెర్రిని వ్యాపించకుండా జేసేయత్నం చేశారుగాని వారి ప్రయత్నం సఫలం కాలేదు. అసలు మనమీద కోపం అమెరికన్లకు ముఖ్యంగా ఎందుకంటే 'విప్లవానికి విరువా'? అని. మనం విజ్ఞాపత్ర వదలము; వారియ్యక తప్పదు (మన కోసంగాక తమ కోసం యివ్వవలె; అదీ ఈ సాయంలో వుండే చిత్రం); ఇచ్చిన తరువాత మన స్వతంత్ర వైఖరి జారి వారు గొణగడం పరిపాటి; అందువల్లనే మన పక్కలో వుండే బల్లెం విరిగి పోకుండా వారు చూస్తూ వుంటారు.

ఇప్పటికి అమెరికా సూత్ర పథకం అమలు జరిగితే వెనకబడిన దేశాలు వ్యయం శక్తిని సంపాదించుకుని బాగుపడతవి. అందుకే, సాయం తగిలిపోతుందని బినగానే పర్యటనలో వుంటిన మన ప్రధానమంత్రి "పోసియండి, ఏం చేదాం? లేకుంటే, లేద నుకుని సర్దుకుంటాం" అని అన్నది.

మునుపు సాయం 40 ఏండ్ల దీర్ఘ వాయిదాపై ఇచ్చేవారు; మొదటి 10 సంవత్సరాలు రెండు శాతం వడ్డీ; మిగిలిన మూడు సంవత్సరాలు మూడు శాతం వడ్డీ. ఇప్పుడు వడ్డీ రేటు ఆరు శాతం. సాయపు మొత్తం తక్కువ. వడ్డీ మొదలు కాని ఒకటే. ఈ మార్పు సాయం పొందే దేశాలకు శ్రేయస్కరం. వృద్ధికి వచ్చే దేశాలలో వ్యాజలు ఆలయాలలో, మసీదులలో, చర్చిలలో ఇతర చందిరాలలో ప్రార్థన చేయండి: 'మళ్ళీ దీనిని మార్చే బుద్ధి మా దాతకు పుట్టించకండి.'

ఎందుకంటే అప్పుడే సాయం కొరత పడకుండా వుండే శాసనాలు చేస్తున్నారు. సాయమిచ్చే ఏర్పాటును జరిపించే సంస్థలో నాలుగుచేలమంది కొలువులో వున్నారు. దీనిని డిస్మిస్ చేయడం అసంభవం. అందువల్ల, ఏదోఒక విధంగాసాయాన్ని, కొద్దిగా తగ్గిందామంటూ, కొనసాగిస్తారు.

న్యాయంకాకావరాధాలనేఁజబువంటివే. సాయం దాతలు నేర్పింది కాని గ్రహీతలు కోరింది కాదు. రుచి మరిగిన తర్వాత గ్రహీతలు బైడీబైపోయినారు. అంతబలైవాడికి విముక్తిరావడం మనం సంతోషింపదగిన విషయం.

——

ఇదివిన్నారా?

(3వ పేజీకొరవ)

వలెనినికూడా పోరం చెప్పింది. అంటే ఈ ప్రభుత్వం సంపన్నులతో యుద్ధానికి పూనుకో వలసిందేగదా! అంత ధైర్యంరావలెనేగాని, వద్దనేవారెవరు? ఐతే ఎన్నికలలో సంపన్నులు బలాన్ని నమ్ముకొని ఎదురు తిరిగితే అందుకు సిద్ధంగా వుండవలెను.

——

పంచాంగం

మార్గశిర మానము

నవంబరు 18 తేది మొదలు డిశంబరు 17 తేది వరకు మార్గశిరమానము.

వృష్ట్యర్ఘరిష్టం

ఇందు శుక్లమున అల్పాంబువృష్టి, వలి ఎక్కువ. బహుళమున దేశభేద అతివృష్టి, ధాన్యాదులు ధర నిలకడ, దేశరంభాములు విపరీతము.

పెళ్ళి ముహూర్తము

నవంబరు 24తేది ఉ.8-30గం.మొదలు 9-30 గం.ల లోగా పెళ్ళి ముహూర్తం.

గురు మౌఢ్యము

నవంబరు 25 తేది మొదలు డిశంబరు 24 తేది వరకు పడమరదిశ గురు అస్త మయం, గురుమూఢమి.

అనూరాధకార్తె

నవంబరు 20తేది ఉదయం 9-38 గంట లకు అనూరాధకార్తె ప్రవేశం.

నవంబరు తిథులు

20 శని	విదియ	ఉ. 8-18 గం.వ.	
21 ఆది	తదియ	ఉ. 9-02	,,
22 సోమ	చవితి	ఉ. 9-17	,,
23 మంగళ	పంచమి	ఉ. 9-03	,,
24 బుధ	షష్టి	ఉ 8-18	,,
25 గురు	సప్తమి	ఉ. 7-04	,,
	అష్టమి	రె 5-31	,,
26 శుక్ర	నవమి	రా. 3-20	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

——

జాతీయ మశూచి నిర్మూలన కార్యక్రమం

1. మశూచి (Small Pox) వ్యాధినుండి రక్షించుకొనుటకు పిల్లలు, పెద్దలు టీకాలు వేయించుకొనవలెను.

2. మశూచివ్యాధి సోకినచెంటనే ఆరోగ్యశాఖవారికి తెలియపరచవలెను.

3. ఇది మీ ప్రీమియంకొరకే తెలియజేయుచున్నాము.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి - నెల్లూరు.

అసభ్యతలేని రెండు చిత్రాలు-

చిత్రసమీక్ష
కొలను బ్రహ్మానందరావు

తాసిల్దారుగారమ్మాయి

ఈ మధ్య మరీ డిషుండిషుం చిత్రాలు ఎక్కువైపోతూ, తెలుగువాళ్లు మంచి చిత్రాలకే నోచుకోలేదా అనే నిరాశ ఏర్పడిపోయిందికూడా. కాని 'రామాలయం' చిత్రం వచ్చి కొంత వరకూ ఊపిరిపోసింది. ఇప్పుడు 'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రం గలంగా ప్రాణ ప్రతిష్ఠనే చేసింది మళ్లీ!

చక్కని కుటుంబ చిత్రం. చిత్రం విడుదలయింది కాబట్టి కథను మళ్లీ రాయటం అనవసరం. అదీకాక 'విధి విన్యాసాలు'గా సీరియల్ కథగా వారపత్రికలో వచ్చింది కూడా. ఆ కథకు స్క్రీన్‌ప్లే రాసిన దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావును పూర్తిగా అభినందించాలి. స్క్రీన్‌ప్లే కథకు చిత్రానికి ఎంత బలాన్నిస్తుందో ఈ చిత్రం నిరూపించింది. ఫ్లాష్‌బ్యాక్ టెక్నిక్‌ను చిత్రంలో ఎప్పుడు, ఎలా, ఎంతవరకూ వాడాలో కె. బాలచందర్ తర్వాత కె. ఎస్. ప్రకాశరావుకే తెలుసునేమో ననిపించింది.

చిత్రంలో ముఖ్యంగాచెప్పుకోదగిననటన ప్రదర్శించింది శోభన్‌బాబు. అతను ఈ చిత్రంలో తండ్రీ, కొడుకూ రెండు పాత్రలనూ పోషించాడు. శోభన్‌బాబు ద్విపాత్రాభినయం అనేసరికి విసిగేస్తాడా అనుకున్నాంకూడా. కాని తీరా, చిత్రంచూస్తుంటే విస్తుపోయాను – ఇంత ప్రతిభ అతనిలో ఉన్నదా అని! తండ్రిగా, అతని వాయిస్ కల్చర్‌లో తెచ్చిన మార్పు, యువకుడైన కొడుకుగా అతని అమాయకత్వమూ, దీక్షా....యివన్నీ చూస్తుంటే 'ధర్మదాత'లో నాగేశ్వరరావే గుర్తుకొచ్చాడు!

తాసిల్దారుగారి అమ్మాయిగా జమున నటన మంచి స్థాయిలో ఉంది. ఆమెకు అలాంటి పాత్రలు మంచినీళ్ళ ప్రాయం.

చంద్రకళ యింతవరకూ శోకపాత్రలే ధరించింది ఎక్కువగా! కాని ఈ చిత్రంలో అల్లరిపిల్ల పాత్రను పసందుగా చేసింది.

కె. వి. మహాదేవన్ సంగీతంకూడా బాగుంది. అన్ని హంగులు బాగున్నాయికాని కె. ఎస్. ప్రకాశరావు క్లయిమాక్స్ సన్నివేశాన్నే పాడుచేశారు.

చదువుకు డబ్బు యిస్తున్నట్లుగా తల్లికి చెప్పవద్దని కొడుకుతో అన్న తండ్రి, ఆమెను అనేక సంవత్సరాల తర్వాత ఏకాంతంగా గదిలో కలుసుకుంటాడని తెలుసుకునే ప్రేక్షకుడు ఎంతో థ్రిల్‌ని ఫీలవుతాడు సహజంగా! కాని దర్శకుడు క్లయిమాక్స్ సన్నివేశంలో థ్రిల్‌ని తీసుకురాక పోగా వయసుమళ్ళిన దంపతులను గదిలో వేసి, బయట అల్లరి ఆడపిల్లల్నిచేర్చి కామిడీ సృష్టించటం హాస్యాస్పదమేగాక, పతాక సన్నివేశాన్ని పాడుచేసింది. మొదటినుంచీ ఆ తండ్రి దేనికోసమైతే మథనపడుతూ ఉన్నాడో ఆకార్యం నెరవేరలేదు! చిత్రంలో యిది పెద్ద పొరపాటు!

ఇంతకు మినహా మిగతా అంశాలన్నీ బాగున్నాయి. 'ప్రేమనగర్'లో చేసినపొరపాటునే దర్శకుడు ఈ చిత్రం క్లయిమాక్స్‌లోనూ చేశాడు!

—

చెల్లెలి కాపురం

నటుడు బాలయ్య నమర్పించే 'చెల్లెలి కాపురం' చిత్రాన్ని యీ మధ్య చూశాను. ఒక రచయిత – కవి- యీ చిత్రం హీరో! రచయిత, కవి, గాయకుడు, మన చిత్రాల హీరోగా రాణించడు! ఈ విషయం చాలా సార్థకమైంది. కాని బాలయ్య ఆపాత్రను తీసుకుని మంచి కథను రాసి తనకు మంచి టేస్ట్ వుందని నిరూపించుకున్నాడు. కాని దర్శకుడు ఆ కథకు యిచ్చిన ట్రీట్‌మెంట్ కూడా పొయిటిక్‌గా ఉంటేనే అది రాణిస్తుంది. ఇలాంటి కథను దర్శకుడు కె. బాలచందర్ 'కామరైనెంజం' అనే చిత్రంగా తీశాడు. అదే తెలుగులో 'మూగప్రేమ'గా విడుదలైందికూడా. పూర్తిగా అదేకథ 'చెల్లెలి కాపురం' కాకపోయినా, పోలికలుమాత్రం ఉన్నాయి.

రచయిత తనే అయినా, తన చెల్లెలి పెళ్ళి కోసం – తర్వాత ఆమె కాపురాన్ని నిలబెట్టటం కోసం - రచయిత, తన రచనల్ని తన స్నేహితుడికిచ్చి, ఆ మిత్రుని పేరనే ప్రకటిస్తూ, ఆవచ్చిన డబ్బుతో చెల్లెలి పెళ్ళిచేసి, కాపురాన్ని నిలబెట్టాడు. ఈ మధ్యలో ఆ కవిత్వానికి ముగ్ధురాలైన రాధ ఆ కవికి ప్రేమలేఖలు రాయటం, హృదయాన్ని అర్పించటం జరుగుతుంది. ఇక యిద్దరికీ తికమక .....చివరికి కథ ముడివీడి సుఖాంత మవుతుంది.

'చెల్లెలి కాపురం' అనగానే చెల్లెలిపాత్ర బలహీనమైనది. ఆ బరువైన పాత్రకు మణిమాల సరిపోదు. ఇంకా ప్రతిభావంతురాలైన ఆర్టిస్టును ఎన్నుకొనివుంటే బాగుండేది.

కవిగా శోభన్‌బాబు నటన బాగుంది. వాణిశ్రీ నటనలో చెప్పుకోదగ్గదేమీలేదు. నాగభూషణమూ అంతే!

ఏమైనా-అసభ్యం, అశ్లీలం లేనందువల్ల కుటుంబ సమేతంగా చూడొచ్చు, ఈ చిత్రాన్నికూడా! తొలి ప్రయత్నమే ఐనా, చక్కటి యితివృత్తంతో నీట్ అయిన చిత్రం తీసిన నటుడు బాలయ్యను అభినందిస్తూ, యింకా మంచి చిత్రాలు తీస్తాడని ఆశిద్దాం!

—

"హి యీజ్ ది హోప్ ఆఫ్ ది యిండస్ట్రీ"

-అన్నారు నాగేశ్వర్రావు 'కళ్యాణ మంటపం' ఫంక్షన్లో, శోభన్‌బాబును ఉద్దేశించి! 'తాసిల్దారుగారమ్మాయి' చూసిన తర్వాత నాగేశ్వరరావు ఉవాచ అక్షరాలా ఉచితమే ననిపించింది. శోభన్‌బాబు యేనాటికైనా నటనలో నాగేశ్వరరావు అంతటివాడు కాగలడనే అభిప్రాయానికి ఆ చిత్రం పాది బంది. కాబట్టి శోభన్‌బాబు ఒక సూచన- ఇకపై వచ్చే చిత్రాలన్నిటికీ సై అని అగ్రిమెంటులో సైన్ చేయకుండ కాస్త ముందు వెనుక, కథాకమామీషు తెలిసి అడుగు వేయటం మంచిది. అలాగే 'నన్ను ముట్టుకోకు నామాల కాకి' అన్నట్టు గిరి గీసికొని కూచో కుండా, పది మందిలో తిరగటం, పబ్లిక్ కాంటాక్ట్సు పెంచుకోవటం, అభిమానులను కలుసుకోవటం, సామాజిక సేవా కార్యక్రమాలతో సంబంధాలు పెంచుకోవటం అవసరం. ఇట్లాంటి వాటిద్వారా నటులు ప్రేక్షకుల హృదయాల్లో స్థిరస్థానాన్ని పొందగలరన్నది చరిత్ర చెవుతున్న పాఠం. శోభన్ ఆ పాఠం వల్లివేయటం అవసరం.

—

వెట్ పార్టీ!

'హాయిలవేల్పు' లో కె. ఆర్. విజయ కాళికగా, కనకదుర్గగా నటించింది కె.ఆర్.విజయ తెలుగు దేశంలోనూ మంచి పేరు తెచ్చుకొన్నది. ఆ చిత్రం తమిళ్‌మాతృక 'నమ్మ వీట్టుదైవం' లో ఆమెనటనకు తమిళనాడు ప్రభుత్వం ఆమెను ఉత్తమనటిగా యెన్నిక చేసి, బహుమతిని, ఐదువేల రూపాయలను యిచ్చి సత్కరించింది. గతసంవత్సరంకూడ ఉత్తమ నటిగా ఆమే యెన్నికైంది.

ఆ సంతోషాన్ని పత్రికలవారితో పంచుకొనేందుకు 7వ తేది ఎగ్మూర్‌లో ఆమెభర్త నిర్మిస్తున్న కొత్తహోటల్లో తెలుగు, తమిళ ఇంగ్లీషు, కన్నడ, మళయాళ పత్రికల వారికి బ్రహ్మాండమైన పార్టీ యిచ్చింది. ఉత్తపార్టీకాదు-వెట్‌కూడవుంది. తమిళ నాడులో ప్రొహిబిషన్ లేదుగదా! వీర్బాటిల్సు ఘనంగా జరిగాయి. ముందుగా విజయ ప్రభుత్వానికి, పత్రికలవారికి, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పింది. అందరితో కులాసాగాకబుర్లుచెవుతూ, రాత్రి11గంటల వరకూ గడిపి సెలవుతీసుకొని వెళ్ళిన విజయ మేనర్సు అందరి అభిమానాలకు పాత్రమయ్యాయి.

—

నొప్పులకు, జలుబులకు
బాలాజీ బ్రాండు
బామాయిలును
ఎల్లప్పుడు వాడండి.
అన్ని ఫ్యాన్సీషాపులలోను దొరకును.

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట – నెల్లూరు.

ప్రశ్నోత్తరావళి

ప్రశ్నోత్తరావళి : పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి.
కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాస్–17.

ఒ. అరుణకుమార్ నెల్లూరు

ప్ర: శరత్ నవల 'విరాజ్ బహూ'ను కొద్దిగా మారిస్తే 'రామాలయం' అయింది. అవునా?

జ: ఆధారం మాత్రం అదే!

జి. వి. రమణయ్య నెల్లూరు

ప్ర: నాగేశ్వరరావు ఒక సంవత్సరం సినిమాల్లో నటించనన్నారా?

జ: నాతో అనలేదు. పైగా ప్రజలు ఆదరిస్తుండగా యెందుకు విరమించుకోవాలి అన్నారు.

ఎల్. సుధాకరరెడ్డి కావలి

ప్ర: 'మిడతంభొట్లు'తో పద్మనాభం చిత్ర నిర్మాణం మానుకోమనండి. బాగుపడ్తాడు.

జ: మానుకోడు; కానీ 'మిడతంభొట్లు' లాంటిది తీయడు. నాగేశ్వరరావుతో భారీయెత్తు చిత్రం తీయాలనే సన్నాహంలో వున్నాడు.

చిరంజీవి విజయవాడ

ప్ర: శ్రీశ్రీపై మీ అభిప్రాయం?

జ: మహాకవే! కాని ఈనాటి ఆయన కవిత్వాన్ని సమర్థించను.

ఒ.కె.కె. చెంచయ్య నెల్లూరు

ప్ర: ఇటీవల కృష్ణ చిత్రాలు చెత్తగా వుంటున్నా, మన నిర్మాతలు అతన్నే బుక్ చేస్తున్నారు! నిర్మాతలా, ప్రేక్షకులా గ్రుడ్డివాళ్ళు?

జ: ప్రేక్షకులు గ్రుడ్డివాళ్లు కాదని అచిత్రాలు రుజువు చేస్తూనే వున్నాయికదా!

అన్వర్ బాషా ఉదయగిరి

ప్ర: 'పేదలబ్రతుకు' ఫెయిలైతే విఠలాచార్య పరిశ్రమనుండి విరమించు కొంటానన్నాడట. దర్శకుడుగా విరమించుకొంటాడా; నిర్మాతగానా?

జ: ఎట్లావిరమించుకొన్నా ఆయనకు బాధలేదు.

డి. శ్రీనివాసులురెడ్డి మైపాడు

ప్ర: జగ్గయ్య దర్శకత్వంలో ఎన్.టి. రామారావు హీరోగా నటిస్తాడట. ఆ చిత్రం పేరు?

జ: 1972 ప్రణాళికఅది. ఈలోగా జగ్గయ్య యస్. యస్. లాల్ దర్శకత్వంలో ఒక చిత్రానికి సారథ్యం వహిస్తున్నారు. అందులో జగ్గయ్య ద్విపాత్రాభినయం! అదొక కొత్తతరహా చిత్రం.

ఎస్. సుధాకరరావు కావలి

ప్ర: నంది అవార్డులపై మీరు చేసిన నిష్పాక్షిక విమర్శవల్ల కొందరి కళ్ళయినా తెరుచుకొన్నాయా?

జ: ప్రభుత్వం సంగతేమోగాని, మీలాంటి పాఠకులు, పరిశ్రమలోని కొందరు నన్నభినందించారు.

బి. మోహనరావు ఈపూరు

ప్ర: నటుడు రమణమూర్తికి ఎందువల్ల అవకాశాలు రావటంలేదు?

జ: రమణమూర్తి పాపం దురదృష్టవంతుడు. 'అమాయకురాలు'లో నటిస్తుండగా షూటింగుకు కడప వెళ్ళి, కారు ప్రమాదంలో కాలు విరగగొట్టుకొన్నాడు. కాలు తీసివేయాల్సి వస్తుందనుకొన్నారు. కాని అదృష్టవశాత్తు బయటపడి, కర్రసాయంతో నడుస్తున్నాడు. నాటకాలు ప్రదర్శిస్తూనే వున్నాడు.

ఏ. వెంకటేశ్వర్లు దంపూరు

ప్ర: 'మట్టిలో మాణిక్యం' విజయవంతమైన తర్వాతకూడా భానుమతిని ఏ నిర్మాత తీసుకొనక పోవడానికి కారణం?

జ: చలం గుండె ధైర్యం అందరికీ లేకపోవడమే!

ఎల్. కె. రావు గిరిడి, బీహార్

ప్ర: ''కనరాని బంపులన్నీ... చూశానే''! కనరాని వంటూనే ఎట్లా చూశాడండీ?

జ: 'కనరాని' అంటే 'ప్రసవించరాని' అని అర్థం కాబోలు. లేక ఎక్సరే కళ్ళతో చూశాడేమో!

కృష్ణమాచారి దేవరకొండ

ప్ర: నంది అవార్డుల్లో బి. ఎన్. రెడ్డికి మూడవ బహుమతి యిచ్చి అవమానపరచారన్నారు. బి. ఎన్. రెడ్డి అందుకే ఆ ఫంక్షనుకురాలేదనుకొంటాను. మీరు మంచి విమర్శ చేశారు.

జ: థాంక్స్. బి. యన్. రెడ్డి హైదరాబాద్ వెళ్ళి, మూడో బహుమతి స్వయంగా అందుకొని, ప్రభుత్వ నిర్ణయాన్ని మన్నించారు. అది ఆయన సంస్కారానికి నిదర్శనం.

మలిసెట్టి ప్రసూన ఆత్మకూరు

ప్ర: 'ప్రేమనగర్'ను విషాదాంతం చేసేందుకు ఓక్మాన్ విషం త్రాగిన తర్వాత అంతసేపు పాటపాడించి, ఆపరేషన్ చేసి, బ్రతికించారు; అంతకన్నా భగ్న హృదయుడై ప్రేమనగర్‌ను చూచి ఆవేశంతో పాటపాడిన తర్వాత, విషం త్రాగబోయేముందు లత వచ్చి, విషం సీసా లాగేసినట్టు చూపివుంటే బాగుండేదికదా?

జ: మీలాంటి ప్రేక్షకులకున్న లోకజ్ఞానం నిర్మాత, దర్శకులకు లేదు. ఏంచేస్తాం! వాళ్ళ చిత్రాలు తీయాలిగాబట్టి తీస్తున్నారు; మనం చూడాలిగాబట్టి చూస్తున్నాం!

ఎం.ఆర్.కె. రెడ్డి కరేడు

ప్ర: తమిళంలో 'ప్రేమనగర్'ను డ్రాటిడీ చేస్తారట. నిజమేనా?

జ: కావొచ్చు. ఎందుకంటే శివాజీని అది థంగా చూడడానికి ఆయన అభిమానులకు అభిమానం అడ్డంరాదు.

టి. కృష్ణమూర్తి తెట్టు

ప్ర: తమిళ చిత్రం 'రిక్షాకారన్' తెలుగులో తీస్తున్న 'రిక్షా రాముడు' ఏకకేనా?

జ: అవును.

కె. రామయ్య ఇస్కపల్లి

ప్ర: ఐదుగురు పురుషులు, ఒక స్త్రీ 'బ్యాండిట్స్ ఇజరోమ్' అనే చిత్రం 28 సార్లు చూచి, బ్యాంకు దోపిడీ చేయడం నేర్చుకొని, యిటీవల చిత్తరంజన్ స్టేట్ బ్యాంకులో 19 లక్షలు దోచుకొన్నా

—కారవ 11 వ పేజీలో

నెల్లూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

E. P. 91 of 68 O. S 146 of 66

శ్రీరెడ్డి సుధాకర చిట్‌ఫండుకంపెనీ పార్ట్‌నర్లు 1. చలమల కొండారెడ్డి 2. సూరి రమణారెడ్డి వగైరా —వాదులు.

ములుమూడి కోదండరామిరెడ్డి - ప్రతివాది.

పైనెంబరున ప్రతివాదికి తాలూకు షెడ్యూలుదాఖలా ఆస్తి 27-12-71 తేదిన బహిరంగముగా యాలం జరుపబడును. పాటలు పెట్టదలచుకొనువారు కోర్టుకు హాజరై పాటలు పెట్టుకొనవచ్చును.

ఆస్తి షెడ్యూలు: నెల్లూరు డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్ యిలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రరులో చేరిన నెల్లూరుతో౯ బిట్ 1 మూలపేటలో కొండదిబ్బవీధిలో ప్రతివాదికి హక్కు అనుభవముగల వార్డు నెం. 20 కు డోరు నెం. 62 కు పెంకుటిల్లు 18 అంకణముల పెంకుటిల్లు 11½ అంకణముల ఖాళీ స్థలము మొత్తం 29½ అంకణములు హద్దులు: [తూ] సిరిరామయ్య యిల్లు [ప] వల్లూరు రోడ్డు [ద] మోహాన వెంకయ్య యిల్లు [ఉ] తుంగ మనోరమ్మ యిల్లు. కోర్టువారు నిర్ణయించినపాట రూ. 15000.

—కాసరం రామారావు అడ్వకేటు.

కావలెను

ప్రెస్సులో కంపోజింగు పనినేర్పుకొనుటకు చదువుకున్నకుర్రవాళ్ళు కావలెను. నెల్లూరి వారయితేనే మంది. స్థయిపండు యివ్వబడును.

మేనేజరు – జమ్మిరైతు,
నెల్లూరు.

CAR FOR SALE

1966 Ambassador Car in good condition.

Contact:
ATHIVARAPU SRINIVASULU REDDY,
Madarajagudur,
Nellore Tq.

నెల్లూరు Ist. అడిషనల్ డి॥ ముం॥ కోర్టులో

O. S. No. 330 of 71

పొన్నూరు రాములు —వాది.

1. గంగిశెట్టి రామయ్య వగైరా —ప్రతివాదులు.

ఈ నెంబరు వాది, ప్రతివాదులపీద చేసిన దావాలో 1-వ ప్రతివాది గంగిశెట్టి రామయ్యకు దావా నోటీసు నిమిత్తం 24-11-71 తేదికి వాయిదావేసియున్నారు. అందువిషయంలో 1-వ ప్రతివాదికిగల అక్షేపణ వాయిదారోజు పగలు 10 గంటలకు మీరై తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించబడును.

—అల్లాడి సుబ్రహ్మణ్యం,
వాది అడ్వకేటు.

కందుకూరు సబార్డినేటుజడ్జి కోర్టులో

E P 76 of 71 S. C. 317 of 68

బొడ్డు నరసింహం —వాది.

పారా చంద్రయ్య —ప్రతివాది.

యాలం ప్రకటన: ఈ క్రిందికనువరించిన ప్రతివాది తాలూకు స్థిరాస్తిని ప్రైకోర్టు వారియెమట 18-1-72 తేదినాడు పగలు 11 గంటలనుండి యాలం చేయబడును. పాడదలచినవారు వచ్చి పాటలుపెట్టుకొనవచ్చును.

అస్థివివరం: ఒంగోలు తిల్లా కందుకూరు తాలూకా, కందుకూరు సబ్‌రిజిస్ట్రారు లో చేరిన నందనవనం గ్రామంలో

1. పట్టా నెం. 17, దాఖలా కోరుమెట్టు సర్వే నెం. 345 రు, యు 12-32 ట్టలో యు 1 00 కు హద్దులు: [తూ] కొమ్మల పాటి దినకొండయ్య భూమి [ద] యావన కొండయ్య వగైరాల భూమి [ప] పెండెల నరశింహంభూమి యా లోని యు 1-00 సరియగు హె. 0.405.

(2) సదరు సబ్‌రిజిస్ట్రరులో చేరిన కలిక వాయి గ్రామంలో నె 140 రు పట్టా కోరుమెట్టు సర్వే నె 297/1 రు యు 21-85 ట్టులో యు 1-13 ట్టుకు హద్దులు: [తూ] బండి వెంకటనరశింహం భూమి [ద] బండి వెంకయ్య వగైరాల భూమి [ప] పొలిమేర [ఉ] తన్నీరు శింగయ్య భూమి యాలోని యు 1-13 ట్టు, 0.468 హెక్టారులు కుల్లు 2 అయిబములుకలిసి యు 2-13 ట్టు యా అస్తిని ప్రతివాది 4000 రూపాయలకు నెల 1-కి నూటికి రూ. 0-50 వడ్డిలెక్కను 3 సంవత్సరములకు ఒక తిర్పుప్రకారము 26-2-65 తేదిన ఈ వాది అనగా బొడ్డు నరసింహం పేరటికి వ్రాయించియిచ్చివుండే రిజిష్టరు చూపుడాయకం దస్తావేజు అసలు పొయిదాలుకు బండి వాదిక్రయం రూ 500 అమీనాక్రయం రూ 1000 లు.

Subject to Mortgage.

—శింగంపల్లి రామమూర్తి, ప్లీడరు.

నిమ్మ చెట్టు పెంపకం

(4 వ పేజీకొరవ)

దున్నవలెను. చిట్టు కంచవేసి సిద్ధముగా వుంచవలెను. తోట వేయుటకు షుమారు నెలరోజులు ముందుగానే గుంటలు 2½అ. × 2½ అ. × 2½అ. కొలతలలో 20అ. దూరములో త్రవ్వవలెను. ఆవిధముగా త్రవ్విన గుంటలను సారవంతమైన చెర్వువట్టితో నింపవలెను. వర్షములకు గుంటలలోని మట్టి బిగియును. వర్షాకాలము గడచినమీదట డిశంబరు, జనవరి మాసములలో గుంటలమధ్య మొక్కలను నాటవలెను. చిమ్మ్కచుట్టు మట్టిరి అదమవలెను. వర్షములు ఎక్కువగా యున్నపుడు నాటరాదు. బడ్డచుట్టు నాటునపుడు, బడ్డదూమి పైభాగమున వుండునట్లు నాటవలెను. మొక్కకు ఇరువైపులు రెండు వుల్లలునాటి సపోర్టువుంచిన గాలికి మొక్కకదలక వేరు త్వరలో స్థిరపడును. పాదులలో ఎండు ఆకు, చత్తయుంచిన పోసిననీరు త్వరగా ఆవిరికాదు. నీరు అవసరమునుబట్టి పోయవలెను. ఎట్టి పరిస్థితులలోనూ పాదులలో తేమలేకుండా చేయరాదు. వర్షాకాలము పాదులలో నీరు నిల్వవుంచక బయటకు పోవు మార్గము చేయవలెను. పాదులలో మొక్క మొదలు నుండి వెలుపలకు పిట వాలుగాచేసిన పై యిబ్బంది వుండదు. భూమి కి 1½ అ. నుండి 2 అ. వరకు కాండముపైవన్ను నీరుకొమ్మలు ఇతర చిన్నకొమ్మలను కత్తిరించి తొలగించవలెను. క్రమముగా మొక్కలపై కనబడు ఎండుకొమ్మలు, తెగుళ్ళు తగిలిన కొమ్మలను కత్తిరించి మొక్కను ఆరోగ్యముగా నుంచవలెను. తోటలో అచ్చటచ్చట కొన్న మొక్కలు పైకిరాక పెరగక కావుంవ్వవు. అట్టివానిని రెండవపీకే తొలగించి వాటి స్థానమున ఆరోగ్యమైన మొక్కలను నాటవలెను. ఆవిధముగా చేసిన తోటలోని అన్నిచెట్లు శక్తివంతముగా కాపు ఇయ్యగలవు.

నాటిన మొక్కలు స్థిరబడి క్రొత్తకొత్త ఆకులు వచ్చిన తరువాత భూమిలోదున్ని కలుపు వగైరా తీసివేసి పాదులు చేయవలెను ఎండినకొమ్మలు కత్తిరించి తోటను సుద్దిగా యుంచవలెను. నాటిన మొదటి సంవత్సరము భూమిని లోతుగాదున్నిన, భూమిలోని మోళ్ళు వగైరాలోయి భూమి గుల్లబారును. మొక్క చుట్టుకూడా 6 అం. నుండి 12 అం. లోతు మొదటి సంవత్సరము త్రవ్వి తదుపరి సంవత్సరములలో లోతు త్రవ్వకాలుమాని, వేళ్ళకు తగులకుండా తేలికగా భూమిని కలియచెట్టవలెను. ఆ విధముగా చేయని యెడల ప్రేళ్ళు దెబ్బతిని తద్వారా తెగుళ్లు ఆశ్రయించును. తేలిక త్రవ్వకాలు, కలుపు మొక్కలు తీసివేయుట మొదలగు పనులు తప్పనిసరిగా చేయవలసియుండును. మల్చింగువలన పేసవిలో పాదులలో తేమ ఆవిరి కాకుండా కాపాడును. చెట్టుకు కావలసిన నీరు సకాలములో పెట్టవలెను. తజనక (Lovanthus) మొదలగుపారము పీల్చేడి మొక్కలు (parasites) చెట్టు పై కన్పించిన వాటిని వెంటనే తొలగించవలెను. తోట కావు అయినమీదట మరియొక పర్యాయము ఎండకొమ్మలనుకత్తించిందిమొదలుకు బోర్డోపేష్ట వ్రాయవలెను.

ఎరువుల వాడకము

పిండికొద్ది రొట్టె అస్సుట్లు చెట్టుకు ఎంత బలము ఇచ్చిన అంతకావు కాయుననుటలో సందేహములేదు. చెట్టు కాపుకాలములో, తదితర సమయములలో ఎరువులు తగు మోతాదులో వేయుట అవసరము. లేత వయస్సు మొక్కలు బాగా దృఢముగా పెరిగివిష్యత్తులో హెచ్చుకావుసిచ్చుటకు ఎరువులు వేయుట దాలా ముఖ్యము. కావు నిచ్చు చెట్లకు, వయస్సు మళ్ళిన చెట్లకు కావువలన లేక వయస్సుమళ్ళుటవలన చెట్టు నిరసమును తొలగించుటకుకూడా ఎరువులు వాడవలెను. సరియైన మోతాదులో పై అవసరమునుబట్టి ఎరువులు వాడకుండిన యెడల చెట్టు పెరుగుదల తగ్గి క్రమేపీ కృశించి, క్షీణించుట సంభవించును. (Decline) మరియూ అన్నిరకముల తెగుళ్ళకు గురియైన చెట్టు చనిపోవును. (Dieback) అనుభవం బట్టి రైతు సరియైన మోతాదులో ఎరువులు వేయుటలేదు. ప్రతి సంవత్సరం కాపు తీసుకొని దానిని కత్తిరి చేయుటకు ఎరువులు వాడుటలేదు. పెక్కు కాపుల వలన చెట్టు అలసి ఆరోగ్యము క్షీణించుట అందరికి తెలిసిన విషయమే, గాన సరియైన పోషక ఎరువుల వాడకము, నస్యరక్షణ చెట్టుకు యెంతయో అవసరము. నేటి రైతాంగము నిమ్మచెట్లకు కావలసిన ఎరువుల (N. P. K) నత్రజని, భాస్వరం, పొటాషు అనుపాతములమ్ము రసాయన ఫలితాలనుబట్టి తెలుసుకొనుట దాలా ముఖ్యము. సేంద్రియపు రసాయనకపు ఎరువులు 2, 3 మోతాదులలో కొత్త చిగురు వుప్పించు కాలములో వాడవలెను. తొలకరి వానలకు తోటల త్రవ్వకాలు, ఎరువులు వేయుట చేయదగును. వేసవిలో రసాయనిక ఎరువులువాడక, వర్షముల ముందువాడిన భూమిలో బాగుగా కలిసి చెట్టుమొదలున 6½అ. నుండి 12అం. చుట్టు వదలి ఆకుసిద వడువరకూ చల్లి పార లతోగాని తొలికలతోగాని తేలికగా తవ్వుటకము చేయవలెను. నాలుగు ఐదు సంవత్సరముల కొక పర్యాయము సున్నము ఎరువులు వాడవలెను. సరియైన మోతాదులో పై అవసరమునుబట్టి ఎరువులు వాడకుండిన యెడల చెట్టు పెరుగుదల తగ్గి క్రమేపీ కృశించి, క్షీణించుట సంభవించును. (Decline) మరియూ అన్నిరకముల తెగుళ్ళకు గురియైన చెట్టు చనిపోవును. (Dieback) అనుభవం బట్టి రైతు సరియైన మోతాదులో ఎరువులు వేయుటలేదు. ప్రతి సంవత్సరం కాపు తీసుకొని దానిని కత్తిరి చేయుటకు ఎరువులు వాడుటలేదు. పెక్కు కాపుల వలన చెట్టు అలసి ఆరోగ్యము క్షీణించుట అందరికి తెలిసిన విషయమే, గాన సరియైన పోషక ఎరువుల వాడకము, నస్యరక్షణ చెట్టుకు యెంతయో అవసరము. నేటి రైతాంగము నిమ్మచెట్లకు కావలసిన ఎరువుల (N. P. K) నత్రజని, భాస్వరం, పొటాషు అనుపాతములమ్ము రసాయన ఫలితాలనుబట్టి తెలుసుకొనుట దాలా ముఖ్యము. సేంద్రియపు రసాయనకపు ఎరువులు 2, 3 మోతాదులలో కొత్త చిగురు వుప్పించు కాలములో వాడవలెను. తొలకరి వానలకు తోటల త్రవ్వకాలు, ఎరువులు వేయుట చేయదగును. వేసవిలో రసాయనిక ఎరువులువాడక, వర్షముల ముందువాడిన భూమిలో బాగుగా కలిసి చెట్టుమొదలున 6½అ. నుండి 12అం. చుట్టు వదలి ఆకుసిద వడువరకూ చల్లి పార లతోగాని తొలికలతోగాని తేలికగా తవ్వుటకము చేయవలెను. నాలుగు ఐదు సంవత్సరముల కొక పర్యాయము సున్నము యకరానికి 1 నుండి 2 టన్నులు భూమిపై చల్లుట మేలు. ఆవిధంగా చేసిన భూమి అభివృద్ధిచెంది సక్రమముగా రసాయనిక వర్యాలు జరుగును. చెట్టు పెరిగినపుడు ఆకులపై చిన్న తరహా ఆహారలోపములు కానవచ్చును. (Micronutrients) అవ్యక్తు జింకుసల్ఫేటు, మాంగసిను, ఫెర్రస్‌సల్ఫేటు, కాపర్‌సల్ఫేటు, బోరాక్, బోరాక్సు వగైరామందులు తగుపాళ్ళలో కలిపి చెట్టు చిగుర్చుకాలములో ఆకులపై పిచికారి చేయవలెను.

నస్యరక్షణ

పెక్కుమందిరైతులుసకాలములోనిమ్మతోటలపై నస్యరక్షణ చర్యలు తీసుకొనుటలేదు. ఈ విషయములో ఏమాత్రము అశ్రద్ధ చేసిన చెట్టుయొక్క పెరుగుదల ఆగిపోవును. మరియూ క్షీణించుట తటస్థించును. తెగుళ్ళలో వేరుకుళ్ళు తెగులు (Die Back), జంకకారుట (Gammosis), పండ్లుకుళ్ళుట (Fruit rot), బొబ్బర (లేక) గజ్జి (Canker), ఆకుముడత (leaf miner) ముఖ్యమయినవి. వీటి నివారణకు సకాలములో తగుచర్యలు తీసుకోవలెను. ప్రతి సంవత్సరము వర్షాకాలముముందు, జనవరి లేక ఫిబ్రవరి మాసములలో నస్యరక్షణ కార్యములు అవలంబించుట ఉత్తమము. బోర్డోపేష్ట చెట్టు కాండమునకు 2 అడుగుల ఎత్తువరకూ పూయుటవలన జంకకారుట అరికట్టవచ్చును. ఎండుకొమ్మలు వగైరా కత్తించి నమీదట 1% బోర్డో మిశ్రమము చెట్టుపై పిచికారు చేయుటవలన గజ్జి (Canker) ఇతర బాలతెగుళ్ళు నివారించవచ్చును. మరియూ 50% టి హెడ్‌సి. మందుపట్టిన ఆకునుడుత పోవును. పై మందులు కాపు ముందు, కాపు అయిన తడువరి కొత్త చిగురు వచ్చేముందు వేయుట ఎంతో అవసరము. తెగుళ్లు కనుపించకపోయినమాపక్షి సంవత్సరము ముందుల వాడకము వలన వ్యాధులు పోకుండా అరికట్టవచ్చును.

ఇతరములు

సాధారణముగా రైతులు నిమ్మతోట కాపును వ్యాపారులకు ముందు ఇచ్చేవరకు. అట్టి పరిస్థితులలో గుత్తకు తీసుకొన్న వ్యాపారులు కాయలు కోయుటలో శ్రద్ధవహించరు. ఇష్టమువచ్చినట్లు కొమ్మలతో కాయలు కోయుట, మరియు సిబ్బందులు లేకుండా కొమ్మపైకెక్కి కాయలుకోయుట వలన కొమ్మలు ఇరుగుట సంభవించును. అధిక కాపుగల క్రింది కొమ్మకు సపోర్టు వుంచిన కొమ్మలు విరగకుండా యుండును. మరియూ కాయలుకోయునపుడు గిచ్చెలు తప్పనిసరిగా వాడవలెను. ఒక వేళ కొమ్మలు విరిగినపుడు వాటిని శుద్ధముగా నరికి, గాయమునకు బోర్డోపేష్ట వ్రాయవలెను. పై విషయములలో జాగరూకత వహించిన చెట్టు గాయపడకుండా నివారించవచ్చును.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీకొరవ)

రట. దేనికు దోహదమిచ్చేయిటువంటి చిత్రాలను మనప్రభుత్వం బహిష్కరించవచ్చుగదా!

జ: క్రైమ్ చిత్రాలను బహిష్కరించడం చాలా అవసరం. కానీ అవితెలుగుతోపాటు దిగుమతి అవుతున్నాయి!

కె.వి.ఎస్. సుధ కనిగిరి

ప్ర 'అదృష్టజాతకుడు'తో దురదృష్టజాతకులైన హేమాంబరధరరావు తర్వాతి చిత్రంలో హీరో అవరు?

జ: కృష్ణ అట!

బి. వారిజ నెల్లూరు

ప్ర: 'నేనూమీనే'లో విశ్వనాథమూరు నాలుగు నెలలు జడ్డిగా పదవిలో వున్నంత మాత్రాన్నే అయన్ను ప్రజలంతా జడ్డిగారంటూ పొగడ్తారు. అంతలోనే అంత పాపులర్ అయ్యాడనుకోవాలా?

జ: వీం-కాకూడదా?

ఏస్సా నెల్లూరు

ప్ర: 'రారాజు' చిత్రనిర్మాణం యస్వీరంగారావు విరమించుకొన్నట్లేనా?

జ: విరమించుకోలేదు. కానీయువ్వడాయన సహకరిస్తున్న క్రైమ్ చిత్రాలే విడుదల కాలేదే!

పి. రామచందర్ కలువాయి

ప్ర: 'ప్రేమనగర్' చిత్రంలో చూపినట్టు విమానాల్లో త్రాగుకారా? అంత అహంకారం గల లత వీరహోస్టెస్‌గా ఎలా పని చేయగలదు?

జ: విదేశాలకు వెళ్ళే విమానాల్లో డ్రింక్ యిస్తారు. కాని ఎవరూ అట్టా వద్యాలు పాడరు! వీరహోస్టెస్ అయినంత మాత్రాన అహంకారం వుండకూడదని యెక్కడుంది?

ఎం. సూర్యమోహన గద్వాల

ప్ర: కళలో పట్టభద్రులంకేకున్నా, ద్వంద్వార్థంగల పాటలతోనే 'దసరాబుల్లోడు' శతదినోత్సవాలు జరుపుకొన్నదంటే—కారణం ప్రేక్షకుల సెన్స్‌ఆఫ్‌హ్యూమోహమేనంటారా?

జ: కళ లేకపోవటమేం? ఉంది. అయితే యింటర్‌టైన్‌మెంటు ఎక్కువైతే కాబట్టి అది కనపించలేదు. ప్రేక్షకులు కావాలనుకొన్నవస్తి నమపాళ్ళలో వున్నాయి గనుకే జయవంతమైంది.

మన పరిశోధనలు

(4వ పేజీకొరవ)

మనచుట్టూవున్న ప్రకృతి జనరులను అధ్యయనంచేసి సిద్ధాంతికరించి అన్వయించుకొంటామనే అనక్తికనవడదు, ఆ అనక్తిని ప్రేరేపించే వాతావరణమూలేదు. ఆ application పొత్తిగాలోపించిపోయింది. అందుకనే మనవి పనలేని చదువులై పొయ్యాయి.

80 పిళ్ళకుంచీ వర్ధిల్లుకూవున్న మైకా పరిశ్రమనే తీసుకొందాం – ఎన్నోగనులు, ఎందరో మహానుభావులు మైకాలోకొచ్చి చరిత్ర సృష్టించి వెలుగువెలిగి అరిపొయ్యారు, దేశానికి ఎంతో విదేశీద్రవ్యం ఆర్జించిపెట్టారు. లక్షలు కోట్లు సంపాదించారు, ఖర్చుపెట్టారు, ఎంతో మెషినరీ, ఎందరో కార్మికులు కుదురుకున్నారు. దేశ దేశాలకు ఎగుమతులు, వ్యాపారం, పన్నులు, పన్నుల ఎగవేతలు, విలాసాలు, వినోదయాత్రలు, లావాదేవీలు– వీటిమూలంగా జనరేట్ అయిన ఎకనమిక్ యాక్టివిటీ-నెల్లూరుజిల్లావయి వీటిప్రభావం ఏమిటి?దీనభూమికవేమిటి?ఇవ్వడీపరిశ్రమ ఏ దశలోవుంది? ఎదుర్కొంటున్న సమస్య లేమిటి?–అని ఈవిధంగా అధ్యయనిక్‌గా ఎంత స్టడీచేయవలసివుంది? అసలు పరిశ్రమదారులకు ఈదృష్టి లేకపోయినా అకడమీషియన్స్ అయినా దీనిని తొలిపోయారా? మన యూనివర్సిటీల్లోవుండే జియాలజిస్టులకూ, ఎకనమిస్టులకు, చరిత్రకులకూ ఇది పట్టలేదు. ఏళ్ళపాడుగా వున్న ప్రత్యక్ష సమస్యలపై దృశ్యాలపై సంవదలపై వాళ్ళదృష్టి లగ్నంకాదు. ఈ రకమైన రీసెర్చ్‌స్టడీస్ మనదృష్టిలో ప్రాధాన్యమైనవి కాకుండాపొయ్యాయి. మనవిద్య శిక్షాకి శిక్షం, ప్రసాదానికి ప్రసాదమైపోయింది. ఈనాటికీ నెల్లూరు మైకాపరిశ్రమపై దృష్టిసారించిన 'అకడమీషియనూ' లేడు, దీనిపై చెప్పుకోదగిన ఒక్క థీసిసున్నగాని సిద్ధాంత వ్యాసంగాని వచ్చిందీలేదు. మన యూనివర్సిటీలు ఈ రకం అధ్యయనాలను, పరిశోధనలను ఎందుకు ప్రోత్సహించడంలేదు? దాని శోచనీయమైన విషయం ఇది. ఈ రకమైన ప్రాంతీయమైన జాతీయమైన అధ్యయన అనక్తులు ప్రేరేపించలేని యూనివర్సిటీలు, కాలేజీలు వుండీవొకటే, లేకవొకటే-'వైట్ ఎలిఫెంట్స్'వలె వీటినిమేపడమూదండగే.

ఉదాహరణకు మ॥ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైన్సు పరిశోధనలంటే చాలాడబ్బు కావాలంటారు పోనిండి, హ్యూమానిటీస్‌లో పరిశోధనలకుకూడా పెద్ద ప్రోత్సాహకరంగా వుండడంలేదు. పిహెచ్. డి. కి రిజిస్టర్ చేసుకోవాలంటేనే ఎన్నో తతంగాలు, ఎన్నో నిర్బంధాలు. పదేళ్లు లెక్చరర్లుగా పనిచేసినవారుకూడా పిహెచ్. డి. కి రిజిస్టరు చేసుకోవాలంటే సవాలక్ష నిర్బంధాలు, నానారకాలరిజల్ట్స్, పరిక్షలుపెట్టి అష్టదిగ్బంధనం చేసారు. ఈ దారుణాన్ని భరించలేక, వి. కె. డబ్లు కాలేజి హిస్టరీ లెక్చరర్ పద్మావతమ్మ ధార్వార్ యూనివర్సిటీకి వెళ్ళి అక్కడ ప్రొఫసర్ దీక్షిత్‌గారిక్రింద రిజిస్టరు చేసుకున్నది. అట్లనే వి. ఆర్. కాలేజి చరిత్ర అధ్యాపకులు సి. వి. రామచంద్రరావు కూడా దీక్షిత్ క్రిందనే చేస్తున్నాడు. వి. కె. డబ్లు కాలేజి ప్రిన్సిపాల్ అహ్మద్‌బీవీకూడా అయన పర్యవేక్షణలోనే 'నెల్లూరుచరిత్ర'పై పరిశోధించేందుకు వుద్యమించినట్లు తెలుస్తున్నది ఇదెక్కడి అన్యాయం? మనవాళ్ళు మన తిరుపతి యూనివర్సిటీలో రీసర్చి చేసేందుకు ప్రోత్సాహం దొరక్క ఎక్కడో ధార్వార్‌కు వెళ్ళవల్సిన అవస్థ ఏమిటి?

కావలికాలేజి లెక్చరరు కె. వి. రమణారెడ్డి పాలిటిక్స్‌కు చెందిన వారి అంశంపై పిహెచ్. డి. కి రచంగారు. ఇదిమాత్రం వెంకటేశ్వర యూనివర్సిటీక్రిందనే దొరికినట్లున్నది. అట్లనే చరిత్రశాఖ లెక్చరరు (కావలికాలేజి) రామకృష్ణమాచార్యులుకూడా 'ఆంధ్రోద్యమం'గూర్చి పరిశోధన ప్రారంభించినట్లున్నారు. వీళ్ళందరి కృషి సఫలం కావాలని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను ప్రస్తుతానికి.

మాటకచేరి

(5 వ పేజీకొరవ)

సరోజినీదేవి ఫోటో పటం
కట్టి పొగుడుతారు,
పండాద్రి నిర్మలంచే
భయంపుట్టి వొణుకుతారు''

శ్రీశ్రీ పాడిన తుది పయనం - తొలి విజయం అన్న గేయంలోని పంక్తులివి. 'సృజన' యింటర్‌వ్యూకు, నెల్లూరు పౌర హక్కులసభకు మధ్య దూరం రెండేళ్లు అంతలోనే శ్రీశ్రీ భావాలు యిట్లా పరస్పర వైరుధ్యంతో దర్శనమిస్తున్నాయంటే- ఇక పిరికిల్లో దేన్ని నమ్మాలి, దేన్ని త్రోసివేయాలి అనే మీమాంస ఆయన్ను అభిమానించే నాబోటి సామాన్యుడికి యెదురవడం సహజం! రెండేళ్ళక్రితం నక్సలైట్లలో తను చూచిన యేవగింపు, నిస్పృహలను యింతలో పోరాటంగా, విప్లవంగా మార్చివేసి-

''సిధాటికి ఆగలేరు, నీత్యాగం వృథాపోదు,
నీఆదర్శం ఎపుడూ నీతోనే ఆగిపోదు,
ఇది ప్రపంచపర్యాప్తం,
జనశక్తికి పరమావ్తం
ఈ పోరాటం అంతిమ
విజయంతోనే సమాప్తం''

అంటున్నాడు. వృథాపోతున్నవన్న జీవితాలనే 'నీత్యాగం వృథాపోదు' అని సమర్థిస్తున్నాడు! Infantile adventurism అని ముద్దుగా పిల్చినదాన్నే యిప్పుడు భుజాలమీద వేసికొనివచ్చి,

''బుద్ధితక్కువ గాడిదలకు
పాటాసియం సైనేడులు!
అభిమానులగుండెల్లో ఆరిపోని హైలైటులు''

అని సర్టిఫికేటు యిస్తున్నాడు; శెభాష్ అంటున్నాడు! రెండేళ్ళ క్రిందటి శ్రీశ్రీని ఆ మొదటిరకం వారిలో జమవేయాలంటే బాధగ వుంది!

దిగంబరకవుల ప్రస్తావనకూడావచ్చింది శ్రీశ్రీ వుపన్యాసంలో. వాళ్ళను శ్రీశ్రీ లోగడ పలుమార్లు దీవించివున్నా, 'సృజన' యింటర్‌వ్యూలోనే ఆయన అన్న మాటలు గమనించదగినవి. ''వాళ్ల నిజమైన కవులు. అయితే వాళ్ల కవితాశక్తుల్ని సరియైనమార్గంలో పెట్టలేక పోతున్నారు. వాళ్ళలోని unrest (అశాంతి)ని సరియైన మార్గంలో పెడితే బాగుంటుంది.'' ఈ మాటలు అన్నప్పటికి యిప్పటికి దిగంబర కవుల ధోరణిలో పెద్దమార్పు యేమీవచ్చినట్టు కనిపించదు. వాళ్ళు శ్రీశ్రీ చేసిన సూచనను ఆమోదించినట్టుగానీ, అనుసరించినట్టుగానీ కనిపించదు. తమదారిలోనే తాము పోతున్నారు. అయితే యీలోగా శ్రీశ్రీయే తనమార్గం మళ్ళించుకొని, దిగంబరకవుల ధోరణిలో రాజీపడి, వాళ్ళ అశాంతి సరైనమార్గంలో వ్యక్తమవుతుందని ఫిరాయించాడు.

1968 లో వి. ఆర్. కాలేజి సారస్వత సభలో దిగంబరకవులనుగూర్చి శ్రీశ్రీ- ''వీరి కవిత్వంలో కొన్ని అశ్లీలాలు దొర్లుతున్నా సహించవచ్చు'' నన్నాడు. ఆనాడు అవి 'అశ్లీలాలే'! కనుకనే కొంత మార్జిన్ యిచ్చి, అయినా ఫర్వాలేదు సహించవచ్చునన్నాడు. కానీ యిప్పుడా 'అశ్లీలా లను 'అస్పృశ్యవదాలు'గా వేషం మార్చివేశాడు. సమాజంలో కొందర్ని అస్పృశ్యులుగా వెలివేసినట్టే, భాషలోనూ కొన్ని పదాలను అస్పృశ్యంచేసి, వాడరాదని నిషేధించామని, వాటిని యథాతథంగా కవిత్వంలో పలికించిన దిగంబరకవులు నిజంగా ధన్యులని వేనోళ్ళ శ్లాఘించాడు!

ఇంకోచోట – ''బూతు పదాలతోతప్ప సమాజాన్ని తిట్టడం చేతకానిభాష తెలిం డింభకులు వ్రాసిన నగ్నకవిత్వాన్ని.... అని అడిగినదానికి శ్రీశ్రీ ''మీరందులో బూతుమాత్రమేచూశారు; నేను కవిత్వాన్ని చూశాను'' అని సమాధానమిచ్చాడు. అంటే, అసలు 'బూతు' అనేది వుందనీ, అది బూతేగానీ యిప్పుడు చెప్తున్న అస్పృశ్యతా వాదం కాదని అనుకోవల్సివస్తుంది.

మొత్తంమీద నాకొకటనిపిస్తుంది శ్రీశ్రీ వొక విధమైన Fear Complex లో వున్నాడు. నక్సలైట్లను సమర్థించకపోతే, తానూ నక్సలైటు కవినని చెప్పుకోకపోతే, తన వైఫల్య నైజానికి వాళ్ళెక్కడ ఎసరు పెడ్తారోననే భయం శ్రీశ్రీని ఆవహించిందా అని అనుమానం నాకు!

, , ,

నెల్లూరు పౌరహక్కుల మహాసభ ప్రస్తావన వచ్చింది గనక అందులో వుపన్యసించిన మరొక వక్త–కాశా జనార్దనరావును గూర్చి చెప్పాలని కుతూహలంగా వుంది. కాశా పాతసోషలిస్టు, విప్లవవాది. అతనిలో కేవలం వుద్రేకమేగాదు, గొప్ప సిన్సియరిటీ వ్యక్తపడుతుంది. మనలో గూడు కట్టుకొని పోయివున్న కొన్ని సంప్రదాయ బద్ధమైన అభిప్రాయాలను నిశితంగా విమర్శిస్తాడు, ఆలోచింప చేస్తాడు! అతని వుపన్యాసంలో స్వారస్యం ఎక్కడంటే ప్రతిదీ నాటకీయంగా చెప్తాడు! కళ్ళముందు వొక సన్నివేశాన్ని సృష్టిస్తాడు. ''ఇటుకలు నీవు పేర్చావు; సిమెంటు నీవు మోశావు; దంతులు నీవు ఎత్తావు; ఇల్లు నీవు కట్టావు. అయ్యగారు, అమ్మగారు వచ్చి కొబ్బరికాయ కొట్టి లోపలికి దయచేశారు. నీవు అంటరానివాడివని, లోపలికి రాకూడదని బయటికి గెంటేశారు.'' ఎంతగా హత్తుక పోయేట్టు, కళ్ళకు కట్టేట్టు వర్ణించాడో, నిశితంగా విమర్శించాడో చూడండి! ''మా ఊళ్ళో వరదలు వచ్చాయి; అంతా కొట్టుక పోయింది. సహాయం చేస్తున్నారని తెలిసి కలెక్టరు వద్దకు వెళ్ళాను. ఆయన నీకు ఇల్లుందా అన్నాడు; లేదన్నాను. పోనీ పొలం వుందా అన్నాడు; లేదన్నాను. మరి యెట్లాయ్యా! నీఇల్లు, పొలం మునిగిపోతేనే గాగ, లేకుంటే సహాయం చేసేందుకు నా టేబిల్‌మీద కాగితాలు లేవే అన్నాడు. అయ్యా, నాకు ఏమీలేవు; పూర్తిగా మునిగిపోయి వున్నా నన్నాను. అయితే మేమేమీ చేయలేమన్నాడు''–చూడండి యిందులో సున్నితమైన హాస్యం, దాని వెనుక అగాధంలాంటి ఆవేదన ఎలా మిళితం చేశాడో! అంత బక్కపేచని మనిషిలో యింతటి ఆవేశం ఎట్లా కాపురం చేస్తుందా అనిపించింది!

శ్రీశ్రీ న్యవటో వ్యాఖ్యానాల తర్వాత, కాశా వుద్రేక పూరిత వుపన్యాసం ప్రేక్షకులను చలింప చేసింది!

, , ,

'ఫిడేలు రాగాల డజన్' కవి పఠాభి కన్నడంలో నిర్మించిన 'సంస్కార' ఫాల్కే బహుమతి పొందడం నాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. రేపు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో 'సంస్కార'కు తగిన గుర్తింపు లభించక పోతే నేనాశ్చర్య చకితుల్లవుతాను; అగుణ నిర్ణేతలపై కోపోద్రిక్తులవుతాను. 'సంస్కార' గొప్పతనం గుర్తించడం సులభం; గుర్తించ లేక పోవడం అసంభవం.

సహారా ఎడారిలాంటి మన సినిమా రంగంలో 'సంస్కార' ఒక ఒయాసిస్! నాకొక సందేహం-కన్నడదేశం ఈ ఒయాసిస్సును చూడగలిగింది కాని – తెలుగు దేశమైతే భయపడి పారిపోయేదేమో! అప్పటికే మైసూరు ప్రభుత్వం ఆ చిత్రానికి ఎన్ని ముళ్ళ కంచెలు అడ్డం వేయాలో అన్నీ వేసింది. సెన్సారుబోర్డు సర్టిఫికేట్ యివ్వడానికి నిరాకరించింది. అందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక వుద్యమమే వుద్భవించింది. సెన్సారువారి ఆమోదముద్ర కోసం పఠాభి ఆరునెలలు నానాతంటాలు పడవలసి వచ్చిందట. అయితే అదీ వొక విధంగా చిత్రానికి పబ్లిసిటీ అయిందనుకోండి!

ఎక్కడో చదివాను - ఒక చిత్రం గొప్పదనం, ఫలానా అంశం బాగుంది అని చెప్పేందుకు వీల్లేక పోవడంలోనే వుంటుందట. సంగీతం బాగుంది, సంభాషణలు బాగున్నాయి - అని ప్రత్యేకించి చెప్తే అది మంచి చిత్రం కాదట. నిజమే, చెప్పదలచుకొన్న కథను సూటిగా, కళాత్మకంగా చెప్పేదానికి అన్నీ దోహదం కలిగించాలి గానీ అందులో ఏ ఒక్కటీ మించిపోకూడదు. 'సంస్కార'లో వేరేగా ఈలక్షణమే నన్నాకర్షించింది. అందులో పాటలులేవు; లేవన్న స్ఫురణే కలగదు. ఫోటోగ్రఫీ అత్యద్భుతంగా వుందన్న సంగతి చిత్రం చూస్తున్నంత సేపూ గమనించలేము. నేపథ్య సంగీతం సన్నివేశాలకు ఎంత బలాన్ని చేకూర్చుతున్నదీ కొట్టొచ్చినట్టు కనిపించదు. అన్నీ మిళితమైపోయి, ఒక మహాకావ్యం చదువుతున్న అనుభూతిని కలిగిస్తుంది 'సంస్కార'.

శాస్త్రాలు, ధర్మాలు, మంత్రాలు, ఆచారాలు - వీటికి అతీతమైనది, మనిషిని మనిషిని బంధించేది మానవత్వం. అది జీవితంలో దొరుకుతుంది. దాన్ని గుర్తించ గలగడమే సంస్కారం. ఒక మనిషి చనిపోతే, ఆ శవానికి దహన సంస్కార క్రియలు జరపడానికి అడ్డువచ్చే శాస్త్రాలు, వాటికంటి కళ్ళు మరల్చలేని సనాతనుల మూఢ విశ్వాసాలు- మనిషికి అవసరంలేదు. మనిషికి కావల్సింది ప్రేమ, సానుభూతి - అని నిరూపిస్తుంది చిత్రం. ఈ యితి వృత్తానికి పఠాభి చేసిన రూపకల్పన సహజంగా, సజీవంగా వుండడమే ఈ చిత్రం విశిష్టత.

సాధారణంగా మనచిత్రాల్లో నాయిస్ యెక్కువ. మాటలగుట్టలు పోయందే మన వాళ్ళు సన్నివేశానికి ప్రాణంపోయలేరు. 'సంస్కార'లో కథానాయకుడికి మొత్తం పదిపదిహేను మాటలకన్నా ఎక్కువలేవు. ముఖ కవళికలతో, ఫొటోగ్రఫీతోనే సగం కథ చెప్తాడు దర్శకుడు.

ఉదాహరణకు వొక్క సన్నివేశం గూర్చి చెప్తాను. ఆచార్య నదిలో స్నానం చేసి యింటికివస్తాడు; జబ్బుతో వున్న భార్యకు గంజి కాసిస్తాడు. ఇందులో అతనొక సనాతన ధర్మపరాయణుడని, అతని పట్ల అగ్రహారీకులకు మెనలేని గౌరవం వుందని యెస్టాబ్లిష్ అవుతుంది – ఒక్క మాటైనా లేకుండా!

ఇట్లా చెప్పుకుంటూపోతే యెంతైనా వుంది! ఈ చిత్రానికి మాటలువ్రాసి, ప్రధాన పాత్ర ధరించిన గిరీష్‌కర్నాడ్ రచయితగా, నటుడుగా అఖండప్రతిభను ప్రదర్శించాడు. పఠాభిసతీమణి శ్రీమతి స్నేహలతారెడ్డి 'చంద్రి'గా జీవించింది. ఆస్ట్రేలియన్ ఫిలింబోర్డుకు చెందిన టామ్‌కోవన్ యీ చిత్రానికి ఛాయాదర్శకుడు. అంతా ఔట్‌డోర్‌లోనే తీశారు. సనాతన తత్వానికి ఆలవాలమైన కన్నడ అగ్రహారంలో, అగ్రహారీకుల దైనిక జీవితాల్లో ప్రేక్షకుడూ భాగస్వామి అయిపోతాడు!

'సంస్కార' చిత్రనిర్మాణమంతా వొత్సాహికులతో సాగింది. వృత్తిరీత్యా కళాకారులైనవారు యిందులో చాలా కొద్దిమంది. అందువల్లనే బాక్సాఫీసు మంత్రాలు, సెక్స్ ఆకర్షణలు యీ చిత్రంలో కనిపించవు. నిజంగా జీవితాన్నే చూచినట్లు వుంటుంది. అందువల్లే 'సంస్కార' గొప్పచిత్రం! పచనపద్యాలనే దద్దుకర్రల్తో పందిస్పునడుము విరగదంతా నన్న పఠాభి, సంస్కార చిత్రంతో చిత్రరంగంలో అంత పనిచేశాడు. బాక్సాఫీసు చాందసమ్మూలాల తాట రేగగొట్టాడు!

జన్నవాడసమాధి

(5 వ పేజీ కొరవ)

అట్లాంటిదేమైనా అయివుండ వచ్చునా అనే అనుమానం కలుగుతుంది. కాని, యిక్కడ సమాధి మట్టితో చేసిన కుండ కాదు. కూజా ఆకారంలో భూగర్భంలోకి తొలిచి నిర్మించిన భూగృహంలా కన్పిస్తుంది. లోపల భాగంకూడా నున్నగావుంది.

అయితే ఇది కేవలం వొక సమాధేనా? కాదనిపిస్తుంది. సమాధే అయితే అంత శ్రద్ధగా, అంత నుద్దంగా తొలచ నక్కర లేదు. పనిగట్టుకొని నిర్మించినట్టు కనిపిస్తుంది. గుహలు తొలిచినట్టే జాగ్రత్తగా తొలిచారు. పైగా, లోపల గాలి, వెలుతురు బాగా వస్తుంది. లోపలికి ప్రవేశించేందుకు ద్వారంకూడా–మనిషి నిడివిగా వెళ్ళేంత వెడల్పువుంది. లోపలకు వెళ్ళిన మనిషి నిటారుగా నిలిచినా బయటి మనిషి చేదు కొంటేనేగాని బయటపడలేదు. ఇంత పకడ్బందీగా, జాగ్రత్తగా నిర్మించిన దాన్ని, అప్పటికప్పుడు మృతదేహాన్ని వుంచేందుకు త్రవ్విన సమాధిగా అనుకొనేందుకు వీల్లేదు. అందులో సన్యాసో, మరెవరో- చాలాకాలం నివసించి వుండాలి. ఆయనకు నివాసయోగ్యంగానే దాన్ని నిర్మించి వుండాలి. అక్కడే ఆస్వామి తపసు గివస్సు ఏమైనా చేసుకొని, జీవితపు సంధ్యా సమయమంతా గడిపి, అందులోనే కన్నుమూశాడేమో! అదే అతనికి శాశ్వత సమాధి అయిందేమో!

ఏమైనా – పురావస్తు పరిశోధనశాఖ చేపట్టి, దీని ఆద్యంతాలేమిటో తేలిస్తే బాగుంటుంది. ఉజ్జాయింపుగా రెండువందల సంవత్సరాల క్రితం సమాధి అయి వుండవచ్చునని తోస్తుంది. ఆ పురాణ శాస్త్రపరిశోధకులు పరిశీలించి, దాని వయస్సు - అంటే ఎంతకాలం కిందటిదో- తేల్చగలరు. శాస్త్ర జాగ్రత్తగా పరిశోధన జరిపితే 'జన్నవాడ సన్యాసి సమాధి' ఎన్ని విచిత్రమైన కథలు చెప్తుందో ననిపిస్తుంది.

ఉపాధ్యాయులు

(5వ పేజీకొరవ)

పట్టుకొని నెల్లూరు వీధుల్లో దిక్కుతోచక, దరికానక తిరుగుతున్నారు. వీరినిచూస్తే, వీరి దుస్థితిచూస్తే, వారి ఆవేదన ఆందోళన చూస్తే కడుపు తరుక్కుపోతుంది.

ఈ 36 మందిలో–15 మంది కోటకు, వింజమూరుకు 7 గురు, వెంకటాచలానికి 4 గురు; రాపూరు, బుచ్చిలకు చెరిఒకరు; సూళ్లూరుపేట, గూడూరు, పొదలకూరు, ఆత్మకూరు, కోవూరు, ఇందుకూరుపేటలకు తలా ఒకరు సరండర్ చేయబడ్డారు. కోట, వింజమూరు సమితిరాజాలు తమవద్ద ఖాళీలులేవని చెప్పారట; ఆ విషయం వ్రాతపూర్వకంగా ఇవ్వమంటే నిరాకరించారట; కోట రాజైతే ఆ విషయం జి. ప. కు చెప్పుకోమన్నాడట. సూళ్లూరుపేట పేరారెడ్డిగారు మాత్రం సుద్దంగా వ్రాసిచ్చేశారట. తక్కిన సమితుల్లో ఏమి జరిగిందో తెలియడంలేదు. వీళ్ళలో కొందరు కావలి ఎడవల్లి, కాగొల్లువారిపల్లెవంటి దూర ప్రదేశాలలో పనిజేస్తున్నారు. బాలిరెడ్డిపాలెంలో పనిజేస్తున్న ఒక టీచరును అక్టోబరు 27 తేది కావలి ఎడవల్లికి మార్చారు. అతను సంసారమంతా కదిలించుకొనిపోయి 30 తేది చేరాడు. నవంబరు 3 తేది– నిన్ను కోట సమితికి సరండర్ చేశాము అనే వుత్తరువొచ్చింది జి. ప. నుండి. జయ్యో మొర్రో అంటూ ఆ టీచరు మళ్ళి ఇంటికి చేరుకున్నాడు!

ఈ టీచర్లలో 10 మొదలు 20 సంవత్సరాల సర్విస్ వున్నవారున్నారు. తమ వద్ద చదువుకొని నిన్నమొన్న టీచర్లుగా చేరినవారు కంటిన్యూఅవుతూ, పోస్టులు లేవని మమ్ము తొలగించడంచూచి వాళ్లు నవ్వుతున్నారని ఈ టీచర్లు సిగ్గుతో తల వంచుకుంటున్నారు. ఈ టీచర్లను హైస్కూళ్ళకు తీసుకునేటప్పుడు, ఎలిమెంటరీ స్కూళ్ళలో వీరి సర్విసు పరిగణనకు తీసుకోబడింది. ఇప్పుడు హైస్కూలుసర్విస్ మాత్రం లెక్కకు తీసుకొని సరండర్ చేయడం జరిగింది. ఇది అన్యాయం. వాళ్ళ మొత్తం సర్విస్ పరిగణనకు తీసుకొని, వాళే వున్నవారిలో జూనియర్‌లు అయివుంటే, సరండర్ చేయడమో, ఇళ్ళకు తరమడమో జరిగివుంటే ఆక్షేపణలేదు. కాని వీళ్ళలో సగంకూడా సర్విస్‌లేనివారిని అట్టనేవుంచి, వీళ్ళను తీసివేయడమనేది అన్యాయం.

జిల్లాపరిషత్తు వుద్దేశ్యపూర్వకంగా చేసిందనలేము. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన సమితికి ఎక్కువమందిని సరండర్ చేశాడని, అది దావాలని చేశాడని – ఛేర్మెన్ మేగోరె మీద ఆపోహపడ్డారుకాని, అది నిర్హేతుకమైన విమర్శ అవుతుంది. ఏమంటే, ఏ సమితిలో వుండగా ఎంత మంది హైస్కూళ్ళకు తీసుకోబడ్డారో, అంతమందే ఇప్పుడు ఆయా సమితులకు సరండర్ చేయబడినారనేది ముందు వివరించిన అంకెలు తెలియచేస్తాయి. అంటే అనాడు అధికారంలోవుండిన ఛేర్మెన్, వైస్ ఛేర్మెను హైస్కూలు సీట్లు కోటాను ఎక్కువగా పంచారు కాబట్టి, ఇప్పుడు సరండర్ కోటాకూడా ఎక్కువగానే వచ్చింది. అంతేగాని, ఇప్పుడు వ్యతిరేకం కాబట్టి, కోటసమితి నెత్తిన ఎక్కువమందిని వేశారనడం యథార్థంకాదనిపిస్తుంది.

ఏమైనా ఈ 36 మంది నిరుద్యోగులుగా వీధుల్లో తిరిగేట్లు చేయడం అన్యాయం అవుతుంది. వారికి వెంటనే పోస్టుచూపించవలసిన బాధ్యత జి. ప. మీద, సమితుల మీద సమానంగావుంది. గోపాలకృష్ణారెడ్డి కూడా ఈ సమస్యనుగూర్చి సానుభూతితో ఆలోచిస్తున్నట్లేవుంది. తాన గారాని, లేక సమితి అధ్యక్షులందరిని సమావేశపరచి వొప్పించి సమష్టిగాకాని – ఈ టీచర్లకు న్యాయం జరిగేటట్లు వారు, వారి భార్యా పిల్లలు వస్తులుండకుండేటట్లు ఛేర్మెన్ గోపాలకృష్ణారెడ్డి తక్షణం చర్యలు తీసుకో వలసివుంది. సెక్షన్లు తగ్గినందువల్ల, పోస్టులులేకుండాపోతే, వారినేమిచేయుమంటారని జి. ప. ప్రభుత్వాన్ని అడిగివుండవలసింది; వారినుండి జవాబు వచ్చేవరకు సరండర్ చేయకుండా వేచివుండవలసింది. ఎక్కడో తెలంగాణాలో పనిచేస్తున్నవారిని, అవసరంలేకపోయినా, జి. ప. కు రద్దితే, తీసుకుంటున్నపుడు; తన సర్విసులో ఇరవై ఏళ్ళు వున్నవారికి చోటులేదు పొమ్మనడమనేది అసంగతం. ప్రభుత్వంతోనో, పంచాయితీరాజ్యశాఖతోనే పోట్లాడైనా ఈ టీచర్లకు న్యాయం చేకూర్చవలసివుంది. కొత్తగా జూనియర్లను ఇంకో 36 మందిని నిరుద్యోగులను చేయడంద్వారా, వీరికి చోటు చూపించడం కాకుండ; వీరి వుద్యోగాలు వీరికివ్వడం సముచితంగా వుంటుంది. రాజకీయమైన స్వల్పపనులకుకూడా హైదరాబాదుకు పరుగెత్తి, రోజులకొద్దీవుండే, ఈ పంచాయితీరాజ్య ప్రభువులు– సార్థకమైన ఈ పనికోసం వెళ్ళిరావడం బాగుంటుంది. సరండర్ చేసిన ఛేర్మెన్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి యీ విషయంలో దారవతీసుకోవాలి; అభాగ్యులైన ఈ వుపాధ్యాయులకు అన్యాయం జరక్కుండా చూడాలి.

కనుపించుటలేదు

నా కుమారుడు బి. సుభాష్‌సింగ్, వయసు షుమారు 35 సం॥ వుంటుంది. 5 అ. 4 అం. పొడవు. ఎఱ్ఱగా అందంగా వుంటాడు. నల్ల ఫ్యాంటు, తెల్ల చొక్కా ధరించి యున్నాడు. మనసు స్థిమితములేదు. వారం రోజులనుండి కనుపించడంలేదు. జాడతెలిసినవారు దయచేసి మాకు తెలిపితే వుచిత బహుమానం యివ్వబడును.

B. S. బసవాకిశంగు బి.ఏ.,
రిటైర్డు రైల్వేస్టేషన్‌మాస్టరు,
121 మహాలక్ష్మమ్మనిధి,
మూలపేట – నెల్లూరు-3.



చెన్నూరు, శ్రీ శానంపూడి వెంకటరెడ్డి కుమారుడు డాక్టర్ రామరెడ్డి బి. ఎస్సీ., ఎం. బి., బి. ఎస్.– ప్రఖ్యాత హాస్యనటుడు శ్రీ టి. వి. రమణారెడ్డి కుమార్తె సౌభాగ్యవతి వసుమతి ఎం. ఎస్సీ. వీరివివాహం 5 తేది మద్రాసులోజరిగింది.

జినవాణి

(2 వ పేజికొరవ)

న్నిచ్చే యువకవీరుడు సభలోనివారికి సాష్టాక్కరించాడు అందరూ శెభాషన్నారు. కాని అసంగతంగా శ్రీశ్రీ గారు ఇండియా చైనాపై దురాక్రమణ జరిపింది; నెహ్రూ గారుకూడా– 'సరిహద్దులు దాటడానికి మన సైన్యానికి వుత్తరువులిచ్చాను' అని లండన్ వెళ్ళేముందు చెప్పారు; 'ఇదీ సంగతి– అట్టా' అని చెప్పినప్పుడు చారిత్రక సత్యాలను యిలా తలక్రిందులు చేయడం పొరపాట్లల్లో ఒకటా, లేక వాటిలో అదే మొదటిదా అని అస్మదాదులు 'హాశ్చర్య' పోయాం.

చైనాను నిందిస్తూ, మావోను గర్హిస్తూ శ్రీశ్రీ లోగడ కవితలు వ్రాశారు. వారే చదువగా విన్నవారూ, దిని అనందించిన వారు, యిప్పుడు వీరు యిలా స్వదేశంపై, స్వదేశంలోనే దుష్ప్రచారం-గోబెల్స్ ప్రచారమో, మరొకటో- చేయటంపట్ల వీరిని మన్నించలేరేమో!

సిద్ధాంతాన్ని నమ్మకోవడం, సిద్ధాంతానికి అమ్మకోవడం రెండువిషయాలు. ఐనా నికి కైపుచ్చే విషయాలనుధ్యాన ఈవిషం, కూడ కలిపి క్రాగించబోవటం ఎబ్బెట్టుగా వుంటుంది మేధావులకు.

పొరపాట్లలో యిలా దురాక్రమణ జరగటంతో పొరపాట్ల సభ కొంత మబ్బుకు పెంకాయపిచ్చి కొండ అన్నట్టు తయారైంది.

నవసిక కోమల హృదయుడూ, రస సిద్ధుడూ అయిన శ్రీశ్రీ గారిచే ఈ విషాన్ని ఎక్కించగలిగిన వుద్యాత్తులకు బోహోయలు-

నెల్లూరు —"కారదాకుమార్"

▲

వెంకటగిరి కాలేజి

వెంకటగిరి కాలేజి ప్రిన్సిపాలు చలపతి రావు కాలేజికి యూనివర్సిటీ అఫిలియేషను, రికగ్నిషను రద్దుచేయిస్తానని అనడం మానుకొంటే యింకా సేవచేసిన వారవుతారు. ఆయన అధ్యాపకుల్లో, విద్యార్థుల్లో వర్గాలు వీర్పరచి, మేనేజ్‌మెంటుకు వ్యతిరేకంగా వుపయోగించ దలచుకోవడ్డే వ్యవహారం యింతదాకావచ్చిందన్న అభిప్రాయముంది. తన వర్గంలో కొందరికి మేలు జరగవచ్చుననే వుద్దేశంతో విజయమోహన్‌నాయుడు అనే సహర్తుడిని లెక్చరర్ను మొదటి సంవత్సరమే కాలేజినుంది పంపివేశారు.

కాలేజి అరాచక పరిస్థితికి చలపతి రావు, కరెస్పాండెంటు నరసింహారావు మాత్రమే బాధ్యులుకారు. ఇక్కడా శకుని మహాశయులు, పాంప్లెట్ స్పెషలిస్టులూ లేకపోలేదు. కాలేజి అభివృద్ధికి తమ తమలాడుతున్న కొందరు నెమ్మదిగావుంటే ఏ సమస్య వుండదు.

వెంకటగిరి —కె. పి. నారాయణజెట్టి

ఫోన్: 103.

Safire

యస్. గులాబ్‌షా అండ్ సన్సు

హోల్ సేల్ డిస్ట్రిబ్యూటర్స్, బిస్నీ టెక్స్‌టైల్స్,

చిన్నబజారు - నెల్లూరు.

మా యొక్క నూతన బిస్నీ ఎక్స్‌క్లూసివ్ షోరూము

సఫైర్

చిన్నబజారు - నెల్లూరు.

ప్రారంభోత్సవ సందర్భమున విచ్చేసిన మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

మా శుభాకాంక్షలు

మావద్ద ఎల్లప్పుడూ బిస్నీ కంపెనీవారి పర్టింగులు, కోటింగులు టెరికాటన్ సూటింగ్సు, టెరికాటన్ పర్టింగ్సు, ఉలన్ అండ్ కాటన్ బ్లాంకెట్సు, శెల్కు ధోవతులు, అంగవస్త్రములు, హేండ్‌లూం రకములు, రెడీమేడ్ దుస్తులు కంపెనీవారిచే నిర్ణయింపబడిన ధరలకు లభించును.



Nalagatla Balakrishna Reddy,
M. SC. M. Ed.,
ALLUR.
Head of the Dept. of Geography,
Karnatak University,
DHARWAR.
M. Sc. First class first,
Banaras Hindu University.
M. Ed. Second class,
Karnatak University.
Awarded Ph. D.
in Geography by the Karnatak University on 16-10-71 for his Thesis "Urbanism in the Krishna and Godavari Deltas"

శ్రీ విజయ

ఫైనాన్స్ కార్పొరేషన్

రిజిష్టర్డు నెం. 2623

16/31 పొన్నలగడ్డవారివీధి - నెల్లూరు-1.

మా పెర్‌పిట్ కమ్ సేవింగ్సు స్కీము ప్రథమ డ్రా యీ నెల 30 వ తేదిన ఉదయం 10–30 గంటలకు బోర్డాలులో జరుగును. న్యాయనిర్ణేతలుగా వుండుటకు దిగువ కనవర్నవారు దయతో అంగీకరించిరి.

1. శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు (చేర్మెన్, నెల్లూరు మునిసిపాలిటి)
2. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (Ex. M. P.)
3. శ్రీ ఎం. బి. ఆర్. శాస్త్రిగారు M. A. LLB. Rtd. Dt. Sessions Judge.
4. డా. టి. నారాయణరెడ్డిగారు Rtd. D. M. O.
5. శ్రీ జి. సారంగపాణిగారు B. A., B. L., Rtd. Public Prosecutor.

స్కీములోని సభ్యులకు క్యాష్ సర్టిఫికేట్లుతో ఆహ్వానములు పంపుచున్నాము. సభ్యులందరు విచ్చేసి సదరు 'డ్రా' లో పాల్గొని, మా కార్యక్రమమును విజయవంతము చేయవలెనని కోరుచున్నాము.

ఇట్లు,

మేనేజిమెంటు.

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్స్ లిమిటెడ్, నెల్లూరు.

(ఇండస్ట్రియల్ ఎస్టేటు ఎదురుగా)

వేలము ప్రకటన

నెల్లూరు కో-ఆపరేటివ్ స్పిన్నింగ్‌మిల్సు మేనేజింగ్ డైరెక్టరువారిచే నవంబరు 24 తేది ఉదయం 11 గంటలకు ఇండస్ట్రియల్ ఎస్టేటుప్రక్కన నున్న మిల్లు వర్క్సుకాలనివద్ద ఖాళీ సిమెంటుబస్తాలు వేలముచేయబడును. వేలముచేయు సరుకు–ముమారుగా 3000 ఖాళీ సిమెంటుసంచులు.

— షరతులు —

1. వేలములో పాట పాడదలచినవారు ముందుగా రూ 25 లు. ధరావతు సొమ్ముచెల్లించవలయును.
2. మిల్లు మేనేజింగు డైరెక్టరు ఎటువంటికారణము తెలుపకనే వేలమును వాయిదావేయవచ్చును.
3. మొత్తము ఖాళీసిమెంటుసంచులు తీసుకొనవలయును. వేరువరచడానికి ఒప్పుకొనబడదు.
4. వేలములో ఖరారుచేయబడిన కొనుగోలుదారుడు పాట ఖరారుచేయబడిన మొత్తములో నాల్గవవంతు నగదుగా వెంటనే చెల్లించవలయును. మిగిలా పైకమును నవంబరు 27 వ తారీఖు సాయంకాలము 4 గంటలలోపున ఆఫీసులో నగదుగా చెల్లింది, రసీదుపొంది ఆరోజే ఖాళీ సిమెంటు సంచులను తీసుకొనిపోవలయును. చెల్లించిన ధరావతుసొమ్ము రూ. 25 మిగతాపైకములో మినహాయించుకొనబడును. అట్లు చెల్లించనియెడల ధరావత్తుసొమ్ము మరియు పాట ఖరారుచేయబడినరోజు కట్టిన నాల్గవ వంతు పైకమునుకూడ కోల్పోవును. నవంబరు 27 వ తేది సాయంకాలం 5 గంటలలోపల సదరు సరుకును స్వాధీనము చేసుకోనియెడల ఆ సరుకును తిరిగి వేలంపేయుటకు మిల్లు మేనేజింగ్ డైరెక్టరువారికివాక్కుకలదు.

(సం) వై. కృష్ణమూర్తి,
మేనేజింగ్ డైరెక్టరు.

ఉత్తరక్రియలు

ఆర్యా! తేది 12-11-71 శుక్రవారము మధ్యాహ్నం 3-15 గంటికు

మా తల్లి

కోకా వీరలక్ష్మమ్మగారు

స్వర్గస్థురాలైరి.

22-11-71 తేది సోమవారం ఉదయం 9 గంటికు నెల్లూరు సంతపేట నెం. 10/85 స్వగృహమున ఉత్తరక్రియలు జరుగును.

గాన తెలుపడమైనది.

కుమారులు

కోకా శేషగిరిరావు. కోకా రంగారావు.
,, గోవిందరావు. ,, పరాంకుశరావు.

సంతపేట - నెల్లూరు.

Edited Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press 170, Thipparajuvari Street, Nellore (A. P.)